(c) *Short-term fertiliser loans*—These are repayable in one instalment within 18 months of the date of drawal of the loan The loan carries interest at the rate of 6½% p a, but, if repaid promptly and punctually by the expiry of 18 months, interest at the rate of 4% p a only will be charged These loans are usually given for the purchase and distribution of chemical fertilizers, improved seeds, Hydrid Maize and pesticides etc

(d) *Other categories of loans*—These include loans given for Plan schemes under the varous Heads of Development such as Community Development, Grow More Food, Housing, Water supply and Drainage, Rural Electrification etc, and certain other non-Plan schemes, like Police Housing Schemes and National Scholarship loans etc The number of instalments allowed for the repayment of these loans generally range from 10 to 30 years The rate of interest charged for such loans which depends on the period of repayment is as shown under —

| | |
|---|---|
| 10—15 years | 5% |
| 16—30 years | 5¼% |

The actual periods of repayment allowed for the several categories of loans sanctioned by the Government of India and the rates of interest payable on them during the past years have been shown in Appendix V to the "Explanatory Memorandum on the Budget for 1965-66"

The amount of interest paid to the Government of India during 1964-65 is Rs 7 32 crores

2 After the increase in Bank rate to 6%, the Government of India are charging the following rates of interest with effect from 1-5-1965 to the State Governments having regard to the periods of repayment of the loans

| *Period of loan* | *Interest per annum* |
|---|---|
| Exceeding 1 year but not exceeding 4 years | 4½% |
| Exceeding 4 years but not exceeding 9 years | 5% |
| Exceeding 9 years but not exceeding 15 years | 5½% |
| Exceeding 15 years but not exceeding 30 years | 5¾% |
| For loans received for Nagarjunasagar Project, the rate of interest has been increased from | 5¼% to 5¾% |

శ్రీ ఎస్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) — అధ్యక్షా, interest చాలా ఎక్కువగావుంది ఈ fertilizers కు ½%, నాగార్జునసాగర్‌కు 5¼% వుంది అంతకంటే తక్కువలేదు ఇతరచోట్లనుండి మనకు 2½%, 3% కు వచ్చినప్పుడు మనకు కేంద్రం ఇచ్చేదానిలో ఇంత పెద్ద వడ్డీ ఇవ్వడం న్యాయమేనా ! దీనిని తగ్గించడానికి ప్రభుత్వం ఏమైనా representation వెళ్లినదా ? తగ్గించడానికి ఒప్పుకుంటున్నారా? లేదా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అధ్యక్షా, ఈ interest విషయంలో 3 sentences చదివినారు 4 వ sentence లో "if repaid promptly and punctually by the expiry of 18 months interest at the rate of 4 per cent only per annum will be charged" అని ఉంది కాబట్టి banks interest, Reserve Bank interest ప్రతి సంవత్సరం పెరుగుతున్న విషయం మనం గమనిస్తే తెలుస్తుంది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చేదానితో 2%, 1½% కూడావుంది కొంత పెరుగుతున్నమాట నిజమే కాని మన State ను discriminate చేయడంలేదు తగ్గించడం వుండదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఈ లోన్సు అన్నింటికి consolidated interest కట్టమని III Finance Commission చెప్పింది ఇంతవరకు ఏవైతే వున్నాయో వాటికి 3½, 4½% కాకుండా ఒక సంవత్సరానికి లెక్కవేసి consolidate గా వాటికి percentage కట్టమని అడిగారు దానిమీద ప్రభుత్వం ఏమి చెప్పింది?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —ఇప్పటికీ అది ఆలోచనలోనే వుందండి Fourth Finance Commission లో ఈ విషయాలు చర్చకు వచ్చినప్పుడు ఎన్నో suggestions మేము ఇచ్చినాము అవన్నీ Government of India వారి ఆలోచనలో వున్నాయి ఇంతవరకూ ప్రత్యేకమైన నిర్ణయం ఏమి తీసుకోలేదండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Amount కాదండి Consolidated interest గురించి నేను అడుగుతున్నాను Interest లో different rates వున్నాయి, అలా కాకుండా మొత్తంగా అన్నిటినీ కలిపి ఒకే రేటు వుండేట్లుగా నిర్ణయించాలని III Finance Commission అన్నది దానిమీద ఏమి జరిగింది ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —Government of India వారు ఏమీ నిర్ణయం తీసుకోలేదు అసలు ఈ loans యొక్క total కూడా వుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అది సరే, 2½% తీసుకోవాలని చెప్పారండి ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అలా గవర్నమెంటు ఏమీ నిర్ణయం చేయలేదండి

### Leather Research Centre in the State

767—

* 1330 Q —*Sri P O Satyanarayana Raju* (Put by *Sri S Vemayya*) — Will the hon Minister for Finance be pleased to state

(*a*) whether there is any Leather Research Centre in our State ;

(*b*) if so, the place where it is located ,

(*c*) the nature of research being conducted in the above centre , and

(*d*) the annual expenditure incurred during the last financial year ?

*Dr M Chenna Reddy* —(*a*) No sir,

(*b*), (*c*) and (*d*) Do not arise

శ్రీ ఎస్ వేమయ్య —ఇంతకుముందు దీనికి ఒక కమిటీ వేయడంకూడా జరిగింది మద్రాసునుంచి నాయుడమ్మ – అక్కడకూడా మనం దాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచించాము అది ఏమైంది? ఆలోచన విరమించుకున్నారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —దీంట్లో కొంత misunderstanding వుంది ప్రశ్నలో Leather Research Centre అన్నారు వీరు చెప్పేది Leather Extension Centre గురించి అది ఇప్పటికీ progress లోనే వుంది దానికి Hyderabad Tanneries దగ్గర తగిన ఏర్పాటు చేయడం, ఒక లక్ష రూపాయలు శాంక్షను చేయడం కూడా జరిగింది వారికి కావలసిన facilities జరుగుతున్నాయి తొందరలో Extension Centre పెట్టబడుతోంది

### EXPORTS BY THE ANDHRA HANDLOOM WEAVERS CO-OPERATIVE SOCIETY

**768—**

* 693 (1417) Q —*Sarvasri P Rajagopal Naidu, P Narayan Reddy (Mydukur) and K Mara Reddy* —Will the hon Minister for Finance be pleased to state

(*a*) whether the Government is exploring the possibility of Andhra Handloom Weavers' Co-operative Society entering directly into U S export market , and

(*d*) if so, the result thereof ?

*Dr M Chenna Reddy* —(*a*) and (*b*) The Andhra Handloom Weavers Co-operative Society Ltd , Vijayawada has obtained an export quota direct from the Government of India The Society has exported 1,39,000 yards of " Bleeding Madras " as against the quota of 2 lakhs yards sanctioned by the Government of India and the balance of 61,000 yards could not be exported by 30-9-1965 for want of orders from buyers abroad In addition to the export quota of 2 lakhs yards already obtained, the Society has also secured another export quota for 4 lakhs yards

శ్రీ పి రాజగోపాల నాయుడు —Central Government వారు ఈ కోటాలను ఏ basis మీద నిర్ణయిస్తున్నారు ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — Demand ను బట్టి ఎవరైనా ముందుకు వస్తే–ఇదివరకు exporters కే వుండేది ఇప్పుడు బాగా ఉత్సాహం కలిగిన Central Co-operative Society మన ఆంధ్రప్రదేశ్‌లో వుండేవారు చేయాలని అనుకున్నారు మేము approach అయినాము Central Government వారు ఇచ్చినారు

శ్రీ పి. రాజగోపాలనాయుడు —నేను అడిగేది ఏ బేసిస్‌మీద ఈ కోటాలు allot చేస్తున్నారు అని All India basis మీద చేస్తున్నారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — All India question లేదండి ఇది కేవలం మన రాష్ట్రంలోనూ, మద్రాసులోనూ మాత్రమే produce అవుతోంది మొదట్లో ఎవరైనా దానిని collect చేసి బయటకు పంపేవారు తర్వాత కొంత demand చేసినప్పుడు మన Central Co-operative Weavers Society వారు కూడా field లోకి వచ్చినారు అప్పుడు మేము Central Government వారితో మాట్లాడి 2 లక్షలు యిప్పించినాము మళ్ళీ ఇప్పుడు additional గా కూడా ఇస్తున్నాము దానికేమీ restriction లేదు ఇప్పుడు slump వచ్చి ధరలు పడిపోయినాయి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —Buyers దగ్గరనుంచి డిమాండు లేక పోవడంవల్ల 60,000 గజాలు export చేయలేక పోయినామని చెబుతున్నారు డిమాండును కలుగ జేయడానికి చర్యలు ఏమైనా తీసుకున్నారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —చర్యలు తీసుకోబడుతున్నాయండి United States లో మన Central Handloom Export Corporation వారున్నూ, మన వారున్నూ అక్కడ బాగా ప్రచారం చేస్తున్నారు ఈమధ్యనే Export Corporation వారున్నూ field లోకి వచ్చి slump వున్నందువల్ల వారు కొనుక్కొని అక్కడకు పంపిస్తున్నారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —United States లో వారికి ఎలాంటి గుడ్డ అవసరమో గుర్తించి అటువంటివి ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకున్నారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —వారు వివరాలు పంపిస్తున్నారండి మన రాష్ట్రంనుండి ఇంతవరకూ delegation ఏదీ పంపించలేదు ఇటువంటి ఆలోచన మేము Central Government కు suggest చేసినాము కేవలం బ్లీడింగు మద్రాసే కాకుండా మిగతా exports గురించి కూడా మనవిచేసినాము House information కొరకు మరొక విషయంకూడా మనవి చేస్తాను ఈమధ్య సెంట్రల్ గవర్నమెంటువారు ఒక Export Promotion Committee ని వేసినారు అందులో వెంకట్రామన్‌గారు, నేను ఇంకా కొంతమంది సభ్యులుకూడా వున్నాము దీన్నికూడా మేము examine చేస్తున్నాం

## Rural Artisan Training Centres in the State

769—

* 1441 Q —*Sri P Rajagopal Naidu* —Will the hon Minister for Finance be pleased to state

(*a*) the number of rural artisan training centres in the State at present , and

(*b*) the kind of industries in which the training is being given ?

*Dr M Chenna Reddy*—(*a*) There are 10 District Level Training Centres

(*b*) Training is being given by the District Level Training Centres in Carpentry, Blacksmithy, Leather Goods, Coir, Carpet Weaving, Bamboo and Rattan, Scientific Glass Apparatus, Neon signs, Handmade Paper, Lacquer, Wooden Toys, Weaving and Dyeing

శ్రీ పి రాజగోపాల నాయుడు —జపాన్ మోడల్‌లో cottage industries ను develop చేయడానికి, Industrial Centres పెట్టడానికి ప్రయత్నిస్తున్నారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —ఆర్టిజాన్ ట్రైనింగు సెంటరు అని ఒకటి వుంది నేను ముందే మనవి చేసినట్టు జపాన్ basis మీద Production Centres పెట్టాలి ప్రత్యేకించి lac and wooden toys లో గాని, బాంబూ ఇండస్ట్రీస్‌లోకాని introduce చేసినారు కాని ప్రత్యేకంగా సెంటర్ అనేది ఇంతవరకూ ఏమి లేదండి

శ్రీ కె గోవిందరావు —వాటిలో ట్రైనింగు పొందినవారికి జీవనభృతి కల్పించడానికి ఉద్యోగులు ఇచ్చే పద్ధతి ఏమైనా వుందా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —ఇది కేవలం రూపాయలు మాత్రం యిచ్చి ఆరుగురో, ఏడుగురో కలిసి ఒక ట్రైనింగు సెంటరు పెట్టడం అనేది వుండేది ఇప్పుడు దాన్ని wind up చేసి ట్రైనింగు దీర్ఘకాలంగా ఇవ్వడం, 50 రూపాయల చొప్పున ట్రైనింగు పొందేటప్పుడు ఇవ్వడం, higher standards of teachers ను ఏర్పాటు చేయడం జరిగింది Aid to industrialists అని చెప్పి కొన్ని లోన్సు ఇవ్వడం, మెషినరీస్ ఇవ్వడం జరిగింది ఇప్పుడు higher training మొదలు పెట్టినాము వీరు ట్రైనింగు పూర్తి అయ్యేలోగా ఆలోచన చేసి, వారిని ఎట్లా మంచి పద్ధతిలో rehabilitate చేయ గలుగుతాము అని ఆలోచన చేస్తున్నాం

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ఇదివరకు 45 సెంటర్సు వుండేవనుకుంటాను 400 మంది పనిచేసేవాళ్లు ఇప్పుడు 10 సెంటర్సుకు రెడ్యూస్ చేయడంవల్ల 200 లోపు మందిని absorb చేసినారనీ, మిగిలినవాళ్లకు ఏమీ ఉద్యోగాలు లేకుండా పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలుస్తున్నది ఇది ఎంతవరకూ న్యాయం అలా అయితే వాళ్లనుకూడా absorb చేయడానికి ఏమైనా steps తీసుకుంటున్నారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి—ఆ సలహా అనే అంకె వారికి ఎట్లా వచ్చిందో తెలియదు కాని ఇప్పుడు District Centres పెట్టి కొంత higher level లో staff ను ఏర్పాటు చేయాలనుకున్నాం మామూలుగా 80 రూపాయలు జీతం ఇచ్చి teachers పెట్టే పద్ధతి లాభంలేదని, వాళ్లను తీసేసి, District Industrial Officers Cadre లో వుండేవాళ్లను పెట్టాలని అనుకొని, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఈ సంవత్సరం పది మాత్రం మొదలు పెట్టినాం మిగతా పదీ తొందరలోనే పెడతాం చిన్న లెవెల్‌వుండే staff కొంత surplus వచ్చిన మాట నిజమే మిగతా డిపార్టుమెంట్సులో తగ్గించిన staff ను ఏ విధంగా absorb చేస్తారో, అదే విధంగా

వారిని కూడా absorb చేయాలని ఆలోచిస్తున్నాం Retrench లేకుండా చేయాలనేదే గవర్నమెంటు ఉద్దేశ్యం

శ్రీ తెన్నేటి విశ్వనాధం —ఈ సెంటరులో రిట్రెంచిమెంటు అనే ప్రశ్న రాకుండా ప్రతి ట్రైనింగు సెంటరుకు కూడా ఒక producing unit attach చేస్తే వాళ్ల ట్రైనింగు practical అవుతుంది Productive గా కూడా లాభం వుంటుంది అక్కడ retrenchment కూడా వుండదు Production కూడా హెచ్చుగా వుంటుంది కనుక అది ఏమైనా ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —Training తో పాటు ప్రొడక్షను సెంటర్సు యొక్క experience ఇంకా బాగుచేస్తే ఎట్లా వుంటుందో ఇప్పుడు చెప్పడం కష్టం కాని ఇదివరకటి experience అంత happy గా లేదు అయినా నేను మొదటే మనవి చేసినట్లు surplus గా వుండేవారిని production లో పెట్టడం ఎట్లాగా అని డిపార్టుమెంటు ఆలోచిస్తున్నది తొందరలోనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది Surplus గా వుండే staff ను మిగతా డిపార్టుమెంటులో central pool లో పెట్టుకున్నట్లుగానే వాళ్లను కూడా central pool లో పెట్టినాము

శ్రీ ఏ సర్వేశ్వరరావు —ఈ Training Centres తో పాటు Production Centres కూడా attach చేసేవారు ఈ Production Centres చాలా లాభదాయకంగా వున్నవని ఆ Leather Board వారు చెప్పడం Marketing Centres కు ప్రయత్నం చేస్తూవుండగానే ఈ Production Centres close చేశారు ఈ Production Centres close చేయడానికి కారణం ఏమిటి? ఏదైనా ఒక పరిశీలన జరిగిన తరువాత close చేయడం జరిగిందా ? లేక నష్టం వస్తున్నదా, close చేయడం జరిగిందా? తరువాత ఈ trainees కు 30 రూపాయలు, 40 రూపాయలు 50 రూపాయలు ఈ విధంగా రకరకాలుగా ఇస్తున్నారు ఇక్కడ అంతా uniform scales పెట్టారా, లేక వ్యత్యాసాలు ఇంకా కొన్నిచోట్ల వున్నవా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —నేను ఇదివరకే మనవి చేసినట్లు ఈ Production Centres యొక్క experience అంత happy గా లేదు Production Centres ను ఇంకా కొంత కొంత strengthen చేసి, కావలసినంత మెషనరీ ఇచ్చి మార్కెటులో adequate share తీసుకొని, production అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏమైనా చేసేదానికి వీలుంటుందా అనేకి, ఈ surplus staff ను కూడా దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేస్తున్నారు Different centres లో స్టయిపెండు 20, 22 రూపాయిలు ఇచ్చేవారు ఈ విధంగా 20, 22 రూపాయలు ఇస్తే ఉత్సాహం గలవాళ్ళు రాకుండా, ఈ డబ్బుకోసం వచ్చేవాళ్లే వుంటారేమో అనే భయంకూడా కలిగింది ఇప్పుడు District Centres అన్నింటిలోనూ 50 రూపాయలు స్టయిఫండు ఇచ్చే పద్ధతి పెట్టినాము Regional centres మేము పెట్టలేదు పెడితే 75 రూపాయలు ఇవ్వాలనికూడావున్నది అయితే 20 రూపాయలు స్టయిఫండుతో వుండే old training centres యొక్క term పూర్తికాకపోతే మాత్రం అవి continue

అల్లూరాయ—Because the batch has already been admitted, we don't want to disturb them in the middle of the term But that is going to be an end of that kind of procedure

TRAINING TO EXTENSION OFFICERS AT THE CO-OPERATIVE TRAINING INSTITUTE, RAJENDRANAGAR

770—

* 1547 Q —*Sri P O Satyanarayana Raju* (Put by *Sri Venkatakrishna Reddy*) —Will the hon Minister for Finance be pleased to state

(*a*) whether it is a fact that some of the Extension Officers (Industries) are drafted for Training at the Co-operative Training Institute, Rajendranagar ,

(*b*) if so, the duration of the course , and

(*c*) the number of candidates undergoing training at present ?

*Dr M Chenna Reddy* —(*a*) Yes, Sir

(*b*) The duration of the General Basic Course is 36 weeks and duration of condensed General Basic Course is three months

(*c*) At present 13 Co-operative Sub-Registrars 13 Senior Inspectors and 5 Extension Officers (Industries) are undergoing training at the Co-operative Training Centre, Rajendranagar in the Basic Course

NON-RECEIPT OF SALARIES BY LECTURERS IN NURSING COLLEGE

771—

* 275 (3635) Q —*Sarvasri K Mara Reddy, P Narayana Reddy and C Bali Reddy* (Put by *Sri P Rajgopal Naidu*) —Will the hon Minister for Health and Medical be pleased to state

(*a*) whether it is a fact that more than four lecturers of the Nursing College, Hyderabad have not received their pay for the past four months , and

(*b*) if so, the reasons therefor and action taken thereon ?

*The Minister for Health & Medical* (*Sri Y Sivaramaprasad*) —(*a*) Yes Sir

(*b*) In the case of 9 Lecturers of the College of Nursing, Hyderabad, salaries for the periods during which they proceeded on leave could not be drawn by them as in most cases the leave applications were found defective and consequently delay occurred in sanctioning leave and issuing authorisation by the Accountant-General All of them have since drawn their salaries

శ్రీ పి రాజగోపాల నాయుడు —అందరు ఒకేసారి leave లో వెళ్లారా ? ఎందువలన వారికి నాలుగు నెలల జీతం యివ్వలేదు ?

శ్రీ వై శివరామ ప్రసాద్ —ఒకేసారి వెళ్ళలేదు గజిటెడ్ ఆఫీసర్లు కనుక A G దగ్గర నుండి leave eligibility certificate తీసుకొని వచ్చిన తరువాత leave apply

చేయాలి అలా కాకుండా వారు leave avail చేసుకున్నారు కొందరు cancel చేసుకున్నారు మరి కొందరు extend చేశారు, వాటన్నింటివల్ల A G దగ్గర నుండి certificate రావడంలో ఆలస్యమయినది అది యిప్పుడు వచ్చింది

### ATTACHMENT OF LIQUOR AT CHEVAMPETA VILLAGE, DEVARAKONDA TALUK

772—

* 1786 Q —*Sri Y Peddayya* (*Devarkonda*) —Will the hon Minister for Excise & Prohibition be pleased to state

(*a*) the total amount derived due to the attachment of Jaggery-Alcohol on 2-10-1965 at Chevampeta village, Deverakonda taluk, Nalgonda District ,

(*b*) the names of culprits, the details of the articles attached and action taken against them , and

(*c*) what are the steps taken to prevent preparation of alcohol from Jaggery in this village in future ?

*The Minister for Excise and Prohibition* (*Sri M R Appa Rao*) — (*a*) The matter is pending in Court and the total amount will be known only after the cases are decided by the Court and the contraband is sold

(*b*) The names of the culprits are

(1) Mohd Abdul Khader
(2) Mohd Abdul Rasheed, and
(3) Mohd Sultan

The articles attached are

111 Mud pots with 2930 litres of wash
26 rubber tubes with about 536 litres of I D liquor
Prosecution has been launched against the culprits.

(*c*) Periodic raids are being organised to prevent illicit distillation in the village

శ్రీ వై పెద్దయ్య —జప్తు చేసిన వస్తువులు యెవరివద్ద వున్నాయి ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —Court లో prosecution లో వున్నాయి

శ్రీ వై పెద్దయ్య —ఈ గ్రామంలో పెద్ద industry గా తయారైనవి 10 సంవత్సరాల నుండి జరుగుతున్నది పోలీసు వారికి యిందులో కమిషన్ వుంది ఒక్కొక్కరు నెలకు 100 రూపాయలు యిస్తున్నారు సన్నంపేట పోలీసు ఆఫీసు నెలకు 400 రూ లు కమీషన్ తీసుకొంటున్నారు స్టేషన్ వున్నచోట దొంగసారా తయారు చేస్తున్న విషయం సంవత్సరం క్రితం ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగింది ఇంకా సారా తయారు చేస్తున్నారు ఏ చర్య తీసుకొన్నారు ఇక మీదట నైనా గట్టి చర్యలు తీసుకొంటారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —City లో యెన్నో చోట్ల వుంది

శ్రీ ఎస్ పెద్దయ్య —సిటీలో యెన్నోచోట్ల వున్నది అంటున్నారు మరి చట్టా లెందకు ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —వ్రాసియిస్తే చర్య తీసుకొంటాను

### NEERA JAGGERY SOCIETIES BY DISPLACED TAPPERS IN KURNOOL DISTRICT

773—

* 1159 Q —*Sri E Balarami Reddy*—Will the hon Minister for Excise & Prohibition be pleased to state

(*a*) the Taluks in which the displaced tappers in Kurnool district have established Neera Jaggery Societies and the names of the Societies , and

(*b*) whether the Government have permitted those Societies to extract and sell Neera without any auction ?

*Sri M R Appa Rao* —(*a*) A statement showing the Taluks and the names of the Neera Jaggery Societies is placed on the Table of the House None of these Societies is functioning at present

(*b*) No

### STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

STATEMENT SHOWING THE TALUKS AND NAMES OF NEERA JAGGERY SOCIETIES IN KURNOOL DISTRICT—*vide* L A Q No 773 (*1159)

| *Sl No* | *Name of the society and address* | *Member-ship* | *Paid-up share capital* |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | **Markapur Taluk** | | Rs p |
| 1 | Markapur Neera & Palm Jaggery Co-operative Society | 88 | 280 00 |
| 2 | Dornal Neera & Palm Jaggery Co-operative Society, Markapur Taluk | 22 | 500 00 |
| 3 | Nandyal Neera & Palm Jaggery Co-operative Society, Nandyal Taluk | 75 | 750 00 |
| | **Kurnool Taluk** | | |
| 1 | Gargeyapuram Neera and Palm Jaggery Society, Gargeyapuram | 18 | 1,000 00 |
| 2 | Gudur Neera and Palm Jaggery Society, Gudur | 145 | 725 00 |
| 3 | Hussainapuram Neera and Palm Jaggery Society Hussainapuram | 116 | 810 00 |

STATEMENT—(*contd*)

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | **Kurnool Taluk—(*Contd*)** | | Rs p |
| 4 | Nidzur Neera & Palm Jaggery Society, Kurnool | 110 | 3,520 00 |
| 5 | Parla Neera & Palm Jaggery Society, Parla | 81 | 620 00 |
| 6 | Peddapadu Neera & Palm Jaggery Society, Peddapadu | 31 | 930 00 |
| 7 | Ullindakonda Neera & Palm Jaggery Society, Ullindakonda | 48 | 480 00 |
| | **Dhone Taluk** | | |
| 1 | Dhone Neera & Palm Jaggery Society, Dhone | 129 | 792 00 |
| 2 | Amakathadu, Neera & Palm Jaggery Society, Amakathadu | 32 | 1,060 00 |
| 3 | Bethamcherla, Neera & Palm Jaggery Co-operative Society, Bethamcherla | 30 | 585 00 |
| 4 | Devarabanda Neera & Palm Jaggery Society, Devarabanda | 61 | 1,095 00 |
| 5 | Govardhanagiri Neera & Palm Jaggery Society, Govardhanagiri | 38 | 870 00 |
| 6 | Krishnagiri Neera & Palm Jaggery Society, Krishnagiri | 18 | 945 00 |
| 7 | Laddagiri Neera & Palm Jaggery Co-operative Society, Laddagiri | 42 | 1,080 00 |
| 8 | Racherla Neera & Palm Jaggery Co-operative Society, Racherla | 19 | 940 00 |
| 9 | Rangapuram Neera & Palm Jaggery Co-operative Society, Rangapuram | 27 | 515 00 |
| 10 | Veldurthi Neera & Palm Jaggery Co-operative Society, Veldurthi | 35 | 830 00 |
| 11 | Peapally Neera & Palm Jaggery Co-operative Society, Peddapally | 154 | 1,255 00 |
| 12 | Ramallakota Neera & Palm Jaggery Co-operative Society, Ramallakota | 38 | 1,140 00 |
| | **Nandikotkur Taluk** | | |
| 1 | Nandikotkur Neera & Palm Jaggery Society, Nandikotkur | 94 | 480 00 |
| 2 | M Lingapuram Neera & Jaggery Society, M Lingapuram | 25 | 1,070 00 |
| 3 | Miduthur Neera & Palm Jaggery Society, Miduthur | 50 | 575 00 |

STATEMENT—(*Contd*)

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | **Nandikotkur**—(*Contd*) | | Rs p. |
| 4 | Pamulapadu Neera & Palm Jaggery Society, Pamulapadu | 79 | 665 00 |
| 5 | Parumanchala Neera & Palm Jaggery Society, Parumanchala | 41 | 1,090 00 |
| 6 | Regadigudur Neera & Palm Jaggery Society, Regadigudur | 46 | 1,000 00 |
| 7 | Sripathiraopet Neera & Palm Jaggery Society, Sripathiraopet | 150 | 1,130 00 |
| 8 | Velugodu Neera & Palm Jaggery Society, Velugodu | 43 | 340 00 |
| 9 | Moorvakonda Neera & Palm Jaggery Society, Moorvakonda | 30 | 620 00 |
| 10 | Prathakota Neera & Palm Jaggery Society, Prathakota | 99 | 595 00 |

శ్రీ ఇ బలరామిరెడ్డి —అధ్యక్షా, మంత్రిగారిచ్చిన statement లో అన్ని తాలూకాలను గురించి యివ్వలేదు గిద్దలూరు తాలూకాలో కొన్ని రిజిష్టరు చేయబడినట్లు వార్తలు వింటున్నాము అది వాస్తవమేనా ? అయినచో యెందుకుగాను యిందులో కనపర్చలేదు ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —Table పై పెట్టిన Statement లో గిద్దలూరు తాలూకా లేదు అక్కడవుంటే, యెందుకుగాను యివ్వలేదో విచారణ చేయించగలను

శ్రీ పి గున్నయ్య —నీరాను బెల్లంగా తయారు చేసి దానిని పంచదారగా తయారు చేయించడ మనేది చాలా కాలంగా ప్రభుత్వ proposal గా వుండి పోయింది అలా చేస్తే జిల్లాలో ఒక పరిశ్రమగా తయారవుతుంది కాబట్టి ఈ నీరాను పంచదారగా చేయడానికి factories యేర్పాటు చేస్తారా ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —ఇప్పుడు మూడు వున్నాయి అవి నూజివీడు, నిడదవోలు మరియు రేపల్లెలో వున్నాయి వాటిని extend చేయాలని చూస్తున్నాము

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — Co-operative Societies వున్నాయన్నారు మిగిలిన వాటిలో వేలం లేకుండా యిస్తున్నారు వీటికి కూడా auction లేకుండా average తీసుకొని యిచ్చే పద్ధతిని ఆలోచిస్తారా ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —తెలంగాణాలో యిస్తున్నాము ఆంధ్రాలో కూడా యివ్వాలనే ఆలోచన వుంది Decision తీసుకోవలేదు.

శ్రీ ఎ సర్వేశ్వరరావు —పంచదార factories యెక్కడ వున్నాయో మంత్రిగారు చెప్పారు Repalle లో యెంత ఉత్పత్తి అవుతున్నది నిడదవోలులో ఉత్పత్తి యెంతో తెలుపగలరా ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —ఇప్పుడు experimental stage లో వుంది

శ్రీ ఎ సర్వేశ్వరరావు — 3 సంవత్సరముల నుండి experimental stage లోనే వుందా ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —రేపల్లె, నూజవీడులోని వివరాలు చెప్పలేను

శ్రీ తెన్నేటి విశ్వనాధం —నిడదవోలులో successful గా పని చేస్తున్నది తాలూకాకు ఒకటి పెడితే నీరా problem, tappers problem solve అవుతుంది దానిని తక్షణం ఆలోచిస్తారా ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —7, 8 పెట్టాలని అనుకొంటున్నాం Successful అయితే యెందుకు పెట్టము

శ్రీ తెన్నేటి విశ్వనాధం —Taluk-wise స్కీము ఒకటి రావాలి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —నీరా సొసైటీలకు తెలంగాణాలో యిచ్చామన్నారు తెలంగాణాలో ప్రొహిబిషన్ లేదు ఆంధ్రలో వుంది అది రద్దు చేయమంటే చేయడం లేదు తెలంగాణా సొసైటీలకు యిచ్చిన పద్ధతి, ఆంధ్రలో యెందుకు ప్రవేశ పెట్టలేదు ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —రెండు సంవత్సరములనుండే నీరా యిచ్చారు కొన్ని రోజులయిన తర్వాత, అవి జయప్రదం అవుతుందో, లేదో చూసి, finalise అయిన తర్వాత అది ఆలోచిస్తాము.

శ్రీ ఎం హరిశ్చంద్ర ప్రసాద్ (తణుకు) —నిడదవోలు పరిశ్రమ successful గా వుందని మంత్రిగారు చెబుతున్నారు ఏలా నిర్ణయించారో చెప్పాలి దాని capacity ఎంత ? recovery యెంతో తెలిసివుంటే successful అని చెప్పవచ్చు దానికి ఆధారం వుందా ? వుంటే తెలుపగలరా ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —వివరాలు తెలియవు వేరే ప్రశ్న వేస్తే చెప్ప గలను ఒక టన్ను capacity ప్రతి రోజు రెండు బస్తాలు తయారు చేస్తున్నది అది factory పంచదారకంటే nutritious అంటున్నారు ఇతర దేశాల వారు కూడా ఈ పంచదారను పంపించమని వ్రాస్తున్నారు అది నిడదవోలులోనే సరిపోతున్నది Economics గురించి వేరే ప్రశ్న వేస్తే, వివరాలు తెప్పించగలను

శ్రీ ఎం హరిశ్చంద్ర ప్రసాద్ —దానికి పెట్టిన కేపిటల్ రెండు లక్షలా ? రెండు బస్తాలు ప్రొడ్యూస్ చేస్తుంది అంటున్నారు కేపిటల్ ఎంత ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —ఆ ఎకనామిక్స్ గురించి వేరే ప్రశ్న వేస్తే చెబుతాను కేపిటల్ 1 లక్ష 50 వేలు అని గుర్తు

శ్రీ పి సుబ్బయ్య —ఈ సొసైటీస్ ఏవీ పనిచేయుట లేదన్నారు వారిపై తీసుకొన్న చర్య ఏమిటి ? వెంకటయ్య గారి స్కీము ఏమయినది ? నీరా నుంచి చక్కెర తీయడం economic, nutritious అని పేపర్సులో వచ్చినది

శ్రీ ఎం ఆర్ అప్పారావు —నీరా షుగర్ ప్లాంట్—వెంకటయ్య గారి స్కీము ఫలితమే.

శ్రీ పి సుబ్బయ్య —ఈ సొసైటీస్ అన్నీ function చేయుట లేదన్నారు, వారి మీద తీసుకున్న చర్య ఏమిటి ?

శ్రీ ఎం ఆర్ అప్పారావు —జాగరీ సొసైటీస్ పని చేయుటలేదని చెప్పాను. జాగరీ లాభం లేదని షుగర్ తయారు చేస్తే బాగుంటుందని చేస్తున్నారు

## Scholarships

774—

* 429 (5340) Q —*Sri S Vemayya* —Will the hon Minister for Social Welfare be pleased to state

(*a*) number of students to whom scholarships have been sanctioned during 1964-65, who are studying outside the State ,

(*b*) whether it is a fact that the sanction was made in the month of March, 1965 , and

(*c*) if answer to clause (*b*) is in affirmative, the reasons for the delay ?

*The Minister for Social Welfare* (*Smt T N Sadalaxmi*) —

(*a*) 140 students have been sanctioned State Government scholarships

(*b*) Yes Sir Some of the Zilla Parishads have sanctioned the scholarships in the month of March 1965

(*c*) Fresh applications were taken up in the month of March after completing the renewal proposals first as fresh applications are to be taken up only after the renewals are sanctioned The meeting of the Standing Committee of Zilla Parishads could not be held earlier and hence delay in sanctioning fresh scholarships

శ్రీ ఎస్ వేమయ్య —ఇతర స్టేట్సులో ఉన్న విద్యార్థులు ఇక్కడకు పరుగెత్తుకు వచ్చి రిప్రజెంట్ చేశారు ఈ సంవత్సరం కూడా ఆలస్యం జరగలేదా ? ఈ 140 మంది మన విద్యార్థులు ఏఏ స్టేట్సులో ఉన్నారు ?

శ్రీమతి టి. యస్ సదాలక్ష్మి —ఆ డీటైల్స్ ఇక్కడ లేవు

శ్రీ పి రాజగోపాలనాయుడు — Outside the State చదివే వారికి జిల్లా పరిషత్తులే యివ్వాలని నిర్ణయం చేశారా ?

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి —ప్రతి డిస్ట్రిక్టు నుంచి వెళ్ళుతారు ఆ డిస్ట్రిక్టుకు సంబంధించి జిల్లా పరిషత్తుకు particulars యిస్తారు వారి ద్వారా యివ్వబడతాయి

శ్రీ పి గున్నయ్య —విద్యార్థులకు యింకా జేతనాలు ముట్టలేదని వ్రాస్తున్నారు వెంటనే యిప్పిస్తారా ?

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి —ఇది outside the State గురించి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ఇప్పుడు sanctioning authority ఎవరు ? ఇదివరకు ఎవరు ?

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి —1964–65 లో D.S W O జిల్లా పరిషత్తుకు పంపేవారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —1964–65 లో ఎవరు ? ఇప్పుడు ఎవరు?

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి — ప్రస్తుతం డైరెక్టరు ఉన్నారు పోస్ట్ మెట్రిక్ non-residential scholarships కు

శ్రీ టి బాలకృష్ణయ్య (సత్యవేడు) —స్కాలర్‌షిప్స్ గురించి జాప్యం జరుగుతోంది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అది గున్నయ్య గారు అడిగారు

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి —జనరల్‌గా జాప్యం జరుగుతోందనేది వాస్తవమే మొన్ననే మీటింగు వేసుకున్నాము రెన్యూయల్స్ 80% ఉంటుంది Fresh వి 20%, 25% ఉంటుంది రెన్యుయల్స్‌కు మార్గం కనిపెట్టి ఆ డబ్బు బడ్జెటు రిలీజు కాగానే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సుకు యివ్వాలనే ఆలోచన ఉన్నది జనరల్‌గా జాప్యం కాకుండ చూడటానికి ఆలోచిస్తున్నాము

శ్రీ తెన్నేటి విశ్వనాధం —ఆ బోర్డు మీటింగ్స్ ఎప్పుడో రెండు మూడు నెలలకు అవుతాయి. ఆ మీటింగ్స్‌కు సంబంధం లేకుండ arrange చేసేందుకు ఆలోచిస్తాం వారి మీటింగ్ కాకపోతే వీరికి ఆలస్యం అవుతోంది బీదవారని వారికి స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు కనుక మీటింగ్స్ మీద డిపెండ్ కాకుండ వేరే arrangements చేస్తారా ?

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి —ప్రస్తుతం రెన్యుయల్స్ కొరకే ఆలోచనలో ఉన్నది

## UNTRAINED HINDI TUTORS

775—

*1941 Q —*Sri S Vemayya* —Will the hon Minister for Education be pleased to state •

(*a*) whether it is a fact that untrained Hindi Tutors were posted in the month of March, 1965 to the Government College at Nellore after ousting the Trained Hindi Tutors , and

(*b*) if answer to clause (*a*) is in affirmative, the reasons therefor ?

*The Minister for Education (Sri A Balarami Reddy)* —No, Sir (*a*) & (*b*) Do not arise

శ్రీ ఎస్ వేమయ్య — Qualified వారిని తీసేసినట్లు స్పష్టంగా నాకు information ఉంది మంత్రిగారు లేదని చెబుతున్నారు ఆ రిపోర్టు ఎవరు యిచ్చారు ? వివరాలు చెబుతారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —Qualified వారిని తీసివేయలేదు unqualified వారిని తీసేశారని ఉన్నది Qualified వారు దొరకనందున unqualified వారిని వేశారు Qualified వారు దొరకగానే వీరిని తీసేశారు Qualification అంటే M A degree కాదు B Ed degree కూడ ఉండాలి—హిందీ చదువుకొన్నవారు

శ్రీ ఎస్ వేమయ్య —కాలేజీలు మూయబోయే రోజున వీరిని ఊస్ట్ చేస్తున్నారు కాలేజి తెరచినప్పుడు తిరిగి వారిని వేసుకొన కుండ వేరే వారిని వేసుకొనడం ఈ కాలేజీలోనే జరిగింది ఆ వివరాలు ఉంటే చెబుతారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —టెంపరరీ కేండిడేట్సు ఉంటే ఊస్ట్ చేసియుంటారు వారు ఆ వివరాలు చెబుతే చూస్తాను

HIGHER GRADE TEACHERS TRAINING TO LADIES

776—

* 1969 Q —*Sri P V Ramana [Put by Sri K Govind Rao]* —Will the hon Minister for Education be pleased to state

(*a*) whether the Government of Andhra Pradesh is going to close Higher Grade Teachers Training to ladies from 1966-67 , and

(*b*) if so, what are the reasons ?

*Sri A Balarami Reddy* —(*a*) No, Sir

(*b*) Does not arise

STATE LIBRARY COMMITTEE

777—

* 2038 Q —*Sri S Vemayya* —Will the hon. Minister for Education be pleased to state

(*a*) the names of the Members of the State Library Committee now in the State , and

(*b*) the basis on which they are nominated to the Committee ?

*Sri A Balarami Reddy* —(*a*) A list of members is laid on the Table of the House

(*b*) They are nominated, elected and co-opted also as per Section 3 (2) of the Andhra Pradesh Public Libraries Act, 1960.

*Paper laid on the Table* [*Vide Answer to* (*a*) *to L A Q No* 777 (*2038)]

(List of the members of the State Library Committee)

*Chairman* Minister in-charge of Education

**Ex-Officio Members of the State Library Committee**

[*Section* 3 (2) (*b*) *to* (*f*) *and* (*l*) *of the Andhra Pradesh Public Libraries Act* 1960]

1 Minister in-charge of Municipal Administration, Andhra Pradesh, Hyderabad

2 Secretary to Government, Education Department

3 Director of Public Libraries

4 Director of Municipal Administration

5 Librarian, State Central Library, Hyderabad

6 Deputy Director of Public Libraries (Secretary of the Committee)

**Members elected by Legislative Assembly as per Section 3 (2) (g) of the Andhra Pradesh Public Libraries Act, 1960**

1 Sri Kallur Subba Rao, M L A, Bharat Kuteer, Nanepanagar Hindupur

2 Sri P Narsa Reddy, M L A, Advocate, Nirmal, Adilabad District

3 Sri V Krishna Murthy Naidu, M L A, Pinapenki P O, (*Via*) Bobbili, Srikakulam District

4. Sri P V Sivaiah, M L A, Vinukonda, Guntur District

**Members elected by the Legislative Council as per Section 3 (2) (g) of the Andhra Pradesh Public Libraries Act, 1960**

1 Sri Y C Ranga Reddy, M L C, Gudur, Nellore District.

2. Sri Heeralal Moria, M L C, Mohan Road, Khammam

**Members elected by the Syndicates of Universities as per Section 3 (2) (h) of the Andhra Pradesh Public Libraries Act, 1960**

1 Sri Masood Yazdani, Librarian, Osmania University, Hyderabad

2. Sri C S Ramaiah, Member, Sri Venkateswara University Syndicate, Tirupathi

3. The Librarian, Andhra University, Waltair.

**Members nominated by the Andhra Pradesh Library Association as per Section 3 (2) (i) of the Andhra Pradesh Public Libraries Act, 1960**

1 Sri Kodati Narayana Rao, President, Andhra Pradesh Library Association, 1-1-336/16, Chikkadpally, Hyderabad

2 Sri Paturi Nagabhushanam, Secretary, Andhra Pradesh Library Association, Patamata, Vijayawada -6

3 Sri P S Patnaiak, Librarian, Sri Venkateswara University Library, Tirupati

**Members nominated by the Government as per Section 3 (2) (j) of the Andhra Pradesh Public Libraries Act, 1960**

| | | |
|---|---|---|
| 1 | Sri Sayyed Ahmedullah Quadri, Member, Local Library Authority, Hyderabad and Secunderabad | From among the members of Local Library Authority, Hyderabad and Secunderabad [as per Section 3 (2) (j) (i) of Andhra Pradesh Public Libraries Act, 1960] |
| 2 | Sri B G M A Narsinga Rao, Member, Local Library Authority, Visakhapatnam | From among the members of Local Library Authorities in Andhra University area [as per Section 3 (2) (i) (j) of the Andhra Pradesh Public Libraries Act, 1960] |
| 3 | Smt Vivekananda Devi, Member, Local Library Authority, East Godavary District | |
| 4 | Sri P Anthony Reddy, Member, Local Library Authority, Anantapur District | From among the Members of Local Library Authorities in Sri Venkateswara University area |
| 5 | Sri N M Williams, Member, Local Library Authority, Chittoor District | |
| 6 | Sri B Venkatrama Rao, Member, Local Library Authority, Karimnagar District | From among the members of Local Library Authorities in Osmania University area |
| 7 | Sri S Chenna Reddy, Member, Local Library Authority, Hyderabad District (Vikarabad) | |

**Members co-opted by the State Library Committee at its meeting held on 19-7-1963 as per Section 3 (2) (k) of the Andhra Pradesh Public Libraries Act, 1960**

(1) Sri Iyyanki Venkataramanaiah, President, Saraswathi Samrajyam, Vijayawada-2

(2) Sri Vavilala Gopalakrishnaiah, M L A, Sattenapalli, Guntur District

(3) Sri B Subba Reddy, Bethamcherla, Kurnool District

(4) Sri Puripanda Appala Swamy, B N Murthy Road, Visakhapatnam.

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా, వీరి టరమ్సు ఏ విధంగా ఉంటాయి ? అందరికీ ఒకేసారి expiry అవుతాయా ? Expiry అయిన తరువాత మరల ఏమి చేస్తారు ?

*Sri A Balarami Reddy* —Every member of the Committee except an ex-officio Member shall hold Office for a period of three years from the date of his election, nomination or co-option as the case may be provided that such term of a member nominated or elected shall come to an end as soon as the member ceases to be a member of the body from which he was nominated or elected Any vacancy occurring in the office of a nominated, elected or co-opted member of the Committee before the expiration of his term shall be filled by nomination, election or co-option in the appropriate manner and the person so nominated, elected or co-opted shall hold office for the residue of the term

## ALLOTMENT OF FOREST COUPES TO CO-OPERATIVE SOCIETY

778—

* 920 Q —*Sarvasri A Vasudevarao (Huzurnagar) and K Rajamallu* — Will the hon Minister for Municipal Administration be pleased to state ·

Whether the Government has a proposal to allot forest coupes to the Co-operative Societies particularly formed by the tribals and the labourers on the reasonable rental basis ?

*The Minister for Municipal Administration (Sri N Chenchu Rama Naidu)* —Forest coupes are already being allotted to the Co-operative Societies formed by the Tribals and Labourers year after year at reasonable rentals fixed in each individual case.

శ్రీ కె రాజమల్లు —ఇది వరకు ఏఏ జిల్లాలలో forest coupes ట్రైబల్సుకు, లేబరర్సుకు అలాట్ చేశారో చెబుతారా ?

శ్రీ ఎస్. చెంచు రామనాయుడు —జిల్లాలవారీ లేదు స్టేటు మొత్తం మీద యిచ్చాము

శ్రీ పి సుబ్బయ్య —ఇదంతా ఒక విషాదగాథ గావున్నది Reasonable rental basis మీద యివ్వడం లేదు ప్రైవేటు వారికి యిచ్చేశ్లే, మినహాయింపులు కూడా యివ్వడం లేదని ఈ కోఆపరేటివ్ సొసైటీస్ నుంచి ఫిర్యాదులు వచ్చాయా ?

శ్రీ ఎస్ చెంచు రామనాయుడు —కన్సెషన్ రేట్సులో ప్రస్తుతం రెండు సంవత్సరాల యావరేజి చూసి రీజనబుల్ రేట్సుకు యిస్తున్నాము

ఒక గౌరవ సభ్యుడు —గిరిజనులకు సంబంధించిన సహకార సంఘాలకు బి డి ఓ అధ్యక్షులుగా ఉండేట్లు సూచనలు పంపినట్లు తెలుస్తోంది B D O కు వీటికి సంబంధం ఏమిటి ? ఆయన కార్యభారం కూడ వహించగలడా ?

శ్రీ ఎస్ చెంచు రామనాయుడు —బి డి ఓ అధ్యక్షుడుగా ఎక్కడా లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఫారెస్టు కూప్సు కోఆపరేటివ్ సొసైటీస్‌కు యిచ్చేటప్పుడు ధర నిర్ణయించడంలో ఆఫీసర్సు ఎక్కువ వేస్తున్నారు ఈ సొసైటీసును కూడ కాంపిటీషన్‌లో పెట్టితే వీరికి వచ్చేది ఏముంది ? జనరల్ కాంపిటీషన్‌లో పెట్టకుండా ఈ సొసైటీస్‌కు విధిగా ఇస్తామని కండిషన్ పెట్టితేనే ఉపయోగ పడుతుంది, అది ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్ చెంచు రామనాయుడు —Composite Madras State లో 49 లో సంవత్సరాల యావరేజి తీసి యిస్తుండేవారు తరువాత 1956 నుంచి 3 సంవత్సరాలకు మార్చారు 1964 నుంచి రెండు సంవత్సరాల యావరేజి తీసి యిస్తున్నారు రెండు సంవత్సరాల యావరేజి తీసి కన్సెషన్ రేట్సుకు యిస్తున్నాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —యావరేజ్ చేసి దానిపైన పెంచుతున్నామన్నారు దీనివల్ల యింకా ముందు సంవత్సరానికి అది పెరుగుట లేదా ? కన్సెషన్ ఏమి ఉన్నది ?

అయిదు సంవత్సరాలు తీసుకొని యావరేజిలో కన్సెషన్ 10% లేక 15% తగ్గించే పద్ధతి ఉంటే ఉపయోగ పడుతుంది, అది చేస్తారా ?

శ్రీ ఎన్ చెంచు రామ నాయుడు —పబ్లిక్ ఆక్షన్ పెట్టినప్పుడు యింకా ఎక్కువ మొత్తాలు వస్తాయి దాని కంటె ఈ రెండు సంవత్సరాల యావరేజి తీసి యిచ్చేది తక్కువగా ఉన్నది

శ్రీ కె రాజమల్లు —అధ్యక్షా, ఈ ఫారెస్టు కూప్సు కో ఆపరేటివ్ సొసైటీలకు ఈ ట్రయిబల్సుకు, లేబరర్సుకు ప్రభుత్వం ఎలాట్ చేయడానికి ఇంకా ప్రపోజల్‌లో ఉన్నదా ? లేకుంటే, ఎక్కడైనా కూప్సు ఎలాట్ చేసినారా ? చేస్తే స్టేటు మొత్తం మీద ఎన్ని ఎలాట్ చేసినారు ?

శ్రీ ఎన్ చెంచు రామనాయుడు —సంవత్సర వారీగా ఉన్నవి 63–64=39, 64–65=55, 65–66=29, ఈ విధంగా ఉన్నవి

### REPRESENTATION BY THE PUBLIC OF KUNAVARAM VILLAGE

**779—**

* 1702 Q —*Sri Md Tahsil* (*Put by Sri K Govinda Rao*) —Will the hon Minister for Municipal Administration be pleased to state

(*a*) the action taken on the representation made by the public of Kunavaram village about the denial of facilities in Kunavaram range to unclassified timber from the unreserved forests provided under the standing orders of the Collector in Vararamachandrapuram division, Khammam District and the inconvenience resulting therefrom , and

(*b*) whether the Divisional Forest Officer is empowered to violate the standing orders of the Collector ?

*Sri N Chenchu Rama Naidu* —(*a*) No representation was received Hence no action was taken

(*b*) No Sir, so long as the Collector's orders are according to Rules.

శ్రీ కె గోవిందరావు —అధ్యక్షా, ప్రజల దగ్గర నుండి రిప్రజెంటేషన్ వచ్చిందా? లేదా?

శ్రీ ఎన్ చెంచు రామనాయుడు —రాలేదు

శ్రీ ఎ సర్వేశ్వరరావు —పోనీ—రిప్రజెంటేషన్ రాకపోతే రాకపోయింది, కంప్లెయింట్ అయినా వచ్చిందా? కలెక్టర్స్ యొక్క స్టాండింగ్ ఆర్డర్స్‌ను వారు వయిలేట్ చేస్తున్నారని కంప్లెయింట్ వచ్చిందా?

శ్రీ ఎన్ చెంచు రామ నాయుడు —రాలేదు

VAVVERU FOREST IN KOVVUR TALUK, NELLORE DISTRICT

**780—**

*1890 Q —*Sri S Vemayya* —Will the hon Minister for Municipal Administration be pleased to state ,

(*a*) whether the Government are aware of the fact that there is no tree growth at Vavveru Forest in Kovvur taluk, Nellore District , and

(*b*) if answer to (*a*) is in affirmative, whether the Government propose to disforest the land fit for cultivation ?

*Sri N Chenchu Rama Naidu* —(*a*) Yes, Sir

(*b*) No, Sir

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా, ఇది డిస్‌ఫారెస్ట్‌చేసి సాగుబడికి ఇవ్వటానికి అభ్యంతరం ఏమిటి? మన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు అక్కడ ఏలాంటి రెవిన్యూకూడ రావటం లేదు అది ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ ఎన్ చెంచు రామనాయుడు —ఇది నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలుకాకు సంబంధించింది ఇక్కడ ఈ భూమి తప్ప వేరే ఫారెస్ట్‌లేదు అక్కడి ఏడు గ్రామాల పశువుల పశుగ్రాసానికి గాను అది అవసరము ఉంది అక్కడ దాదాపు 1100 పశువులు ఉన్నవి పశువుకు రెండు ఎకరాల చొప్పున 2200 ఎకరాల ఫారెస్ట్ ఏరియా ఉండాలి ఇప్పుడు అక్కడ 1764 ఎకరాలు మాత్రమే ఉంది. కావలసిన దానికన్నా తక్కువ ఉంది కాబట్టి, అక్కడ పట్టాలు ఇచ్చి, సాగుబడికి ఇవ్వటానికి సాధ్యం కాదు

శ్రీ పి గున్నయ్య —అధ్యక్షా, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు ప్రజలకు చాలా ఉపకారం చేస్తున్నారు అడవికి మూడు నాలుగుమైళ్ళ దూరంలో నా లాంటి సంసారి ఎప్పుడో పూర్వం తోటలు వేసుకోవటం జరిగింది ఆ తోటల నుండి, ఇండ్లు కట్టుకోటానికో, నాగలికోకట్టె తెచ్చుకొంటే— పర్మిషన్ లేకుండా కర్ర తీసుకువస్తున్నారని చెప్పి, బండి జప్తుకు పెడుతున్నారు అటువంటి నిర్బంధం లేకుండా చేస్తారా? మేము వేసుకొన్న చెట్ల కట్టె తెచ్చుకొనటానికైనా మాకు హక్కు లేదా? అలాంటి నిర్బంధం లేకుండా—రైతులు వేసుకొన్న చెట్లయొక్క కట్టెను పర్మిషన్ లేకుండా—రైతులు స్వేచ్ఛగా తెచ్చుకొనటానికి ఏర్పాటు చేస్తారా? ఆ రూలు తీసివేస్తారా?

శ్రీ ఎన్ చెంచు రామనాయుడు —ఏమీ చేయటం లేదు

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా, మంత్రిగారు ఇంతకుముందు జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నప్పుడు—నేను వారుకూడ తనిఖీ చేశాము అక్కడ చెట్లు మొలవవు గడ్డిరాదు అది సాగుకు లాయకైన భూమి మంత్రిగారు మొన్న తనిఖీ చేశారు కాబట్టి, అది సాగుకు ఇవ్వటానికి మళ్ళీ ఆలోచన ఉన్నదా ? మొన్న తనిఖీయొక్క పర్యవసానం ఏదైనా సెలవిస్తారా ?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —వారు చెప్పే ఫారెస్ట్ ఏరియాను నేను మొన్న ఏమీ చూడలేదు

శ్రీ టి బాలకృష్ణయ్య —అధ్యక్షా, అడవికి అవసరంలేని ప్రదేశం, వ్యవసాయానికి ఉపయోగంగా ఉంటే, అటువంటివాటిని ఈ ఫారెస్ట్ రూల్సునుంచి మినహాయించి, అచ్చట వ్యవసాయం చేసుకోటానికి మీరు అనుమతి ఇస్తారా ?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —అడవికి అవసరంలేని విషయం ఉంటే, ఆలోచన చేస్తాము అడవికి అడవి సంపదకు అవసరము ఉన్నప్పుడు చేయటానికి వీలులేదు

శ్రీ వై పెద్దయ్య —చాలాచోట్ల చెట్లు గుట్టలేని ఫారెస్ట్ ఏరియాలో సేద్యం చేస్తున్నారు. అక్కడ ఏ చెట్లు పెట్టినా బ్రతకవు తంగేడుచెట్లు కూడ బ్రతకని స్థలము ఉన్నది అటువంటి అడవిని ఇదివరకే దున్నుతున్నారు అట్లా దున్నుకోటానికి అవకాశం కలుగజేస్తారా ?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —చెట్లు మొలవనిచోట్ల ఇంక ఏ పైరు మొలవదు అందుచేత ఇవ్వవలసిన అవసరం ఉండదు ఇచ్చినా కూడ ఉపయోగంలేదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఇప్పుడు మంత్రిగారు చెప్పటం—ఇప్పుడు చెప్పినట్లు చేసినట్లయితే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారు వేయబోయే చెట్లకు రాబోయే డబ్బు గవర్నమెంట్‌కు నష్టం అవుతుందని కదా ? అంద చేతనే కదా, ఇది ఫారెస్ట్‌లో అట్టే పెడుతున్నారు?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —నష్టం ఏమీ ఉండదు

## RESERVATION OF LAND AT SIVARAMPURAM VILLAGE

**781—**

* 1906 Q —*Sri S Vemayya* —Will the hon Minister for Municipal Administration be pleased to state .

The circumstances that led for the reservation of an extent of acres 120 of land at Sivarampuram village, Darsi Taluk, Nellore District with reference to the notification item No 303/65, dated 12-3-1965 published in the Nellore District Gazette ?

*Sri N Chenchu Rama Naidu* —With a view to prevent indiscriminate felling, overgrazing and also to manage the forest Silviculturally the Sivapuram block comprising an area of 120 acres, in Darsi Taluk of Nellore District was notified under Section 4 of Andhra Pradesh Forest Act, 1882 for the purposes of bringing in the area under Reserve Forest

శ్రీ ఎస్ వేమయ్య —అధ్యక్షా, ఈ ఫారెస్ట్ నోటిఫై చేయకముందు దాని క్లాసిఫికేషన్ ఏవిధంగా ఉంది? అది రైతులకు ఎట్లా ఉపయోగపడుతున్నది? తర్వాత, రైతులనుండి ఏమైనా రిప్రజెంటేషన్ వచ్చిందా? వస్తే ఏమి చేశారు?

శ్రీ ఎస్ వెంచురామనాయుడు —ఇంతకుముందు ఇది వెంకటగిరి జమిందారు ఫారెస్ట్‌గా ఉంది 1954 లో దీనిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ పొజిషన్ తీసుకోవటం జరిగింది అది అక్కడి ప్రజల ఉపయోగంకోసం ఉండవలసిన అవసరం ఉంది అక్కడ అది తప్పితే, ఇంకా ఏ ప్రాంతంలేదు అందువల్ల అది తీసుకోవటం జరిగింది

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### AWARDS OF PADMASRI AND PADMAVIBHUSHAN, ETC

**781-**—

S N Q No 2744-S —*Sri Vavilala Gopalakrishnayya* —Will hon the Chief Minister be pleased to state

(*a*) whether the State Government have recommended the award Padmashri, Padma Vibhushan and other titles to any of the person in the State , and

(*b*) if so, the names of the persons recommended and the names of the persons to whom it was awarded by the Government of India and what was the criteria followed in recommending the names ?

*Sri K Brahmananda Reddy* —(*a*) Yes, Sir

(*a*) (1) The names of all the persons recommended for the 'Padma' awards cannot be divulged as the recommendations are secret

(2) The following persons were awarded the decoration noted against them on the occasion of Republic Day, 1966

(1) Smt Bhanumati Ramakrishna—Padmashri

(2) Sri Sayyid Ahmadullah Quadri, M L C —Padmashri

(3) *Criteria followed in recommending the names for 'Padma' awards*

*Padma Vibhushan* —Will be awarded for exceptional and distinguished service in any field including services rendered by Government servants and will be rarely given to persons of very distinguished service of an All-India or International character

*Padma Bhushan* —Will be awarded for distinguished service of high order in any field including service rendered by Government servants

*Padma Shri* —Will be awarded for distinguished service in any field including service rendered by Government servants

Any person without distinction of race, occupation, position or sex is eligible for the above awards

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇప్పుడు ఇద్దరి పేర్లు చెప్పారు సినిమాకు సంబంధించిన వారు ఒకరు, కవి ఒకరు వారు (ఈ ప్రభుత్వం) ఎందరికి ఇవ్వాలని చెప్పారో అది కాన్ఫిడెన్షియల్ అన్నారు ఇప్పుడు ఇచ్చింది ఇద్దరికి అవి—వారి పేర్లు చెప్పారు వారు ఏమేమి పుస్తకాలు వ్రాశారు?

ఎంతెంత ఘనకార్యం చేశారు ? ప్రపంచానికి ఎంతతెలిసింది ? దేశానికి ఎంత తెలిసింది? ప్రపంచానికి ఎంత తెలిసింది మాకు కూడ తెలిస్తే, మేముకూడ సంతోషిస్తాము పద్మశ్రీతోబాటు సంభావన—డబ్బుకూడ ఇస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —డబ్బు ఏమీలేదు ఘనకార్యాలు చేశారు కాబట్టి, ఇచ్చారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అవి ఏమిటి ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —భానుమతి రామకృష్ణగారు తెలుగు రైటర్, మంచి నోటెడ్ యాక్ట్రెస్ ఇదివరకుకూడ సినిమా ఫీల్డ్‌లో, మ్యూజిక్ ఫీల్డ్‌లో ఉన్నవారికి ఈ ఎవార్డ్సు ఇవ్వటం అలవాటు సయ్యద్ అహమ్మదుల్లా ఖాద్రీ—వారికి రిసర్చి ఇన్‌స్టిట్యూషన్ ఉంది వారి తండ్రి పెద్దపేరు వహించిన ఆయన వారు రిసర్చి కంటిన్యూ చేస్తున్నారు వారుకూడ పుస్తకాలు వ్రాశారు ఆయన స్వయంగా పొయట్

శ్రీ వందేమాతరం రామచంద్రారావు (మేడిచర్ల) —అహమదుల్లాఖాద్రిగారు అన్నారు ఏదో Research Institute ఉన్నది అంటున్నారు ఆ Research Institute ద్వారా జరిగిన research ఏమిటి ? వీరు పెద్దగా international category గాని, national category గాని ఉన్నటువంటి Poet అయితే ఏ భాషలో? ఉర్దూ భాషలోనా ? వారు రచించిన గ్రంథాలు ఏమిటి ? ఉర్దూ నాకు కూడ కొంత తెలుసు కాబట్టి అంత outstanding merit కలిగిన పుస్తకం ఏమిటో చెప్పతారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇవన్నీ మరచిపోతున్నారు పద్మభూషణ్ వేరు, పద్మ విభూషణ్ వేరు పద్మశ్రీ వేరు Padma Vibhushan for exceptional and distinguished service వగైరా వగైరా పద్మభూషణ్ అంటే distinction of high order, Padmashri for distinguished service వాళ్ళకు Lutfud-Dowla Institution ఉన్నది Research చేస్తున్నారు He is a noted figure Poet himself ఏమేమి పుస్తకాలు వ్రాశారో ఇప్పుడు నేను ఏమి చెప్పలేను.

శ్రీ ఎ సర్వేశ్వరరావు —పేర్లు అయితే ఏమి చెప్పనక్కరలేదు గాని పద్మభూషణ్‌కుగాని, పద్మ విభూషణ్‌కుగాని పద్మశ్రీకిగాని శాసన సభ్యుల పేరు recommend చేశారా ? పేర్లు అక్కరలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —శ్రీ అహమదుల్లా ఖాదరి M L C.

శ్రీ ఎ సర్వేశ్వరరావు —జరిగినపేర్లు చెప్పతున్నారు పేరు చెప్పమని నేను అడగడంలేదు ఇంతమంది శాసన సభ్యులను, ఇంతమంది M L C లను recommend చేశామని చెపితేచాలు. ఈ category లో మన quota మనకు వచ్చినట్లేనా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —కోటా ఏమిలేదు ఇందులో ఎన్ని చేశాము, ఎవరెవరిని చేశాము, ఎట్లా చేశాము అవన్నీ secret.

శ్రీ కె గోవిందరావు —భానుమతి రామకృష్ణకు పద్మశ్రీ ఇచ్చాము అన్నారు నటనకోసం ఇచ్చి ఉంటే అది వేరే విషయం సాహిత్యంకోసం ఇచ్చాము అంటే ఏ పుస్తకాలు వ్రాశారు అత్తగారి కబుర్లు అనో ఏదో ఉన్నది అట్లాంటిది తప్ప ఇంకా ఏమైనా వ్రాసినవి ఉన్నాయా? నటనకు ఇస్తే మాకేమి అభ్యంతరంలేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —సాహిత్యంలో ప్రవేశం ఉన్నది నటనలో ప్రవేశం ఉన్నది అంతా మనకు తెలిసినటువంటి ఆమె She deserves that award, Sir

శ్రీ పి రాజగోపాలనాయుడు —ఈపేర్లను recommend చేసేది ఎవరు? విశ్వనాథంగారు యాజ్ఞవల్క్య, సాంఖ్యాయనం మొదలైనవి వ్రాసి ఉన్నారు అవి చాల ప్రఖ్యాతపొంది ఉన్నాయి వాటి నంతా consider చేసి ఏదైన చేస్తున్నారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —Time వచ్చినప్పుడు అన్నీ consider చేస్తాము

శ్రీ వందేమాతరం రామచంద్రరావు —అహమదుల్లా ఖాదిరీగారి qualification ఏమిటి ? బహదుర్‌నామా ఒకటి వ్రాశారు Birthday Souvenir వ్రాశార అదేనా వారి qualification అదేనా వారి outstanding distinguished service ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇంకా ఉన్నాయని నేను అనుకుంటున్నాను

CEMENT ALLOCATION

781-B

S N Q No 2744-I—*Sri Vavilala Gopalakrishnayya* —Will the hon. Minister for Finance be pleased to state

(*a*) whether the Cement was decontrolled from 1-1-1966 and whether it was a fact that the Quasi-Government Bodies, Small-Scale Industries and Agricultural requirement were to be forwarded through the Government of the State and whether it was a fact that all the Southern States *i e*, Madras, Andhra Pradesh, Mysore, Kerala, Pondicherry, Andaman, Laccadives, Minicoy and Amandevis Islands should contact the Madras Office of the Cement allocation and co-ordinating Organisation (C A Co ,) , and

(*b*) what was the retail rate in Andhra Pradesh and what was the allotted quantities for Quasi-Government Bodies, Small-Scale Industries and Agricultural requirements each and district-wise for the year 1966 ?

*Dr M Chenna Reddy* —A note is placed on the Table of the House.

*Note placed on the Table of the House*—VIDE *Answer to Legislative Assembly* (*Short Notice*) *Question No* 981-*B* (2744-I)

(*a*) The cement was decontrolled with effect from 1-1-1966 The Government of Andhra Pradesh have also rescinded the Andhra Pradesh Cement Control Order, 1962 in G O Ms No 1659, Industries, dated 27-12-1965. Consequent on the decontrol of cement, the Cement

Allocation and Co-ordinating Crganisation has taken over the functions of State Trading Corporation of India, which were hitherto in-charge of the distribution of cement

2 The applications for cement of Quasi-Government bodies, Small Scale Industries and Agricultural requirements are being received by the Office of the Director of Industries and Commerce and allotments are being recommended by the Additional Director of Industries and Commerce (Rural) to the Regional Co-ordinating Officer, from the quota of 15 000 tonnes tentatively fixed for distribution to the Quasi-Government Bodies for the peiod of January 1966 After decontrol it is not necessary for these demands to be routed through the State Government and it is open for the parties, concerned to approach the Regional Co-ordinating Officer, Madras for obtaining supplies direct from producers In view of the fact that the institutions concerned from an integral part of State administration and State Economy, the Cement Allocation and Co-ordinating Organisation desired that the State Government may designate a Liaison Officer who would screen the requirements of the Quasi-Government Bodies against the allotment made by the Cement Allocation and Co-ordinating Organisation to the State, and communicate the screened requirements to the Regional Office of the Cement Allocation and Co-ordinating Organisation to enable the latter to issue authorisations to the concerned Institutions on the Cement Factories The Government of Andhra Pradesh have designated the Additional Director of Industries and Commerce (Rural) as the Liaison Officer at State level for the purpose The above procedure is to be followed by other States in the Southern region The Cement Allocation and Co-ordinating Organisation, Bombay is having Regional Cement Co-ordinating Officer at Bombay, Madras, Calcutta and Delhi, The Madras region has jurisdiction over the States of Madras Andhra Pradesh, Mysore, Kerala, Pondicherry, Karikal, Mahe, Andaman, Nichobar, Laccadivi, Minicoy

(*b*) The retail price at various centres, before decontrol was fixed by the Director of Industries and Commerce taking into consideration, the F O R destination price, handling and transport charges from the rail head to the dealers' godowns and dealers' margin After the decontrol, the Cement Allocation and Co-ordinating Organisation is fixing the retail prices on the same basis and communicating to the dealers who are under its control and the dealers have to exhibit the rates at the godowns The F O R destination price of 1 metric tonne of cement from 1-1 1966 in Andhra Pradesh State has been fixed at Rs 171-12 In fixing the retail prices, handling, transport charges, and dealers godowns and dealer's margin will be taken into consideration for each of the places in Andhra Pradesh

2 During the period of January 1966 (January-March 1966) 15000 tonnes have been allotted to the institutions as noted below against their demands pending with Government

[*Statement.*

| | Name of District | Municipalities (in tonnes) | Educational Institutions (In tonnes) | Other institutions (In tonnes) | S S I Units (in tonnes) |
|---|---|---|---|---|---|
| | (1) | (2) | (3) | (4) | (5) |
| 1 | Hyderabad | 1,500 | 1,070 | | .. |
| 2 | Kurnool | 240 | | | 50 |
| 3 | East Godavari District | 270 | 10 | . | . |
| 4 | Krishna .. .. | 350 | 140 | . | 20 |
| 5 | Guntur . | 200 | 200 | .. | . |
| 6 | West Godavari District . | 180 | 290 | | 30 |
| 7 | Visakhapatnam . | 170 | 100 | 50 | |
| 8 | Chittoor . .. | 110 | 80 | 20 | . |
| 9 | Nellore . .. | 40 | 20 | | . |
| 10 | Anantapur . | 60 | | . | .. |
| 11 | Srikakulam . | 40 | 50 | . | . |
| 12 | Mahaboobnagar . | 20 | 40 | | . |
| 13 | Medak . | 20 | 40 | | |
| 14. | Warangal . . | 20 | 20 | | |
| 15. | Nizamabad | . | 10 | | |
| 16 | Nalgonda . .. | . | 60 | | |
| 17 | Khammam . | .. | 100 | . | .. |
| 18. | Adilabad .. . | | 20 | | |
| | Total | 3,240 | 2 240 | 70 | 100** |

**Another 2,000 tonnes is proposed to be allotted to cement-based industries for which district-wise break-up particulars are awaited from the Regional Joint Directors of Industries and Commerce

The above distribution comes to 7,650 tonnes, the balance againts the State allotment of 15,000 tonnes has been allotted to the major Quasi-Government Institutions as follows —

| | | |
|---|---|---|
| 1 | The Chief Engineer, Andhra Pradesh Electricity Board | 5,700 |
| 2 | The Andhra Pradesh State Road Transport Corporation | 1,500 |
| 3 | The Housing Board | 150 |
| | Total . | 7,350 |

In respect of the demands of the Agricultural, Co-operatives, particulars are awaited from the Director of Agriculture The Chief Engineer (Local Administration) and the Chief Engineer (Irrigation) to whom bulk allotments are made are meeting Agricultural requirements to their programmes

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —Table మీద పెట్టిన దానిలో lacal bodies కు పిటికి – "after decontrol it is not necessary For these demands to be routed through the State Government and it is open for the parties concerned to approach the Regional Co-ordinating Officer " అని చెప్పారు దీనివల్ల ఏమి అవుతుంది? ఇదివరకు 15,000 కోటా tentative గా fix చేశాము అన్నారు Quasi-Government, Local bodies constructional works, మిగిలిన works కు కావలసిన సిమెంటు అవసరాలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి అటువంటప్పుడు tentative గా fix చేసినది మళ్ళీ ఎక్కువ చేయాలి అవసరం ఎంత ఉన్నది అనేది గవర్నమెంటుకు కంట్రోలు లేకుండా పోతుంది ఒక idea లేకుండా పోతుంది ఇదేదో regional గా approach చేయవచ్చు మామూలు channels ద్వారా అక్కరలేదు అని చెప్పుతున్నారు అసలు మన state కు ఎంత సిమెంటు అవసరం ఉన్నది మన అవసరాలు ఏమిటి అనేది estimation లేకుండా పోతున్నది అందువల్ల గవర్నమెంటు works, quasi-Government works, local bodies works కు కావలసిన కోటా గవర్నమెంటుద్వారానే

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అది ఆవిధంగానే ఆలోచన చేయబడుతున్నది అందుకనే లయిజాన్ ఆఫీసర్ క్రింద కొంత భాగం ఉన్నదని గమనించాలని కోరుతున్నాను

The Cement allocation and Co-ordination Orgnization desired that the State Government may designate a liaison officer who would screen the requirements of the quasi-government bodies against the allotment made by the Cement Allocation and Co-ordinating Organization" అని ఉన్నది దానిని దృష్టిలో పెట్టుకొనే మేము మా Additional Director of Industries ను liaison officer గా nominate చేయడం జరిగింది ఆ ధోరణిలో ఇప్పుడు మన organisation జరుగుతూ ఉన్నది గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు చెప్పిన మాట యదార్థమే అది దృష్టిలోనే ఉన్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —Retail price fix చేసే విషయంలోకూడ— After the decontrol Cement Allocation and Co-ordinating Organization is fixing the retail prices on the same basis" అన్నారు ఈ basis ఏమిటో, పూర్వం retail price ఏ రకంగా fix చేశారో ఈ order లో ఎక్కడా అవుపడడంలేదు On the basis అన్నారు Co-ordination Organization లో సభ్యులు ఎవరు? మన state నుంచి ఎవరైనా ఉన్నారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —Manufacturing concerns, co-ordinating committee కాద, Co-ordinating organization of the producers of cement Manufacturers have formed into an organization already and they have been entrusted with this work and they have set apart the representatives of the manufacturers in those regions as Regional Co-ordinating Organization.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Decontrol చేసేముందు వారికి ఎక్కువ డబ్బు వసూలు చేసుకొనేదానికి permission ఇచ్చినాక ఏర్పడినటువంటి organization question లో whether అనేది తీసివేస్తే తక్కినదంతా organization. eastern economist లో ప్రకటించిన ప్రకటన వాళ్ళు ఏమి అంటున్నారు అంటే— మీరు క్రింది ఆఫీసర్ల దగ్గరనుంచి తెచ్చుకోవలసిందే గాని మేము అమ్మము అంటున్నారు Decontrol అంటే ఏమిటి, మళ్ళీ control officers అంటే ఏమిటి? గవర్నమెంటుకు కావలసింది ఎవరు ఇస్తున్నారు? ordinary గా, ఎవరైన ఇల్లు కట్టుకోవాలంటే ఎవరిద్వారా permission అడగాలి తాశీల్దారు ద్వారా అడగాలి అని చెప్పుతున్నారు తాశీల్దారు దగ్గరకు పోయేటప్పటికి మాకేమి సంబంధంలేదు అంటున్నారు కొన్నిచోట్ల మామూళ్ళు వ్యవహారం చూచుకుంటే ఆయన సంతకంచేసి ఇస్తున్నాడు కనుక ఇది clear గా decontrol అయినదా? లేకపోతే control అయిందా? Decontrol అయినట్లయితే సామాన్యుడు బజారులో కొనుక్కో వచ్చునా? గవర్నమెంటుకు ఇచ్చిన కోటాలో వీరు ఇతరులకు ఏమేమి పంపిపెడుతున్నారు? ఇదివరకు ఉన్నటువంటి కోటాలో ఇంత percentage అని ఉన్నది దానిలో ఇస్తున్నాము Decontrol అంటే ధర డీకంట్రోలా, distribution డీ కంట్రోలా? చెప్పండి

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —(1) Distribution decontrol (2) Government organization కొరకు ఇచ్చిన కోటా quarterly 35 thousand tons Quasi-Governmental organizations 15000 tons ప్రతి పక్షనాయకులు అడిగిన సందర్భంలో మనవి చేసినట్లు ఒక Liaison officer ఉన్నాడు. యిప్పుడు organise చేస్తున్నాడు

As far as private people are concerned the position is that private consumers requiring cement for house construction, etc , are approaching the factories directly and no difficulty in procuring the cement has been brought to the notice of the Government The cement stockists continue to get supplies on the basis of the past allocation from the new organization The control over the stockists regarding proper distribution or sale rests entirely with the producers to whom they are affiliated

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇంకా దీనిలో వ్రాసినటువంటిదాని ప్రకారం cement allocation and co-ordinating organization అంటే—Government representatives, State representatives ఉండి ఏమైన చేస్తారేమో అనుకున్నాను. అచ్చట manufacturers కే ఈ organisation ఒప్పజెప్పి వారి ఇష్టం వచ్చినట్లు price fixation అవడంవల్ల ధర తప్పకుండా పెరిగిపోతున్నది. రు 171–12 న పై fix చేసినట్లు తెలుస్తున్నది. ఇంతకు పూర్వం ఎంత ఉన్నది? రు 171–12 న పై fix చేయక పూర్వం ఎంత ఉండేది. ఇప్పుడు ఇంత పెరిగింది అంటే కారణం ఏమిటి?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—Cement Decontrol Order లో కూడ ఇది స్పష్టం చేయబడ్డది. The rate of cement per ton has been increased by ten rupees for private concerns అనేమాట చేయబడ్డది. ఇప్పుడు వీరు ఇచ్చేటటువంటి rate కూడ ఆవిధంగానే 10 రూపాయిలు చొప్పున అధికంచేసి అమలు జరుపుతారు.
Decontrol on price is there to that extent. Control on distribution is taken away and this is being organized in this manner.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—గవర్నమెంటుకు ఏ రేటుకు ఇస్తున్నారు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—గవర్నమెంటుకు, ప్రైవేటు కన్‌స్యూమర్సుకు 10 రూపాయలు తేడావుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వీరు మద్రాసులో ఒకటి, బొంబాయిలో ఒకటి, కలకత్తాలో ఒకటి ఆఫీసులుపెట్టి డిస్ట్రిబ్యూషన్ జరుపుతున్నారు. మనకు అక్కడనుండి తెచ్చుకోవడం ఎట్లా సాధ్యం? మొట్టమొదట—వారు free గా ఇస్తారు అన్నారు, అది కరెక్టుకాదు. సరాసరి ఆఫీసర్సుద్వారా వెడితేనే ఇస్తున్నారు. లేకపోతే లేదు. ఆకాగితాలూ, అవీ తెచ్చుకొనడానికి అసిస్టెంటు డైరెక్టర్‌ను అపాయింట్ చేశాము అన్నారు. ఆ ఆఫీసు మద్రాసులో వుంటె మనకు అది ఏవిధంగా సహాయపడుతుంది, ప్రభుత్వం ఆవిషయం ఆలోచిస్తున్నదా, 'క్వాజీ గవర్నమెంటల్' అంటే ఎవరు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—'క్వాజీ గవర్నమెంటల్' అంటే స్మాల్ ఇండస్ట్రీస్, అగ్రికల్చర్ డిపార్టుమెంటు, మునిసిపాలిటీస్, సమితులు, పరిషత్తులు ఇవన్నీ దానికి సంబంధించివస్తాయి. ఢిల్లీతోకలిసి మొత్తం నాలుగు సెంటర్సు పెట్టారు. అవి బొంబాయి, కలకత్తా, మద్రాసు. ప్రతిదానికి లోకల్ డీలర్సు వున్నారు. అందువలన ప్రైవేటు కన్‌స్యూమర్సుకు ఇబ్బంది వుండదు. లెటర్సు మొదలైన వాటి కొరకు ఈ రీజినల్ ఆఫీసులున్నాయి. వీటిని ఇంకా పెంచేటప్పుడు హైదరాబాద్ క్లెయిమ్స్‌కూడా వస్తాంది. అప్పుడు ఆవిషయం ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—గవర్నమెంటు రిక్వయిర్‌మెంటుకు సంబంధించి మన లయొజాన్ ఆఫీసర్ చెన్నపట్నం పోవలసిందేగదా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—స్వయంగా ఆఫీసర్ ఎందుకు వెడతాడు, ఉత్తరాలు వ్రాస్తాం, టెలిగ్రాములు ఇస్తాం. రిక్వయిర్‌మెంటుకు కోటావుంది. ప్రతిసారీ వెళ్లవలసిన పనిలేదు."
It is merely for co-ordinating. Therefore co-ordination is not merely for Government and quasi-Government institutions but also for private organizations.

మనకి కోటావుంది అది వస్తుంది బెల్గ్రావ్స్ పోతుంటాయి, లెటర్సు పోతుంటాయి 50 వేల టన్నులు మనకు ఫిక్స్ అయినకోటా అది మనకు వస్తుంది

శ్రీ తెన్నేటి విశ్వనాదం —ఈ 117 రూపాయిలు మాక్సిమమ్ రేటా, వారి డిస్క్రిషన్ ప్రకారం హెచ్చు వేసుకోవచ్చునా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —మాక్సిమమ్ ప్రైస్

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ఆయస్టేట్స్‌యొక్క అవసరాల నిమిత్తం రీజినల్ ఆఫీసులు పెట్టారు అయినప్పుడు దీనిని ఒక్క మద్రాసులోనే, Southలో, పెట్టవలసిన అవసరం ఏమిటి? స్టేట్‌వైజ్‌గా వాటి ఏర్పాటుకొరకు కేంద్రంతో ఈవిషయం టేకప్ చేసేట్లుగా ఆలోచిస్తారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —ఇది ఒక ప్రాక్టికల్ సజెషన్స్‌గా అంగీకరించడానికి నేను సిద్ధంగా వున్నాను నేను మొదట చెప్పినట్లుగా ఇప్పుడది వుప్పుడి, ఈ stage లో కొంత develop అయిన తర్వాత, expand చేసే కార్యక్రమంలో State Government ఆ demand ను take up చేయవచ్చు ఇదిన్ని రెండున్నర నెలలే అయింది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —గవర్నమెంటు ఎయిడ్‌వున్న ఇండస్ట్రీస్, కో-ఆపరేటివ్ సెక్టర్‌లోనున్న ఇండస్ట్రీస్ యివన్నీ వున్నాయి ఇందాక వారు చెప్పిన 'క్వాజీ గవర్నమెంటల్' వాటిలో అవి రాలేదు ఎవరైనా సరె వెళ్లి కొనుక్కోవచ్చు అంటున్నారు అది సరికాదు గవర్నమెంటు పర్మిషన్ వుంటేగాని ఇవ్వమంటున్నారు వాళ్ళు అటువంటప్పుడు కో-ఆపరేటివ్ సెక్టర్‌లోనివి గాని, ఇతరులుగాని తెచ్చుకోవాలంటే ఏవిధంగా తెచ్చుకోవాలి? తహసిల్దారువద్దకు వెళ్లి అడిగితే వారు రెఫ్యూజ్ చేస్తున్నారు ఇంక వారే విధంగా తెచ్చుకోవాలి ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —తహసిల్దారు ఈ పిక్చర్‌లోకిరాడు 15వేల టన్నులు క్వాజీ గవర్నమెంటల్‌కు, 35 వేల టన్నులు గవర్నమెంటుకు సంబంధించి ఒక లక్షకు పైగా కోటా (క్వార్టర్‌కు) పెరిగింది

Private consumers requiring cement for house construction, etc, are approaching the factories directly

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —నాకు వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ ఇంకొక విధంగా వున్నది అది చెప్పాను

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అంటే ఏదయినా ఇండివిడ్యువల్ కేసులగూర్చి ఆవిధంగా వారి దృష్టికి వచ్చి వుంటుంది అటువంటి కేసులు వారు నాకు పంపిస్తే —

I will not only try to clarify those cases but also clarify the whole position further

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అది జవాబుకాదు పూర్వం మనకు ఒక లక్ష టన్నులు అవసరం వుండేది 55వేల టన్నులకు మాత్రం ఈ గవర్నమెంటుకు కోటా—

*Dr M Chenna Reddy* —One lakh and little more (subject to exact figure) not that quota of one lakh has been cut down Quota of one lakh or even more it might be, we have not been able to get the figures

of utilization of cement by private people as yet But no impression should be created that as against one lakh, the quota has been cut down to 50,000 50,000 is of the two specific categories మనకు మొత్తం రాష్ట్రానికి కోటా వుండేది అప్పుడు మొత్తం రాష్ట్రం కోటాలో గవర్నమెంటు, క్వాజీ గవర్నమెంటల్ బాడీస్, ప్రైవేట్ కన్‌స్యూమర్స్‌కు కూడా కలిపి వుండేది ఇప్పుడేమి చేశారంటే- ప్రైవేటు కన్‌స్యూమర్స్‌కు ఫ్రీగా వదిలిపెట్టి, 15 వేల టన్నులు క్వాజీ 53 వేల టన్నులు గవర్నమెంట్‌కు సంబంధించి ఇస్తున్నారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —నా ప్రశ్నకు వారు సమాధానం చెప్పడంలేదు దాదాపు లక్ష చిల్లర టన్నులనుండి 50 వేల టన్నలకు ఫిక్స్ చేయడం జరిగింది? అంటే 50 వేల టన్నులకు పది రూపాయిలు అదనంగా చార్జ్ చేయడం జరుగుతున్నది, పూర్వం లక్ష టన్నులపై చిల్లరకు ఇచ్చిన రేట్‌కంటే—అంటే, ఆ రకంగా అయిదు లక్షల రూపాయిల ప్రాఫిట్ వారికి పోతున్నది అంటే మన ప్రజలు టన్నుకు పది రూపాయిలు అదనంగా వారికి ఇవ్వవలసి వస్తున్నదన్నమాట. అందువలన సేమ్ రేట్‌కే వీరికి సప్లయి చెయాలని ప్రభుత్వం ఇన్‌సిస్ట్ చేస్తుందా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —కంట్రోల్ ఆర్డర్‌లో ఇంకొక యింపార్టెంట్ యాస్పెక్ట్ గౌరవ సభ్యులు గమనించాలని నేను మనవిజేస్తున్నాను డి కంట్రోల్ చేయడంలో రెండు ఉద్దేశాలున్నాయి ఒకటి డిస్ట్రిబ్యూషన్ ఫ్రీ చేయాలని, ప్రొడక్షన్ యూనిట్స్‌కు సంబంధించి లైసెన్సెస్ వృధా చేయకుండా వుండేట్లు చూడాలని ఈ ప్రైసెస్ అన్నీ పిరియాడికల్‌గా రెవ్యూ అవుతూ వుంటాయి

According to the Central Industries Ministry this was due and at that time they have taken this decision of giving additional funds, with a specific understanding with the manufacturers that this would be ploughed back for bringing in new units to give impetus to the manufacture of cement This is one of the steps they have taken

## PAPERS LAID ON THE TABLE

### Amendments to the Rules made under the Andhra Pradesh (Andhra Area) Forest Act 1882 and the Andhra Pradesh (Telangana Area) Forest Act, 1335 F

*Sri N Chenchurama Naidu*—I beg to lay on the Table a copy of the amendments to Rules issued in Memo No 473/Legn/64-35, F & A, dated 30-10-1965 (together with errata) made in exercise of the powers conferred by sections 35, 36 of the Andhra Pradesh (Andhra Area) Forest Act, 1882 and sections 44 and 45 of the Andhra Pradesh (Telangana Area) Forest Act, 1335 F and published at pp 311-312 of Rules Supplement to Part I of the *Andhra Pradesh Gazette*, dated 25-11-65

*Mr Deputy Speaker*—Paper laid on the Table

## POINT OF INFORMATION

### Re Fifth Steel Plant

శ్రీ తెన్నేటి విశ్వనాథం —అధ్యక్షా, ఈవేళ న్యూస్‌పేపరులో బొకారో స్టీల్ ప్లాంటు ఖరీదు హెచ్చు అవడం వల్ల నాలుగవ ప్లానులో 5 వ స్టీలు ప్లాంటుకు వేసిన 50 కోట్లు 10 కోట్లకు తగ్గించేశారని, దాని అర్థం నాలుగవ ప్లానులో 5 వ స్టీలు ప్లాంటు రాదని భావించాలని న్యూస్ వటం

వచ్చింది ఈ విషయమై గవర్నమెంటు సెంట్రలు గవర్నమెంటుతో కరెస్పాండ్‌చేసి లోతుపాతులు కనుక్కుంటారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —దీనిపైన ఇదివరకు నుంచీ చర్చలు జరుగుతూనే వున్నాయి ఆ సమాచారం మాకు అఫీషియల్‌గా ఏమీ లేదు అయినా మేము దానిని దృష్టిలో పెట్టుకొని సెంట్రలు గవర్నమెంటుతో—సంబంధించినవారితో ఇదివరకే ఈ వ్యవహారం మాట్లాడుతున్నాము

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఇపుడు కొంచెం పర్స్యూ చేస్తారా ? వారు తగ్గించేటప్పుడు మనలను కన్సల్ట్ చేయరు కదా

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —పర్స్యూ చేస్తాము

శ్రీ బి శ్రీరామమూర్తి —అధ్యక్షా, 5 వ స్టీల్‌ప్లాంటు గురించి నేను కాల్ అటెన్షన్ మోషను ఇచ్చాను అదికూడ చూచి తొందరగా ఒక తేదీ నిర్ణయం చేయాలని కోరుతున్నాను

## BUSINESS OF THE HOUSE

శ్రీ కె గోవిందరావు —మచ్‌ఖండ్ రివర్‌లో నీరు ఇక 40 రోజులకు మించి వుండడం లేదని మొత్తం ప్రాజెక్టు బందు చేయవలసి వస్తుందని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఎక్స్‌పెడిషన్ స్టెప్స్ ఆలోచించారా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ —కన్సెరన్డ్ మంత్రిగారిని అడగాలిగాని వారు ఇప్పుడు చెప్పడం కష్టం కదా

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1966-67
## VOTING OF DEMANDS FOR GRANTS

### DEMAND NO I—LAND REVENUE—RS 87,41,400
### DEMAND NO X—DISTRICT ADMINISTRATION AND MISCELLANEOUS—RS 7,12,16,000
### DEMAND NO XLIII—COMPENSATION TO ZAMINDARS—RS 35,25,000

శ్రీ పి రాజగోపాల నాయుడు —అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా స్వతంత్ర పార్టీ ప్రెసిడెంటునూ అక్కడవున్న తహసీల్దారు అవమాన పరచారని, దానిమీద వారు కలెక్టరుగారికి పిటిషను పెట్టితే ఏమాత్రం కూడ ఖాతరు చేయకుండా పోయిన విషయం చెప్పాను రెండవది, డిమాండు నోటీసులు ఏ విధంగా యిస్తున్నదీ, రసీదులు ఏవిధంగా యిస్తున్నది కూడ మంత్రిగారికి చెబుతున్నాను నా దగ్గర రికార్డ్సు కూడ వున్నాయి వారికి ఇవ్వడానికి సంసిద్ధంగా వున్నాను లాండ్ రెవిన్యూ డిమాండు జాబితా అని వుంగి, అందులో శిస్తు డిమాండు అని వుంది ఇందులో మాదిన వల్లభరావుగారు అని వుంది గ్రామం లేదు, తాలూకా లేదు, ఏమీ లేదు తెల్లకాగితం మీద వ్రాశారు ఇది శ్రీకాకుళం జిల్లాకు సంబంధించింది పట్టా నంబరు వేశారు 1371 వ ఫసలీ శిస్తు డిమాండు అన్నారు 40 రు లకు యిచ్చారు స్టాంపు పెట్టారు తెల్ల కాగితంలో 2 డిమాండు నోటీసులు ఇచ్చారు రసీదులు సరైన స్థితిలోలేవు మ్రీం

కోర్టువారు ఇవ్వమని చెప్పిన పద్ధతిలో రసీదులు ఇవ్వడం లేదు ఆ పద్ధతిలో డిమాండు నోటీసు లివ్వడం లేదు లాండ్ రెవిన్యూ రికవరీ ఆక్టు ననుసరించి వున్న రూల్సు ననుసరించి జప్తు చేయడంలేదు జప్తు చేశామని, వెంటనే సేల్ నోటీసులు పంపించడం చేస్తున్నారు అంతేకాదు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారు చాల బాధ్యత గల మనిషి వారుకూడ ఒక లెటరు వ్రాశారు అందులో నెల్లూరు జిల్లాలో కూడ ఈవిధంగా అక్రమంగా, రూల్సుతో నిమిత్తం లేకుండా, అసలు ప్రభుత్వం వున్నదా లేదా అనే స్థితికూడ లేకుండా తమ ఇష్టం వచ్చినట్లుగా శిస్తులు వసూలు చేస్తున్నారు, రేచుకుక్కల్లా గ్రామాల మీద పడుతున్నారు, డిమాండు నోటీసు లివ్వడం లేదు, అదనపు శిస్తుకు, ముందున్న శిస్తుకు ప్రత్యేకంగా రసీదులు ఇవ్వడంలేదు అని కూడ వ్రాశారు నాదగ్గర మరికొన్ని రసీదులు వున్నాయి అవికూడ సరిగా లేవు. ఇవన్నీ శ్రీకాకుళం జిల్లానుంచి పంపబడ్డాయి టెక్కలి తాలూకా పొల్నాడ గ్రామం నుంచి అనకాపల్లి కాన్‌స్టిట్యుయన్సీనుంచి స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ కె రామునాయుడుగారు కూడ ఒక లెటరు వ్రాశారు అందులో కూడ డిమాండు నోటీసులు ఇవ్వడం లేదు రసీదులు సక్రమంగా ఇవ్వడం లేదు, యిష్టం వచ్చినట్లు బెదరించి ప్రజల దగ్గర నుంచి శిస్తు వసూలు చేస్తున్నారు అన్నారు వారు ఏవిధమైన రసీదులు ఇస్తున్నారో కూడ పంపించారు జప్తు చేయడంలో లాండ్ రెవిన్యూ రికవరీ ఆక్టు ప్రకారం వదలిపెట్టాలని వున్నదానిని కూడ వదలిపెట్టకుండా అన్నిటినీ కూడ జప్తు చేస్తున్నారు సుప్రీంకోర్టువారి డెసిషను వచ్చేలోగా ఏ విధంగానైనాసరే పన్నులన్నీ వసూలు చేయాలనే దీక్షతో ధృడ కంకణంతో ప్రభుత్వం తమ ఆఫీసరులను విచ్చలవిడిగా రైతుల మీదకు పంపి వసూలు చేయిస్తున్నది, అవిధంగా చేయకూడదని మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము ప్రభుత్వం అంటే ఇట్ మస్ట్ బి ది రూల్ ఆఫ్ లాస్ బట్ నాట్ ఆఫ్ మన్ అని ప్రభుత్వం పెట్టిన రూల్సు అండ్ రెగ్యూలేషన్సును కూడ కాదని శిస్తులు వసూలు చేసినట్లయితే తప్పని సరిగా దానివల్ల వచ్చే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది కాని మరొకరు కాదని మనవి చేస్తున్నాను పాస్‌బుక్స్ ఇచ్చామన్నారు, ఇది మంచిదే పాస్ బుక్స్‌లో ఎన్నో రకాల కాలమ్స్ వున్నాయి మన శిస్తు విధానం లోప భూయిష్టంగా, కాంప్లికేటెడ్‌గా వుంది కనుక ఇలాంటి పాస్‌బుక్స్ ఇవ్వవలసి వచ్చింది ఈ రెవిన్యూ విధానం పూర్తిగా రివైజు చేయాలని కోరుతున్నాను పన్నులు పే చేయడానికి, వసూలు చేయడానికి ఒక సింపుల్ మెథడ్ వుండాలి ఎప్పుడైనా ఫామిన్ వస్తే రెమిషను ఇవ్వాలి, రెమిషను ఇస్తే ఆ విధంగా డిమాండు నోటీసులు ఇవ్వడం లేదు, వారిదగ్గర వసూలు చేస్తున్నారు, మరల అడ్జస్టు చేస్తుంటారు రైతులకు ఏమీ రావడంలేదు 20—30 ఏండ్లలో ఒక్కొక్క సర్వే నెంబరుకు ఎంత శిస్తు చెల్లించారో చూచి దానిని ఏవరేజ్ చేసి ఫిక్సవ్ చేసినట్లయితే అది వసూలు చేయడానికి వీలుంటుంది ఎప్పుడైనా కరువు వచ్చేటట్లయితే వాయిదా వేసి రెండు మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో కలెక్టు చేయడానికి వీలుంటుంది జలాధారాలలో మూడు నెలల కంటె తక్కువగా నీటి పారుదల యిస్తున్న వాటి క్రింద పూర్తిగా శిస్తు రద్దు చేసి—ఒకే ఒక డిమాండు యివ్వడానికి వీలుంటుంది, అది ఫిక్సెడ్‌గా వుంటుంది తీరువా జాస్తి వుండవలసిన అవసరం వుండదు రైతులకు యింత కట్టాలి అని చెబితే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో నోటీసులు రాగానే వారు చెల్లించే పద్ధతిలో వీరుకూడ చెల్లించడానికి వీలుంటుంది శిస్తు వసూలు సింప్లిఫై అయిపోతుంది కాబట్టి రెవిన్యూ విధానంలో పూర్తిగా మార్పు తేవాలని కోరుతున్నాను జిల్లా పరిపాలనకు సంబంధించి ఆఫీసరులను ఎక్కువ చేశాము జిల్లా పరిపాలన పటిష్టం చేయడానికి అన్నారు పరిపాలనను పటిష్టం చేయాలంటే ఆఫీసరులను ఎక్కువ

చేయడమే తప్ప క్రిందవున్న ఉద్యోగస్థులను ఎక్కువ చేయడం అనేది లేకుండా వుంది ఇది చాలా లోప భూయిష్టంగా వుంది బ్రిటిష్‌వారి కాలంలో మా తాలూకా ఆఫీసులో ఎంతమంది గుమాస్తాలు వున్నారో ఈనాడు కూడ అంత మందే వున్నారు కలెక్టరేటులో కూడ అంతే తెలంగాణాలో కూడ నవాబుల కాలంలో కలెక్టరేటులో ఎంతమంది గుమాస్తాలు వున్నారో అంతమందే—ఒకటి రెండు మంది ఎక్కువ తప్ప ఎక్కువగా లేరు క్రిందివారు పని చేస్తేనే కదా పైన ఆఫీసరులు చేయడానికి వీలుంటుంది హెచ్చుమంది గుమాస్తాలను, టైపు రైటర్లను, టైపిస్టులను వేస్తే తప్ప లేకపోతే ఏమీ సాధ్యం కాదని చెబుతున్నాను జాయింటు పట్టాల విభజన విషయమై ప్రయత్నం చేస్తున్నామన్నారు ప్రత్యేకంగా స్టాఫును వేస్తామని కూడ అన్నారు అందుకు సంతోషపడాలి పట్టాలు యిచ్చే విషయంలో కలెక్టరుకు చెప్పాము వారే పట్టాలు యిస్తారు అంటే మాత్రం సాధ్యం కాదు 1961లో యిచ్చిన పట్టాలు ప్రత్యేకంగా స్టాఫ్ వేస్తేగాని సాధ్యం కాలేదు ఇప్పుడు ఇంకో అంత భూమి వుంది పట్టాలు యివ్వవ సిన అవసరం వుంది సుమారు 20 లక్షల ఎకరాల భూమికి పట్టాలు యివ్వవలసి వచ్చినప్పుడు ప్రత్యేకమైన స్టాఫు లేకుండా యివ్వగలరు అనుకుంటే లాభం లేదు పట్టాలివ్వడానికి ప్రత్యేక స్టాఫును వేయాలని మనవి చేస్తున్నాను బర్మా శరణార్థులు వున్నారు, వారికి భూములు యివ్వాలని రెవిన్యూ మంత్రి గారికి మనవి చేశాము రిప్రజెంటేషన్స్ కూడ చేశాము వారు అక్కడ భూములు, ఆస్తులు, పోగొట్టుకుని యిక్కడకు వచ్చేశారు బర్మా ప్రభుత్వం వారందరి సేవలు అందుకున్న తరువాత బర్మానుంచి వారిని నిర్దాక్షిణ్యంగా తరిమి వేశారు వారు అలో లక్ష్మణా అని మన దేశానికే వచ్చేశారు వారికి ప్రయారిటీ మీద భూములు యివ్వాలి రిక్షాలు తోలుకోడానికి లైసన్సులు యివ్వడం లేదు పోలీసు సూపరింటెండెంట్లు, వారిని ఖాతరు చేయడం లేదు రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారా చేయడానికి వీలున్న సౌకర్యాలు చేయడమే కాక, పోలీసు డిపార్టుమెంటు వారికి చెప్పి రిక్షాలకు లైసన్సులు యిచ్చేటట్లు చేస్తే మంచిది వారికి స్కాలర్‌షిప్స్ యివ్వడంలో కూడ ప్రత్యేకమైన ప్రాధాన్యత యివ్వాలని వుంది కాని యివ్వబడటం లేదు కాబట్టి ఈ విషయంలో కూడ ఎంక్వయిరీ చేయాలని మనవి చేస్తున్నాను

తెలంగాణాలో సర్వే సెటిల్మెంటు జరుగుతోంది ఆంధ్రలో ఇది జరిగినపుడు ఏ విధంగా సర్వే స్టాఫు వే రూపాయలు లంచాలు తీసుకున్నారో, ఒకరి మీద ఉన్న పట్టాలు మరొకరికి వ్రాసారో చూస్తుంటే భయం వేస్తుంది తెలంగాణా జిల్లాల్లో కొంతమంది గ్రామస్థులు మాకు చెప్పినది చూస్తుంటే location చేయడంలోనే ఒకరికి ఉండేది మరొకరికి వ్రాస్తున్నారు తెలంగాణా జిల్లాలలో సామాన్య ప్రజలు చదువు లేనివారు కాబట్టి location చేసేటప్పుడు వారిని ప్రత్యేకంగా పిలిపించి సక్రమంగా చేస్తేనే—పై ఆఫీసర్లు కొంత మంది random sampling ప్రకారం enquire చేసి location సరిగా ఉంది, లేదనేది lower stage లోనే చూస్తే సర్వే సెటిల్మెంటు చిక్కులు చాలా వరకు తప్పిపోతాయి కాబట్టి లొకేషన్ స్టేజిలోనే చాలా జాగ్రత్తలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు అనేది అసలు ఎందుకు ఉన్నదో మాకు తెలియడం లేదు ఇంతకుముందు రూపాయి, రెండు రూపాయలు peons అడిగి తీసుకునే వారు సబ్ రిజిస్ట్రారుగా ఉండేవారే పది రూపాయల నోటు తనకు ఇస్తే తప్ప రిజిష్టర్ చేయని పరిస్థితి వచ్చింది బాహాటంగా లంచాలు అడిగే పరిస్థితి వచ్చింది దీనిని నివారించాలని కోరుతున్నాను కో ఆపరేటివ్ సొసైటీలు ఏవైనా రిజిష్టర్ చేయించాలను

కున్నప్పుడు 20,30 పత్రాలు తీసుకు వెళ్ళి రిజిస్టర్ చేయవలసిఉంటుంది. అందాకు రిజిస్ట్రార్లు సమ్మతించడం లేదు. వ్యక్తులయితే డబ్బు వస్తుంది. సహకార సంఘాలయితే డబ్బు రాదు కాబట్టి ఖాతరు చెయడం లేదు, రెండు మూడు దినాలు వచ్చి ఉండవలసి వస్తోంది. అందుకు ఖర్చు పెట్టడానికి వారికి వీలు కాదు. మరల లోన్సు ఇచ్చేవారివద్ద వసూలు చేసుకుని ఖర్చు చేయవలసి వస్తుంది. కాబట్టి దీనిని విచారించాలి.

Specific instructions should be issued to the Sub-Registrars and all Registration Officers so as to give priority to the co-operative societies in registering deeds.

శ్రీ బి. శ్రీరామమూర్తి—అధ్యక్షా, ఈ సంవత్సరం కని విని ఎరుగనంత ఘోరమైన కరువు పరిస్థితి దాపురించింది. ఈ పరిస్థితికి తట్టుకోవాలని కరువు పరిస్థితిలో ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వం తీవ్రమైన కృషిచేయాలని ప్రతి ఒక్కరు చెబుతున్న మాట నిజమే. ఈ సందర్భంలో ప్రభుత్వం చేసే పని గురించి కొంతవరకు ఆలోచన చేయవలసి ఉంటుంది. కనీసం ప్రముఖంగా ఎంతవరకు నష్టం వాటిల్లింది, ఎంత వరకు తీవ్రమైన పరిస్థితి ఏర్పడింది అనేటటువంటి అంచనాలు అయినా మాకు ఇచ్చిన రిపోర్టులో చెప్పబడి ఉండలేదు. ఆ జిల్లాలో లేక రాష్ట్రం మొత్తం మీద ఎంత భూభాగంలో transplantation కాలేదు, ఊడ్పులు జరిగిన చోట ఎంత పంట పూర్తిగా పోయింది, కొంతమేరకు మాత్రమే పోయింది. ఈ రకమైన అంచనాలు అయినా శాసన సభ ముందు పెట్టడం కనీస ధర్మం. రెండు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్సు జరిగిందని ఇందులో పేర్కొన్నారు. కనీసమైన సమాచారం కూడా మాకు అందజేయక పోవడం ధర్మం కాదని మనవి చేస్తున్నాను. Adviser to the Planning Commission, యార్డీ ఇక్కడ ఏర్పడిన తీవ్ర పరిస్థితిని పరిశీలిస్తున్నట్లు ఇందులో పేర్కొన్నారు. ప్రత్యేకించి వారంతట వారుగా సంచారం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సమాచారం అందజేయని కారణంగా సంచారం చేస్తున్నారా, లేక కారణం ఏదైనా ఉందా? పైన కేంద్రం నుంచి సహాయం ఏదైనా లభిస్తుందని ఊహించడం సహజం. అటువంటి ప్రయత్నం ఏదైనా జరిగిందా? ఎందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా పూనుకున్నది—దానిపై మాకు అందజేసిన నివేదికలో వారు చూపిస్తున్న దృక్పథం ఏమిటో సహజంగా తెలుసుకోవాలని నాకు ఉంది. మన దేశంలో కరువు పరిస్థితి ఏర్పడితే అమెరికా దేశం నుంచి సహాయం వస్తున్నప్పటికి మన దేశంలో అన్నపూర్ణ అని పేరు గాంచిన మన రాష్ట్రంపై రాష్ట్రాలకు ఆహారం పంపవలసిన పరిస్థితి దాపురించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సహాయం ఏమిటి అని తెలుసు కోవలసిన అవసరం ఉంది. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుంచిహెచ్చు మొత్తం సహాయం వచ్చేటట్లు చూడాలి. ఇందులో కరువు నివారణ పథకాల క్రింద కొన్ని కోట్లు కేటాయించడం జరిగింది. దానివల్ల ఎంతమందికి వృత్తి దొరుకుతుందనేది నేను ఆలోచిస్తున్నాను. మా జిల్లాకు కేటాయించిన డబ్బును బట్టి చూస్తే సుమారు 20 వేల మందికి మాత్రమే ఉద్యోగం దొరుకుతుంది. మా జిల్లాలో జరిగిన నష్టాన్ని వారు వేసిన అంచనాలున్నాయి. నాలుగు అణాల పంటకంటె తక్కువ ఉన్న భూములు 30% ఉన్నాయి. నాలుగు అణాలు నుంచి ఆరు అణాలు మధ్య పండిన భూములు 23% ఉన్నాయి. మొత్తం 61% పంట పూర్తిగా దెబ్బ తిన్న పరిస్థితి ఉన్నప్పుడు 1961 Census ప్రకారం జిల్లాలో 22 లక్షలు జనాభా ఉన్నపుడు 20 వేల మందికి ఉపాధి కల్పించే పథకం వేస్తే ఏ రకంగా బ్రతకాలి? పంటలు పోయాయి. గంజో కడుగో

త్రాగడానికి లేకుండా పంటలు తుడుచు పెట్టుకు పోయాయి ప్రభుత్వం కరువు పనులను తక్షణం ప్రారంభించాలని కొద్దో గొప్పో చేస్తే చాలదని గట్టిగా చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది Famine Code చాలా కాలంగా ఉంటున్నది దానిని సవరించాలని క్రొత్త మార్పులు తేవాలని ప్రభుత్వం యోచన చేస్తోందని సమాధానంలో వింటున్నాము Famine Code ను ఎందుకు సంస్కరించ లేదు, ఎందుకు సవరించడం లేదు ? కరువు పరిస్థితులు ఏర్పడినపుడు కరువు ఉంది అని గుర్తించడానికి కావలసిన చర్య తీసుకోకపోతే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను మరొక ముఖ్యమైన విషయం-రిమిషన్ను అందజేయవలసిన అవసరం ఉంది ఏ రకంగా ప్రభుత్వ ఉత్తరువులు అమలు జరుగుతున్నాయో చూడవలసి ఉంది నాకు తెలిసినంత వరకు, విశాఖ జిల్లా అంతా రిమిషన్‌పై ఇచ్చిన ఉత్తరువులు పూర్తిగా అమలు చేయబడలేదు అని మనవి చేస్తున్నాను శిస్తులు వసూలు చేయడం జరుగు తోంది లోన్సు వసూలు చేయడం జరుగుతోంది పంటలు పోయినా అనేక సంఘటనలు వింటున్నాము నిజమో కాదో దర్యాప్తు చేయించ వలసి ఉంది ప్రభుత్వం ఉత్తరువులు ఇవ్వకపోతే అది వేరు ఇచ్చిన ఉత్తరువులను కూడా అమలు జరుపక పోతే అది దారుణమైన విషయం ప్రభుత్వ ఉత్తరువులు అన్న తరువాత తక్షణమే తప్పకుండా అమలు జరపాలని మనవి చేస్తున్నాను రిమిషన్ ఇవ్వాలంటే ఏ రకంగా ఇస్తారు ? రిమిషన్ account డిసెంబరు నాటికే తయారు కావాలి ఫిబ్రవరి వరకు రిమిషన్ account తయారు కాలేదంటే ఎవరు బాధ్యులు? ఏ ఏ గ్రామాలకు రిమిషన్ వర్తిస్తుందనేది స్పష్టంగా తేలలేదు రిమిషన్ లెక్కలు తయారు కాకుండా రిమిషన్ ఇవ్వబడింది అనుకుంటే హాస్యాస్పదం అవుతుంది అమలు జరుగ లేదని మాత్రమే ఈ సందర్భంలో మనవి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను Land revenue pass books ప్రత్యేకించి ఇస్తున్నామని మంత్రిగారు చెప్పిన మాట సంతోషకరమైన విషయం ఇది చాలా అవసరమని అనేక మంది అను కుంటున్నారు అందరూ గాఢంగా వాంచిస్తున్న విషయం దీని గురించి ప్రభుత్వం నిర్ణయం తీసు కుందని విన్నపుడు ఆనందం కలిగింది కాని యిది ఏ రకంగా సాధ్యం అవుతుంది? జాయింటు పట్టాలు డివిజన్ కావాలి ఒకే పట్టా క్రింద 15 మందికి ఉన్నప్పుడు ఏ పట్టాలో ఎవరికి ఏ మాత్రం భూమి ఉందో నిర్దేశించి చెప్పడానికి వీలు లేనప్పుడు పాసు బుక్కులో ఏ రకంగా వ్రాయాలి ? ఒకే పట్టాలో పది మంది పేర్లు వ్రాయాలా ? జాయింటు పట్టాల విభజన గురించి చర్య తీసుకోవాలని చట్టం చేయడం జరిగింది అది ఏ దశలో ఉంది ? దాని గురించి చర్య తీసుకో బోతున్నామని మాత్రమే వారు అంటున్న విషయం The Government made a token provision of Rs 100 in the Budget for 1965-66 టోకెన్ గ్రాంటు 1965–66 లో యిచ్చారు జాయింటు పట్టా విభజనకు ఈ సంవత్సరం బాగా పరిశీలన చేయలేదు చేసి ఉంటే వ్రాసి ఉండాల్సినదే. ఎందుకు త్వరిత గతిని చర్య తీసుకో కూడదు ? రెండు మాసాలలో, మూడు మాసాలలో ఏదో ఒక లెక్క వేయండి Target date వేయండి. సంవత్సరం నుండి ఇంతకాలం లోగా పట్టాలు divide కావాలని దీక్ష వహిస్తే తప్ప పాసుబుక్కుల వల్ల ప్రయోజనం కలగదని ఈ సందర్భంలో మనవి చేయడానికి ప్రయత్నిస్తున్నాను Land reforms గురించి ఒక మాట మనవి చేయాలి దాని గురించి చేసినటువంటి భాగానికి నేను ప్రశంసించక తప్పదు చేయకుండా ఉండి పోయిన భాగాన్ని స్పృశించక తప్పదు ఉదాహరణకు టెనెన్సీ లెజిస్లేషనుంది టెనెన్సీ రిఫారం కావాలని ఏనాటి నుంచో కలలు కంటున్న పరిస్థితి కాంగ్రెసు పార్టీ ఆదర్శము చూసుకున్నప్పటికీ కౌలుదార్ల హక్కు రక్షించి లేని హక్కు సమకూర్చి వెల్ఫేరు స్టేటు నిర్మాణం ఆదర్శానికే అనుగుణ్యంగా చర్య తీసుకోవలసిన

అవసరముంది అని ప్రకటించడం జరిగింది దీని గురించి వేసిన కమిటీ ఎక్కడుంది ? ఈ నాడు cold storage లో ఎందుకు ఉంచబడినది ? ఇది న్యాయమైన విధానం కాదు ఈ బిల్లు యిప్పుడు గాకపోతే ఎలక్షను రోగా రానేరాదని దాని అర్థం ఇది రానేరాదనే పరిస్థితి ఉంటే ఇది ధర్మంగా ఉంటుందా ? మనం యిచ్చిన మాట ఏమిటి ? హామీ ఏమిటి ? టెనెన్సీ రిఫారమ్సు భూస్థాపితం అయే పరిస్థితి ఉంటే ఒక మారు చెప్పిన తరువాత వెనక్కు పోతే అది ధర్మమైన పని కాదని మనవి చేస్తూ సత్వరమైన చర్యలు తీసుకుని ఈ శాసనసభ కాలం పూర్తి కాక ముందే తీసుకు రావలసిన అవసరముందని మనవి చేస్తున్నాను అంతకుమించి లోతుగా వెళ్ల దలచుకోలేదు చట్టం తీసుకురాకముందు కనీసం చేయవలసిన పని ఉంది Land Commission ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి ఎవరి దగ్గర ఏ మాత్రం భూమి ఉంది, ఏ మాత్రం టెనెన్సీకి యివ్వబడిన దని నిర్ణయం చేయాలి చట్టం వచ్చిన నాడు, దానిని అమలు చేసే నాడు యివ్వాళ ఉన్న పరిస్థితి రైతాంగానికి కావలసిన రక్షణ చేకూరడానికి అవకాశం చేకూరు తుంది అందుచేత తక్షణమే Land Commission వేయవలసిన అవసరం ఉందని మాత్రం మనవి చేస్తున్నాను Land Ceiling Bill ను గురించి 58 వేల ఎకరాలు మిగిలింది అదనంగా దొరికిందని చెప్పారు అయితే యిప్పటివరకు ఎవరికీ ఆ భూమి అందజేసినట్లు లేదు Further action for taking over the excess land is being taken అన్నారు 1961 సంవత్సరంలో చట్టం చేస్తే మనం అనుకున్నది మిగలక పోతే ఉన్నది కూడా మనం యింకా పుచ్చు కోకపోతే ఆ జాప్యాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి అదయినా సాధ్యమైనంత త్వరలో అందవేసే పరిస్థితి తీసుకోవాలని మనవి చేస్తున్నాను ఇది అయిన తరువాత బంజరు భూముల సమస్యకు సంబంధించి ఒక మాట మనవి చేస్తున్నాను దేశంలో కరువు పరిస్థితి ఉన్నది భూమి ఖాళీగా ఉంది వ్యవసాయానికి యోగ్యమైన భూభాగం ఎంతయినా సెంటు గాని కుంట గాని వేయి గాని లక్ష గాని ఎకరాలు ఖాళీగా పడి ఉండడానికి వీలులేదు ఖాళీగా ఉంచిన మనిషి ఎవరయినప్పటికీ జాతికి అపచారం చేసిన పరిస్థితి చెప్పవచ్చు కలక్టరుకు ఉత్తరవు జారీ చేశామని చెప్పవచ్చు కలక్టరు ఊరుకుంటే మనం ఏమి చేస్తున్నాము? అది కూడా ఆలోచన చేయవలసిన అవసరముంది కొందరిని నిందించడానికి చెప్పిన మాట కాదు ఈ ఆందోళన ఆతృత నాకు మాత్రమే ఉంది, ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు లేదని కాదు ఖాళీగా ఉన్న బంజరు భూములు పేద రైతాంగానికి చెందవలసిన అవసరముంది దానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరముందని మాత్రం మనవి చేస్తున్నాను గ్రామోద్యోగుల గురించి కొంచెం మనవి చేసి శలవు తీసుకుంటున్నాను గ్రామోద్యోగులకు సంబంధించి ఒక మాట మనవి చేయాలి వారికి సంబంధించిన సమస్యలను ఎప్పుడు ప్రభుత్వం ముందు పెట్టినప్పటికీ, ఎప్పుడు మంత్రిగారి ముందుంచినప్పటికీ అనుగుణ్యమైన చర్య తీసుకుంటున్నందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను సందేహం లేదు పరిష్కారం కానటువంటి సమస్యలు అనేకం ఉండిపోయాయి అవన్నీ అలా ఉంచి కనీసం ఒకమాట చూచుకుందాం లెవీ వేయాలి అన్నప్పుడు, ధాన్యం వసూలు చేయాలన్నప్పుడు accounts తయారు చేస్తే అదనంగా అలవెన్సు ఇస్తామన్నారు లెవీ పోయిన మాట నిజం లెక్కలు తయారు చేసినమాట కూడా నిజమే అలవెన్సు ఇస్తాం అన్నప్పుడు ఈరకంగా ఊరుకుంటే ఏమి న్యాయం అవుతుంది? అలవెన్సు ఇస్తామని వ్రాయించినప్పుడు ఆ కమిట్‌మెంటు ప్రకారం అలవెన్సు ఇవ్వడం ధర్మమని ఈ సందర్భంలో మనవి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను ఇంకొక చిన్న విషయం

విలేజి ఆఫీసర్లను ఏ ఒక్కరిని ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేసేటప్పటికి వారి తరపున representation చేసుకోవడానికి ఆ association లో ఉన్న పరిమిత అవకాశం కల్పించాలని కోరుతున్నాము అది pending గా ఉండిపోయింది అది ఈనాటి వరకు జరగడం లేదు గ్రామోద్యోగుల తరఫున ఒక ప్రతినిధి represent చెయ్యడానికి కావలసిన అవకాశం కల్పించాలని కోరుతున్నాను ఎవరైనా టెంపరరీ ఉద్యోగిని పదవీ కాలం కాకపూర్వం టెంపరరి అరేంజిమెంటు అంటూ సగము కాలములో బర్తరఫ్ చేసిన సంఘటన ఉందని పెద్దల దృష్టికి తెస్తే విచారించి అటువంటి చర్య బాగులేదని నివారించి కావలసిన చర్య తీసుకున్నందుకు చాలా సంతోషం అందుచేత ఇటువంటివి శాశ్వతంగా అరికట్టాలంటే ఈ రకంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి ఆర్డర్సు జారీచేస్తున్న ఉద్యోగస్థులమీద గట్టి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి ఆఖరు ఒక మాట మనవి చేస్తున్నాను గ్రామోద్యోగులు కేవలం కరణం లెక్కలు తయారు చేస్తారు మునసబు రివిన్యూ వసూలు చేస్తాడు ఆ రకమైన పని సనాతనంగా చేస్తున్నారు ఇక్కడితే సరిపోదు గ్రామోద్యోగులున్న పలుకుబడిని, ప్రజలతో వారికున్న పలుకుబడిని దేశం అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రణాళికలలో, పథకాలలో కార్యక్రమాలలో ప్రవేశించడానికి మార్గం కల్పించాలని కోరుతున్నాను వారికి అధికారం ఇవ్వమని అడగడం లేదు వారికి పూచీ పెట్టండి అంటున్నాను Village Development Officer అని పేరు పెట్టండి కేవలం ఎన్నాళ్లు పనులు చేసి అధికారం చలాయించే ఎన్నో ఉన్నాయి పోలీసు డిపార్టుమెంటులో, డిపెన్సు డిపార్టుమెంటులో ఉండవచ్చు కాని ఈ ఏ డిపార్టుమెంటులోను ఉండవలసిన పనిలేదు ప్రణాళికా యుగంలో సముచితమైన, అర్హమైన పాత్ర నిర్వహించడానికి గ్రామోద్యోగులకు అవకాశం కల్పించాలని, అదనంగా బాధ్యతలు అర్థిక వనరులు చేకూర్చాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి ధర్మభిక్షం (నల్గొండ) —అధ్యక్షా, ఈ పద్దులో ఎక్సయిజు శాఖకు సంబంధించిన శాఖకు సంబంధించిన భాగాన్ని బుద్ధిపూర్వకంగానే మినహాయించడం జరిగింది దీని ఫలితంగా ఎక్కువ మంది సభ్యులు ఈ subject మీద మాట్లాడడానికి అవకాశం చిక్కలేదు అందువల్ల నాకు ఎక్కువ అవకాశం ఇవ్వడానికి ఆలోచిస్తారని మనవి చేస్తున్నాను

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —15 నిమిషాలు ఇచ్చాను

శ్రీ బి ధర్మభిక్షం —సరిపోదు అరగంట కాకపోతే కనీసం 20 నిమిషాలైనా ఇవ్వండి అధ్యక్షా, ఎక్సయిజు పద్దుకి సంబంధించిన విషయాలలోకి పోతే రివిన్యూశాఖతో పాటు చాల బలమైన పద్దుగా మన రాష్ట్రానికి వస్తుంది ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ప్రభుత్వం దీని విషయంలో ఒక మంచి చట్టం తీసుకు వచ్చి పాత చట్టంలో ఉన్న లోపాలను సవరించడానికి ప్రయత్నం చేస్తుందా అంటే యింతవరకు ఆ ప్రయత్నం చేసినట్లు కనిపించలేదు అప్పారావుగారు ఏమైనా ప్రయత్నం చేస్తారని అనుకుంటే పెద్ద interest ఉన్న subject గా కనిపించడం లేదు దానివల్ల ఎన్నడూ సరియైన సమాధానం చెప్పినట్లు కనిపించడం లేదు ప్రధానంగా రివిన్యూ మినిస్టరుగారు ఆలోచిస్తున్నారు కాబట్టి దీనిని ఒక ఆదాయము సంపాదించుటతో పాటు tappers కు, రైతులకు ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆదాయమునకు నష్టం కాకుండా socialistic pattern of society లో యిమిడేటట్లు పొందుపరిస్తే బాగుంటుందని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను 1957–58 నుండి Tappers' Co-operative Societies కి ముహూర్తం పెట్టడం

కళా వెంకటరావుగారి కాలంలో, ఇప్పటికీ 1966 వ సంవత్సరంలో ఉన్నాము కో ఆపరేటివు సొసైటీల నడక ఎట్లా ఉంది అంటే చెబుతాను ప్రభుత్వానికి ఒక రకమైన బాధాకరంగా ఉంటుంది అధ్యక్షా ఎందుకంటే 5 వేల కు పైగా సెందీషాప్సులో 9 సంవత్సరాల తరువాత 1,400 వరకు కో ఆపరేటివు సెక్టారులో ఇవ్వడం జరిగింది ఇంకా నాలుగువేలవరకు షాప్సు auction లోనే ఉన్నాయి ఈ రకంగా ఆలోచిస్తే ఇప్పటి 9 సంవత్సరాలలో వేయి దుకాణాలు కో ఆపరేటివు సొసైటీలకు ఇచ్చిన పరిస్థితులలో 4 వేల దుకాణాలకు 9×4=36 సంవత్సరాలు కావలసి వస్తుంది ఏమో, కో ఆపరేటివు సొసైటీల ఎడల పవతి తల్లి ప్రేమను ప్రభుత్వం చూపుతున్నదని రుజువు అవుతోంది ఏదో చెబుతూ పోతూ వుంటారు మనము ఏదో పోగుస్తూ వుంటాము అంతే గనుక కో ఆపరేటివ్ సొసైటీలకి రావాలనే ఉద్దేశం ఎంతవరకు వుందని అంటె నాకు చాల అనుమానం వ్యక్తమవుతోంది Auction పద్ధతి వల్ల, auction లో తీసుకున్న వాళ్లకు నెంబరింగు వేసే పద్ధతి వల్ల హక్కుదారులకాని పెద్దలు కొన్ని పద్దతులు ఉండడం వల్ల ఈ చట్టాన్ని అమలు జరపడానికి ఏమాత్రము అవకాశము లేకుండా లంచాలకు ఎక్కువ అవకాశం ఉన్న పరిస్థితి ఏర్పడి వున్నది Auction పద్ధతి పెట్టి వీరు ఎక్కువ డబ్బు సంపాదిస్తున్నారా అంటె 1,433 సహకార సంఘాలకు యిస్తే 1965-66 లో ఒక కోటి 7 లక్షలు ఆదాయము వచ్చినది అట్లాగే 4,345 సెందీ షాపులకు వచ్చిన ఆదాయము 4 కోట్ల 90 లక్షలు దీనిని ఒక్కసారి కో ఆపరేటివ్ సెక్టారు లోకి మార్చడములో ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది వున్నదో నాకు అర్థము కావడము లేదు పైగా ఈ పద్ధతి అవలంబించని కారణముగా ప్రభుత్వానికి నష్టము లంచాలను తీసుకోడానికి వీలు కల్పించినవారు అవుతారు

అబ్కారీ వ్యవహారములో నల్గొండ జిల్లాలో 1 లక్ష 80 వేల రూపాయలు జిల్లా లెవెల్ నుంచి తాలూకా లెవెల్ వరకు లంచాల రూపముగా చెల్లించ వలసి వస్తుంది కో ఆపరేటివ్ డిపార్టు మెంటు అని రెండవది పెట్టారు దానికి నల్గొండ జిల్లాలో సంవత్సరానికి ఒక లక్ష రూపాయలకుపైగా లంచాల క్రింద చెల్లించవలసి వుంటుంది ఈ రకముగా 3 లక్షల రూపాయల వరకు కో ఆపరేటివ్ ఎక్సైజు డిపార్టుమెంట్సులో మామూళ్ల పేరుతో ప్రభుత్వము చట్టము చేసినా, చేయకున్నా రూల్సులో వున్న పద్ధతి ప్రకారము ఆఫీసులో కూర్చుని అమలు జరుపుతున్నారు

ఫారిన్ సారాయి కొరకు లైసెన్సు సిస్టమ్ introduce చేశారు ఎవరిని బాగుచేయాలని introduce చేశారో అర్థము కావడము లేదు Auction లో ఆదాయము ప్రభుత్వానికి రానివ్వకుండా ఈ లైసెన్సు సిస్టమ్‌ని పెట్టారు పెందీఎన్ అనే పేరుతో declare చేసి ప్రతి సంవత్సరము ఇంత సెందీబన్ నుంచి వసూలు కావాలని అనుకొంటే నెంబరింగ్ చేయవలసిన అవసరము లేదు ఎన్ని చెట్లు వున్నవి అని చూడవలసిన అవసరము గాని, reservation అనే సమస్య వుండదు కో ఆపరేటివ్ డిపార్టుమెంటుకి పూర్తిగా కలెక్షను బాధ్యత వదిలిపెడితే large scale societies, ఇతర సొసైటీలు ఎట్లా అయితే డబ్బును collect చేసుకొంటున్నవో అట్లాగే ఈ సొసైటీలు డబ్బు వసూలు చేసుకొనే అవకాశాలుంటాయి ఇతర డిపార్టుమెంట్సుకు లంచాలు ఇచ్చి ఆదాయము చేకూర్చే పద్ధతి నుంచి విముక్తి పొందే అవకాశాలుంటాయి అటువంటి ఆలోచనకు పూనుకొంటున్నట్లు కన్పించడము లేదు

సొసైటీ పేరుమీద $6\frac{1}{4}\%$ interest వసూలు చేస్తున్నాము అన్నారు ఆందోళన చేసినదాని ఫలితముగా 3% కి వచ్చినది 3% interest ఏ చట్టము ప్రకారము వసూలు చేస్తున్నారు? ప్రభుత్వము ఏదైన పెట్టుబడిపెట్టి interest వసూలు చేస్తున్నారా అంటే కాదు ఆదాయము రావడము లేదు కాబట్టి auction లో పెరుగుతోంది కాబట్టి ఈ రకముగా interest పెడుతున్నాము దానిని తీసుకొంటున్నాము అని అంటున్నారు దీనికి principle లేదు, ఏమీలేదు మొగలాయి దర్బారులో పర్మానా జారీ చేసినట్లుగా ప్రజాస్వామిక ప్రభుత్వములో కూడ 3% interest వసూలు చేస్తున్నారు, అంటే దీనికి సమాధానము ఇంత కాలముగా చెప్పడము లేదు ఈ interest వుండవలసిన అవసరము లేదు తీసివేయాలని మనవి చేస్తున్నాను

టేక్‌చంద్ కమిటీ రికమెండేషన్సు వారి రిపోర్టులో చెప్పారు త్రాగుడు తగ్గించాలని అందరూ కోరుతున్నారు దానితో పాటు alternative jobs చూపించాలనేది ఈచట్టము ద్వారా త్రాగుడు తక్కువ చేయలేక పోతున్నారు, కాబట్టి కొన్ని పద్ధతుల ద్వారా ఇది తక్కువ అయ్యేటట్లుగా చూడాలని అన్నారు అటువంటప్పుడు పోటీ దేనికి? Auction system తీసివేసి licence system పెట్టాలని టేక్‌చంద్ కమిటీవారు రికమెండు చేశారు ఈ licence system పెట్టడమువల్ల దీని ప్రమేయము తగ్గుతోంది దీన్ని అంగీకరించాలని అన్నారు Free sale of toddy చేయాలని అన్నారు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేయవలసిన అవసరం లేదు Auction లో విపరీతముగా పెంచడము ద్వారా దీని ప్రభావము ఎవరిపైన పడుతుంది అనేది మన ప్రభుత్వము ఆలోచిస్తున్నదా? గ్రామాలలో అగ్రికల్చర్ లేబరు, బస్తీలలో కష్టము చేసేవారు తిండి దొరకక ఈ పానీయాలు ఉపయోగిస్తూ వుంటారు Auction లో పెంచిన దాని ప్రభావము వల్ల ఎక్కువ డబ్బు పెట్టినందువల్ల ఇతర ఖర్చులకు డబ్బులేకుండా ఇబ్బంది పడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది Auction పెట్టకుండా licence system తో ఇప్పడున్నవి maintain చేసినా అభ్యంతరం లేదు కాని చట్టములో వున్న defects కారణముగా అదనముగా ప్రభుత్వానికి చెల్లించవలసిన డబ్బుకు సమానముగా అంచాల పేరు మీద పోతున్నది అలా ఉండరాదని declare చేయండి దాని ప్రకారము ప్రతిసంవత్సరము వసూలు చేయడానికి ఏమి ఇబ్బంది వుందో నాకు అర్థము కావడం లేదు

వరంగల్లులో వనాలు వుండేవి ఆ చెట్లు అన్నింటిని కొట్టివేస్తున్నారు దాని వల్ల ప్రభుత్వానికి నష్టము కలుగుతోంది రైతుకు నష్టము కలుగుతోంది రైతుకు కావలసిన నార, కమ్మవాటికి ఇబ్బంది ఏర్పడుతున్నది చెట్లను నరకకుండా restriction పెట్టాలని చెప్పడము జరిగింది సెమినార్సులో ఈ విషయము ప్రస్తావించడము జరిగింది కొండా లక్ష్మణ బాపూజీ గారు మంత్రిగా వున్నప్పుడు అంగీకరించారు దీనిని అమలులో పెడతామని అన్నారు చట్ట రూపములో అమెండుమెంటు తీసుకుని వస్తాము అన్నారు అది జరగని కారణముగా ప్రభుత్వ భూములలోవున్న చెట్లను కొట్టివేస్తున్నారు దీనివల్ల మన ఆదాయము దెబ్బతింటున్నది

ఆదేరకముగా reservation పద్ధతి పెట్టారు రైతులకు స్వేచ్ఛ వుండాలి ఈ చెట్లను Excise Department కి ఇవ్వాలా లేదా అనే స్వేచ్ఛ వుండలనే principle

దృష్ట్యా reservation system పెట్టాము అన్నారు ఒక సంవత్సరము reservation మరొక సంవత్సరము ఆ reservation cancellation ఇలా ఒక సంవత్సరం రిజర్వేషను ఒక సంవత్సరం కాన్సిలేషను వారిష్టం వచ్చినట్లు చేస్తున్నారంటే వారి ఉద్దేశం ఏమిటి ? కొంతమంది భూస్వాములు గ్రామంలో వున్న చెట్లనన్ని రిజర్వ్ చేసుకొని గ్రామంలో వున్న టాపర్స్ లొంగితే తప్ప ఎక్సైజుకు సంబంధించిన కంట్రాక్టువారికి ఇస్తే తప్ప వచ్చిన లాభాలు వారికి పంచిపెస్తే తప్ప వారు ఒప్పుకోవటంలేదు రిజర్వేషన్ సిస్టమ్‌నువారు ఒయుధంగా ఉపయోగించుకొని ఈవిధంగా చేస్తున్నారు వరంగల్ రేంజ్—నల్గొండ, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్లులలో 19000 చెట్లు రిజర్వ్ చేయబడ్డాయి రైతులకు వచ్చే హక్కు మాలిఖానా ప్రభుత్వానికి వచ్చే rent కలిపి 1 లక్షా 78వేల రూపాయలు ఇద్దరికీ నష్టం కల్గింది ఒక్కరేంజ్ లోనే ఇంత నష్టం కల్గింది దీని ఉద్దేశం కేవలం టేపర్సును లొంగదీయటమే ప్రభుత్వంచెట్లు మిగాయించటం చెట్లు తక్కువైనా, ఎక్కువైనా మాకు సంబంధంలేదు, అని పాట పెద్ద ఎత్తునవే మొదలు పెడతారు అందువల్ల చెట్లు దొరక్కుండా పోతున్నాయి రైతులకు ఇబ్బంది కలుగుతున్నది అందువల్ల రిజర్వేషన్ పద్ధతి తీసేసి వారికి హక్కుమాలిఖానా దక్కేటట్లు చూడాలి హక్కు మాలిఖానా దొరికే పద్ధతి చూస్తే రిజర్వేషన్ పద్ధతే వుండదు కనుక అందుకు అవసరమైన rules చేయాలని కోరుతున్నాను రైతులకు హక్కుమాలిఖాన చెల్లించే విషయం గురించి మినిస్టరుగారు రెవెన్యూ నోటులో ఇచ్చారు తొందరగానే ఆ సంవత్సరంలోనే ఇచ్చేటట్లుగా orders pass చేశామని చెప్పారు కాని అవి implement కావటంలేదు డబ్బు చెల్లించే విధానంలోనే లోపం వుంది ఆ కంట్రాక్టర్లే రైతుకు డబ్బు ఇచ్చే పూచి తీసికొంటే బాగుంటుంది ఆ డబ్బు వారికి ఇచ్చినట్లుగా రసీదులు దాఖలు చేస్తే వారి నుండి ఏ పేచీ లేకపోతే ప్రభుత్వానికి అభ్యంతరం వుండకూడదు ఈ విధంగా సవరణ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను ఇక బకాయిల విషయం వుంది ఎరియర్స్ ఏ సంవత్సరంలో చూసినా మూడు కోట్లకు తక్కువ వుండటం లేదు ప్రతి సంవత్సరం ఆ మూడు కోట్ల బ్యాలెన్స్ అట్లాగే వుంటున్నది విలేజ్ సొసైటీలలో ఇండివిడ్యువల్స్ బకాయిలు వున్నాయా, ఇండివిడ్యువల్స్ కంట్రాక్టర్లు వున్నారా అంటే కాదు లక్షాధికారులు, పెద్ద పెద్ద కంట్రాక్టర్లే బకాయి వున్నట్లు ఇతరుల పేరుతో కంట్రాక్టులు తీసికొని చిక్కులు కల్గిస్తున్నట్లు తెలుస్తున్నది అయిదు వేలకుపైగా బకాయి వున్నవారు 1039 మంది వున్నారని చెబుతున్నారు ఒక లక్షకుపైగా బకాయి వున్నవారు 35 మంది వున్నారు ఇదంతా కలిపితే మొత్తం 1–1–1966కు మూడు కోట్ల 99 లక్షలు బకాయిలు వున్నాయని చెప్పారు వరంగల్ టాపర్ సొసైటీ వారు మూడు లక్షలు బకాయి చెల్లించాలి మంత్రిగారు శ్రద్ధ తీసికోవటం లేదు వారు ఇంతవరకు చెల్లించ లేదు వారికి ఆస్తి లేదంటున్నారు నావి జప్తు చేయటానికి ప్రభుత్వానికి దమ్ములు లేవు కరీంనగర్ సొసైటీ అయితేనేమి, మహబూబ్‌నగర్ సొసైటీ అయితేనేమి 3, 4 లక్షలు బకాయిలు వున్నారు వాటిని వసూలు చేసి ప్రభుత్వ ఆదాయం పెంచుకొనే విధానం ఆలోచించాలి అయినా బకాయిలు విషయం ఎన్నిసార్లు చెప్పినా మంత్రిగారు శ్రద్ధ తీసికొంటున్నట్లు కన్పించటం లేదు దానికి కారణం ఊహించలేకుండా వున్నాము నల్గొండ జిల్లాలో 1963 లో స్వీట్‌టాడి షాప్సుకు 11కి అనుమతి ఇచ్చారు ఇప్పటికి 15 షాపులకు మాత్రమే ఇచ్చారు 30 గ్రామాలు వున్నప్పటికీ 15 shops కి ఇవ్వడం వల్ల లాభం లేదు రహస్యంగా కల్లు గీస్తున్నవారు వున్నారు వారికి లైసెన్సు ఇస్తే బాగుంటుంది.

దీనివల్ల నష్టం లేకుండా ఒక లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుంది ఆంధ్రలో రెండు వేల shops అని పరిమితి పెట్టకుండా అడిగిన వారందరకూ స్వీట్ టాడీషాప్స్‌కు అనుమతి ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ దామోదరరెడ్డి (హుద్‌నగర్) —అధ్యక్షా, రెవెన్యూ మినిష్టరుగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తున్నాను వారు ఈ సంవత్సరంలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు సంబంధించి వారిని అభినందించవలసివుంది మొదటి బిల్లు ఉమ్మడి పట్టాల విభజన బిల్లు రెండవది ఈనాం రద్దు బిల్లు ఇది మంచి నిర్ణయమేకాని ఎంతవరకు ఆ చరణలో వుంటాయో చూడవలసివుంది ఉమ్మడి పట్టాల విభజనకు బడ్జెటులో డబ్బు కేటాయించకుండా టోకెన్ గ్రాంటు మాత్రం పెట్టారు పట్టాలు తొందరగా విభజిస్తే రైతాంగానికి సౌకర్యంగా వుంటుంది సకాలంలో loans దొరకటానికి అవకాశం వుంటుంది కనుక ఈ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను నాల్గవ ప్రణాళికలో ఇది పూర్తి చేస్తామని చెప్పారు ఇక ఈనాం రద్దు విషయంలో తెలంగాణా రైతులు పడుతున్న బాధలు గ్రహించి, బిల్లు ప్రవేశపెట్టి ఉభయ సభల ఆమోదంపొందాము అది కూడా మంచి విషయం 3వ ప్లానులో ఎంత ఖర్చు పెట్టామో నాల్గవ ప్రణాళికలో కూడా అంత ఖర్చు పెట్టవలసివుంది ఎగ్రికల్చర్‌కు టాప్ ప్రెయారిటి ఇచ్చినప్పుడు రైతాంగానికి లోన్స్ సకాలంలో అందచేయాలి వారి అప్పులు రిజిష్టర్ చేయాలి అందుకుగాను ప్రతి తాలూకాలోను సబ్ రిజిస్ట్రారు ఆఫీసు పెడితేనే ఎగ్రికల్చర్‌కు టాప్ ప్రెయారిటి ఇచ్చిన ఫలితం వుంటుంది కనుక అలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

హక్కమాలిఖానా విషయంలో ప్రొసీజర్ సింప్లిఫై చేసి రైతాంగానికి అబ్కారీ చెట్లకు లభించే హక్కమాలిఖానా ఆ సంవత్సరంలో దొరికేటట్లుగా ప్రయత్నిస్తున్నామని, తహసిల్దార్లు, మనియార్డర్ల ద్వారా పంపించేటట్లు చూస్తామని చెప్పారు అది కూడా చిక్కు సమస్యగా కన్పిస్తున్నది ఎప్పుడైతే కంట్రాక్టర్లు చెట్లకు నంబరు అందాజా వేయటానికి వచ్చినప్పుడు on the spot రైతాంగానికి హక్కమాలిఖాన చెల్లించిన తరువాతనే ఎందుకు ఇవ్వకూడదు ? దానిలో ఏమి చిక్కు వస్తుందో నాకు అర్థంకావటం లేదు

రైతు పట్టా భూములు చెట్లు గీయడానికి యివ్వబోతున్నారు రైతు ఎంత హక్కమాలిఖానా చెల్లించాలో నిర్ణయించాలి

జమాబంది సిస్టమ్‌ను తీసివేస్తే బాగుంటుంది అని నేను కోరుతున్నాను Land సిస్తును fix చేసి pass పుస్తకాలు యిచ్చి, water rates యితర రాష్ట్రాలలో మాదిరిగానే ఏర్పాటు చేస్తే బాగుంటుంది తెలంగాణాలో జమాబందిని రద్దుచేయాలని కోరుతున్నాను పాస్ పుస్తకాలలోనే లోన్సు విషయం గూడా వ్రాస్తే బాగుంటుందని కేంద్రఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగారు అన్నారు పాస్ పుస్తకాలు తీసుకుని ఏ సొసైటీ దగ్గరకు వెళ్ళినా లోన్సు యిచ్చేటట్లు ఉండాలి 4 plan end కు రైతుకు ఉన్న సంపద, ఆహార ధాన్యాల విలువ తెలియాలి లోన్సు తెచ్చుకొనుటకు రైతు ఎక్కువ ఖర్చుపెడుతున్నాడు దీనిని అరికట్టాలి జమాబంది సిస్టమ్‌ను రద్దు చేయుడం గురించి ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించాలని కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ సర్వేశ్వరరావు —అధ్యక్షా, ఈ రెవిన్యూ డిమాండు సందర్భంలో, ఈ సభ దృష్టికి తీసుకొని రావలసిన 2, 3 సమస్యలు ఉన్నాయి అవి చిన్నవే అయినప్పటికి, దానిని పరిష్కరించడానికి చాలా కాలంగా జాప్యం జరుగుతోంది సెల్సుటాక్సు డిపార్టుమెంటు వారె ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సును కూడ వసూలు చెస్తున్నారు ఆంధ్రలో ఉన్నదానితో సమంగా చెయడంవల్ల, తెలంగాణాలో దీనిని పెంచడం జరిగింది అందువల్ల ఆదాయం ఎక్కువగా వస్తోంది టిక్కట్లరేటు పెరిగింది ఈ entertainment tax లో 90% local bodies కు ఇస్తున్నాము అంటు న్నారు మిగిలిన 10% రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్నది ఈ టాక్సు వసూళ్లలో సేల్సుటాక్సు డిపార్టుమెంటువారు పడే శ్రమ ఏమీలేదు 10% ఖర్చు, ఈ వసూళ్ళ విషయంలో డిపార్టు మెంటుకు కాదు పైగా శ్రమకూడ లేదు హాల్టిలె ఆఫీసుకు వచ్చి tickets మీద ముద్రలు వేయించుకుని వెడతారు అందుచేత actual expenditure తీసుకొని మిగతా సొమ్ము అంతా local bodies కు ఇవ్వాలని కోరుతున్నాను

పుస్తకాల మీద టాక్సు వేయకూడదని, అది మంచిదికాదని నాలుగు సంవత్సరాలనుంచి చెబు తున్నాను కాని మంత్రిగారు దీని గురించి సమగ్రంగా ఏమీ చెప్పలేదు సరస్వతిమీద పన్ను తీసివేయాలని మేము కోరాము దానికి మంత్రిగారు ఒప్పుకొన్నారు కాని తీసివేయలేదు రూళ్ల పుస్తకాలమీద, తెల్ల కాగితాల పుస్తకాలమీద వేస్తున్నాం Commercial tax వారి ఉత్తరువును కూడ మంత్రిగారికి పంపించాను Ruled and unruled పుస్తకాలమీద వచ్చే sales tax చాల తక్కువ అందువల్ల దానిని రద్దు చెయాలని కోరాము అలాగే ready made దుస్తుల మీద కూడ sales tax లేకుండా చెస్తె అది ఒక పరిశ్రమగా అభివృద్ధి అవడానికి అవకాశం ఉంటుంది అందుచేత ready made దుస్తులు, బనీన్లపైన sales tax exempt చేయాలని కోరుతున్నాను బనీనులమీద excise duty పడుతోంది దీనిని రద్దు చేయాలని కోరు తున్నాను అలా చేసినట్లయితే చిన్న వర్తకులకు relief ఇచ్చినట్లు అవుతుంది

లంకల విషయంలో తగవులు వస్తున్నాయి లీజు పీరియడ్‌ను పొడిగించాము అని అంటున్నారు మూడు సంవత్సరాలనుంచి అయిదు సంవత్సరాలకు పొడిగించాము అంటున్నారు Grow more food కావాలని అనుకుంటున్న రోజులో, ఈ లంకలవల్ల ఉపయోగం లేకుండా పోతున్నది అధిక వర్షాలవల్ల లంక భూములు మునిగి పోయినప్పుడు, వాటికి రిమిషన్ యివ్వడం లేదు ఈ రిమిషన్ గురించి లీజుకండిషన్సులో ఏమీ లేవు అంటున్నారు అందుచేత పంటలు పోయిన సందర్భంలో, లంక రైతులకు కూడ రిమిషన్ యివ్వాలని కోరుతున్నాను

శ్రీ వి వి కృష్ణంరాజు (తుని) —అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును సంపూర్ణంగా బలపరుస్తూ, కొన్ని సూచనలు తమ ద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను రెవిన్యూ డిపార్టుమెంటులో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు గురించి కొందరు మనవిచేశారు ఈ సందర్భంలో ఒక్క విషయం మాత్రం గమనించాలని సభ్యులను కోరుతున్నాను ఇదివరలో ఎన్నడు లేనంత చైతన్యంతో రెవిన్యూ డిపార్టుమెంటులో కొన్ని సంస్కరణలు జరిగాయి అన్నది మాత్రం గ్రహించాలి ఇదివరలో జిల్లాలలో రెండు పస్తాలు పండినా రిమిషన్‌లేదు అటువంటి వారికి రిమిషన్ యివ్వాలనే సంస్కరణ చేసుకున్నాము పావల పంట పండితే అర్ధ రెమిషన్ అని, ఆ విధంగా మనం కొన్ని

సంస్కరణలను చేసుకొన్నాము ఇవన్నీ రామచంద్రారెడ్డిగారి హయాములో జరిగింది పూర్తిగా రిమిషన్ యిచ్చేటట్లుగా కూడ కొన్ని సంస్కరణలు జరిగాయి

కొంతమంది సర్వే అండ్ సెటిల్‌మెంటుగురించి మాట్లాడారు Taken over estates లో కొన్ని లోపాలు జరిగినమాట వాస్తవమే ? అటువంటి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తే, శ్రీకాకుళం, వైజాగ్, కాకినాడ మొదలైన చోట్ల మీటింగులు పెట్టి, రెవిన్యూ మంత్రిగారు దానిని సవరించారు Seniormost Tahsildars ను నియమించి, సర్వే సెటిల్‌మెంటు చేయడం జరిగింది

గత సంవత్సరం వర్షాభావంవలన upland అయిన శ్రీకాకుళం, వైజాగ్ ప్రాంతాలలో పంటలు పాడై పోయాయి రెవిన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వెంటనే ఆ ప్రాంతాలకు వెళ్ళి, పర్యవేక్షణ గావించి, కలెక్టర్లను, తహశీల్దార్లను రిపోర్ట్సు పంపించమని చెప్పి, వారికి తగిన సహాయం సకాలంలో చేయాలని వారికి instructions యిచ్చారు

మొట్ట మొదట రెమిషన్ కాకుండా భవిష్యత్తులో రైతుల కృషికి తగిన యేర్పాట్లు జరగాలి రైతులకు నీటి సరఫరా, పశుగ్రాసం మరియు సరైన విత్తనాలు యివన్నీ అమందారీ చేయాలని ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు పరిరక్ష చేయడం ప్రతిచోట జరుగుతున్న విషయాలే బంజరు భూముల విషయం చూస్తే అయిదు సంవత్సరాల నుంచి 21 లక్షల యకరములలో సుమారు 11 లక్షల యకరాలు బీద ప్రజలకు పంచడం జరిగింది యదార్థంగా 7 లక్షల 50 వేల యకరాల బంజరు భూమి ప్రస్తుతంవుంది దానిని యుద్ధంనుండి వచ్చిన జవాన్లకు యిచ్చుటకు ప్రభుత్వం వారు సంకల్పించినారు పట్టాలు మంజూరు చేయడంలో కాని, landless poor కు భూములు పంచడంగాని ప్రభుత్వం చేస్తూనేవుంది గ్రామాధికార్ల విషయంలో నేను కూడా వారితో పాల్గొన్నాను రాయలసీమ, తెలంగాణ, సర్కారు జిల్లాల గ్రామాధికార్ల యజమానులను తీసుకువచ్చి రైతులకు సహకారం యివ్వాలని చెప్పిన మాట వాస్తవం వారు అనేక సమస్యలతో strike చేసినప్పుడు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నడచినప్పుడు ప్రభుత్వం మంచి మాటలతో వారిని బుజ్జగించడం జరిగింది Pass Books విషయంలో జాయింటు పట్టాలవల్ల, గ్రామాధికార్లవల్ల రైతులు బాధపడుతున్నమాట వాస్తవం దానికికూడా Survey settlement అయ్యేంతవరకు కాకుండా యెవరు ఎంతెంత పన్ను కడుతున్నారో చూచుకుని ఆ విధంగా యేర్పాటు చేయాలి పెద్దలు విశ్వనాథంగారిని, గోపాలకృష్ణయ్యగారిని కూర్చోబెట్టి సమగ్రంగా చర్చించి రైతులకు యిబ్బంది కలుగకుండా కలెక్షన్ విషయంలో గాని, పాస్‌బుక్ విషయంలోగాని చూడాలి ఈ రోజున బకాయిలు యించుమించుగా 2, 3 కోట్ల రూపాయలున్నాయి కరువు దృష్ట్యా 3 లక్షల 50 వేల వరకు రెమిషన్ యివ్వడం జరిగింది రెవిన్యూ డిపార్ట్‌మెంటు వారిక రెమిషన్‌కు అవకాశం లేకపోయినా local administration cess లు కూడా వారే యివ్వాలని చెప్పి ఈ సంవత్సరం పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం యెంతో శ్రద్ధ చూపించడం జరిగింది యెక్కడయితే కరువు బాధ వస్తుందో అక్కడ నీటి వసరులు యేర్పాటు చేయాలి చెరువు మరమ్మత్తులు వగైరాలకు 10 లక్షల వరకు ఏర్పాటు చేసి త్వరలో జరగాలని చెప్పడం జరిగింది రైతుల యిబ్బందులను యెప్పటికపుడు అధికారుల ద్వారా తెలుసుకుని, ప్రభుత్వం రైతులకు సహాయపడుతోందని సగర్వంగా నేను చెప్పుతున్నాను

కరువు కాటకాల విషయంలో 20 జిల్లాలలోని కలెక్టర్లద్వారా పనులు జరగడంలేదని, నిపుణుల సంఘాన్ని ఒకదానిని వేయడంకూడా జరిగింది రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌వారు సక్రమంగా అమల్‌దారీ చేయడం లేదని రైతులమీద భారం వేస్తోందని చెప్పడం న్యాయంకాదు ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకుని నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడంద్వారా పరిపాలనా సౌష్టవాని హెచ్చుచేయడం పంచిదితప్ప విపత్కర పరిస్థితుల దృష్ట్యా అమాయకప్రజలకు అనుమానాలు కల్గించడం మంచిదికాదు ఈ పరిస్థితులలో ప్రభుత్వానికి సహకార మివ్వాలని సోదర సభ్యులకు మనవి చేస్తున్నాన ఏలేరు విషయమేమంటే ప్రత్యేకంగా ఏలేరుక్రింద direct గా ఎక్కడైతే సాగవుతున్నదో దానిక first class rules పెట్టుకుని 32 వేల ఎకరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఇతరత్రా tank beds వున్నాయి ఏలేరు సరఫరా చేయడానికి వీయిలేదు 72 వేల ఎకరాలు ఏలేరు bed చెపితే దానికి 32 వేల ఎకరాలకు direct గా ఏలేరువాగు separate చెసుకుని దానిని పంచారు సిబ్బంది harass చేయడం విషయంలో ప్రభుత్వంవారు రైతులనుండి వసూళ్ల విషయంలో harassment వుండకూడదు అటువంటి reports ప్రభుత్వానికి రాకూడదని ఫర్మానాలు పంపడం జరిగింది ఉత్సాహంగా ప్రభుత్వ విధానాలను, సూచనలను రైతులకుచెప్పి ప్రభుత్వానికి అన్ని సమయములలోను సహకరించుటయే మా కర్తవ్యం, సోదర సభ్యుల కర్తవ్యమని చెప్పి ఈ అవకాశమిచ్చినందులకు కృతజ్ఞత తెల్పుతూ సెలవు తీసుకుంటున్నాను

*Sri, P Subbiah* —Sir, both the North—East and South—West monsoons have failed almost all over the state అయినప్పటికీ ప్రభుత్వం చూపించినటువంటి కేటాయింపు మొత్తాన్ని చూస్తే relief source 2,65,00,000 రు లు మాత్రమేవుంది అంటే ఏ గ్రామాలైతే అనావృష్టివల్ల దెబ్బతిన్నాయో వాటికి relief source గాను కోటిమాత్రమే కేటాయించారు రాష్ట్ర మొత్తంగా ప్రభుత్వ లెక్కల ప్రకారం 10 వేలవరకు దెబ్బతిన్నదని చెపితే వాటికి ఈ కోటి రూపాయలు పంచినప్పుడు జిల్లాకు 10 లక్షల రూపాయిలుకూడా రానడం లేదు తాలూకాలో దాదాపు 70, 80 వేల ఎకరాలకు అవసరమైతే తాలూకాకో తీసుకోవలసిన relief works ను బట్టి అంచనా వేయాలి ఇది కేవలం నామమాత్రమే గాని, ఆచరణయోగ్యం కాకుండా కేటాయించారు Fodder subsidy అన్నారు కరువు పరిస్థితులు వున్నప్పుడు కూడా ఇంతవరకు సబ్సిడీలు ఇవ్వలేదు Fodder banks open చేశారు దానిలో conveyance charges ఇవ్వడం లేదన్నారు కోసినగడ్డి ఎక్కువధరకు ఇస్తున్నారు Conveyance charge ఇవ్వకపోతే రైతులు గడ్డి తీసుకుపోరు ప్రభుత్వానికి కోత ఖర్చు వృథా రైతులకు లాభంలేకుండా పోతుంది ఆచరణయోగ్యం గాకుండా నామమాత్రంగా తయారై ప్రజలకు లాభంలేకుండా పోతుంది అదేవిధంగా deepening of drinking water wells అన్నారు ఒక్కొక్కబావికి 200 రూపాయిలు ఇస్తామన్నారు 200 రూపాయలతో ఏమి పని జరుగుతుంది కనీసం 500 రూపాయలైనా అయితే తప్ప అది సాధ్యంకాదు అదేవిధంగా procurement of seeds వున్నది ఈసంవత్సరం పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి వచ్చే సంవత్సరమైనా రైతులు పంటలు పండించాలంటే తప్పకుండా seeds సప్లై చేయవలసిన అవసరంవుంది విత్తనాలకోసం కర్నూలులో రాగులు పెట్టాం అని నిన్న వ్యవసాయశాఖామాత్యులు చెప్పారు కర్నూలులో పెడితే చాలదు అది

బ్లాకులద్వారా సప్లై చేసి రైతాంగానికి అందించాలి ఎక్కడో జిల్లా Headquarters లో పెడితే వాటిని తీసుకువెళ్లి వాడుకోవడం రైతులకు ఆచరణయోగ్యం కాదు ఇప్పుడు చూపిస్తున్న కరువు నివారణచర్యలు నామమాత్రంగాను, ఆచరణయోగ్యం కాకుండానూ వున్నవి కేటాయింపులను 5 కోట్లవరకు పెంచితే తప్ప లాభంలేదు ఇపుడు మీరు చూపించే relief works మళ్ళీ పంటలు చేతికి వచ్చేవరకూ వుండాలి కదా? ఇప్పుడు కేటాయించింది ఒకనెలకో, ఒకటిన్నర నెలకో సరిపోతుంది ఆగస్టువరకూ వుండాలంటే ఇప్పుడు కేటాయించిన కేటాయింపులు ఏమాత్రంకూడా సరిపోవని ప్రభుత్వం గమనించాలి కరువువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ఎన్ని ఎకరాలు పండితే అన్ని ఎకరాలకే పన్ను వసూలుచేసే పద్ధతికాకుండా ఒక ఎకరా పండినా సరే, ఆరైతుదగ్గర మొత్తం అతనికి వున్న భూమికంతకూ వసూలుచేయడం చాలా చిత్రంగావుంది పది ఎకరాలుగల రైతుకు ఒక్క ఎకరం మాత్రమే పండినప్పటికీ మిగతా తొమ్మిది ఎకరాలకు కూడా పన్ను కట్టాలనే పద్ధతి ఇప్పుడు అమలులోవుంది అది ప్రభుత్వం గమనించాలి Drought affected area లో వుండే రైతుకు తోట, మెట్టకూడా వుండోచ్చు తోట ఒక ఎకరా పండితే, మెట్ట పండక పోయినప్పటికీ మొత్తం land పై arrears of revenue ఇవ్వాలి, arrears of Government loans ఇవ్వాలి అని అనేమాత్రం పెడితే ఇది చాలా harassment కు దారి తీస్తుంది, ఇవ్వలేని పరిస్థితులలో రైతువున్నాడు కాబట్టి రెమిషన్ను విషయంలో చాలా జాగ్రత్తగా చూడాలని కోరుతున్నాను రైతుకు లోన్లు, కూలీలకు కరువు పనులు ఇవ్వాలి లోన్సు ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతున్నది 1952 లో కరువు వచ్చినప్పుడు Interest free loans ఇచ్చారు, ఇప్పుడు 4% వడ్డీ అని చెబుతున్నారు ఇప్పుడుకూడా interest లేకుండా loans ఇవ్వాలని మనవిచేస్తున్నాను Joint pattas కు ఈలోన్సు ఇవ్వము అని చెప్పేపక్షములో నూటికి 99 మందికి ఈ లోన్సురావు నూటికి 99 మందిక Joint pattas వున్నాయి Joint pattas అయినప్పటికీ exclusive possession వుండేవారిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించాలి అదేవిధంగా బీదలకు పట్టాలు ఇచ్చారు ఆవిధంగా పట్టాలు ఇచ్చిన వాళ్లకు లోన్సు ఇవ్వము అని చెబుతున్నారు ఇదేమి పద్ధతో నాకు అర్ధంకావడంలేదు అయిదు ఎకరాలకు పట్టాలు వున్నవాళ్లకు రెండువందలో, మూడువందలో అప్పు ఇవ్వకపోతే లాభంలేకుండా పోతుంది భూమిలేని పక్షంలో ఇల్లు అయినా పెట్టుకుని కనీసం ఒకవంద రూపాయలైనా ఇవ్వకపోతే వారు చాలా బాధపడతారు మీరు ఇచ్చిన కరువు పనులు సరిపోక, అప్పులూ ఇవ్వకపోతే ఎట్లా? పోనీ కరువు ప్రాంతాలలో గంజి కేంద్రాలు తెరిస్తే ఫరవాలేదు Famine code apply చేస్తే అది చాలా ఉపయోగకరంగా వుంటుంది కాని దానినుండి తప్పించుకోడానికి drought affected areas, seasonal conditions అని చెబుతున్నారు అది ఏమాత్రం న్యాయంకాదు అందువల్ల Famine అని declare చేసి, ఆ famine code ను నవరించి లాభం చేకూర్చకపోతే ప్రజలు చాలా ఇబ్బంది పడతారని మనవిచేస్తున్నాను Joint pattas విడగొట్టాలంటే, assignment of lands బీదలకు ఇవ్వాలన్నా 'డబ్బెక్కడిది' అని అంటున్నారు దానికోసం నేను ఒక నిర్మాణాత్మకమైన సూచన చేస్తున్నాను ఇప్పుడు జమీందార్లకు ఇస్తున్న నష్టపరిహారం వాయిదావేస్తే తప్పేమిటి? అదేవిధంగా మనకు రావలసిన excise duties ను పకడ్బందీగా వసూలుచేసే పక్షంలో మన ఆర్థిక కొరతను అధిగమించి బీదవారికి అప్పులు ఇవ్వగలుగుతాము

బీదలకు assignment of lands కొరకు additional staff వేయాలి అంటున్నారు సంవత్సర క్రితం మేము వేసిన ఒకప్రశ్నకు సమాధానం యిస్తూ additional staff వేస్తాం అని చెప్పారు కాని ఇంతవరకూ వేయలేదు ఇపుడువున్న రివెన్యూ ఆఫీసర్లు ఒక్క ఎకరా అయినా పట్టా చేయలేని పరిస్థితిలో వున్నారు పనిభారం అని వాళ్లు అంటారు అందువల ఏఏ ప్రాంతాలలో lands assign చేయాలో మీకు తెలుసు కనుక ఆలెక్కల ప్రకారం ఆయాప్రాంతాలలో additional staff వేసి ఆబంజర్లను బీదలకు ఇవ్వాలని నేను కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, ఈ రెవిన్యూ చర్చతోపాటు అబ్కారీకూడా కలిపారు ఒకసారి, జాతియోద్యమంలో దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు "ఇన్ని పాటలు పాడుతున్నారుగాని ఎప్పుడైనా కల్లుపాటలు పాడారా?" అని అట్లాగే అప్పారావుగారు సంగీతసాహిత్యాలతో పాటు కల్లు పాటల కార్యక్రమం తీసుకోవడం చాలా సరసంగానూ, అన్వయంగానూ వున్నది గ్రామాలలో కల్లు పాటలు పాడుకుంటూ చెడురకాలు అన్నీ త్రాగేసి చస్తున్నారు ఆ చావులు తగ్గించే ఏర్పాటేదైనా చేస్తే బాగుంటుంది లేకపోతే ఏదైనా విషంకలిపి త్రాగేట్లుచేస్తే వాళ్ళు బాధలు పడకుండా వెంటనే చావడానికి బాగుంటుంది టేక్‌చంద్ రిపోర్టు వచ్చిందన్నారు ఆరిపోర్టులో మీకు అనుకూలమైన అంశాలుమాత్రం చెబుతున్నారు గాని మొత్తం రిపోర్టు ఇవ్వడంలేదు పూర్తి రిపోర్టు ఒక కాపీ మాకు కూడా ఇస్తే వీరు ఏమి చెప్పారో మేము కూడా తెలుసుకుంటాము సిద్ధాంతరీత్యా అయితే ప్రొహిబిషను బాగానేవుంది కాని ఆచరణలో fail అయింది అసలు మనం సిద్ధాంతాలను అమలు జరుపుతున్నామా? లేక దాన్ని విఫలంచేస్తూ, law and order ను భగ్నంచేయడం నేర్పుతున్నామా? లేక పోతే లంచగొండులకు అవకాశం ఇస్తున్నామా? గవర్నమెంటుకు రావలసింది మధ్యలో వున్న ఆఫీసర్లు మింగడానికి అవకాశాలు కల్పిస్తున్నామా? అనే విషయాలను బాగా ఆలోచించవలసిన అవసరం వుంది, దీనికోసం ఇంకా wait చేయడంవల్ల ఏమీ ప్రయోజనంలేదని మనవిచేస్తున్నాను

ఇక ల్యాండు రెవిన్యూ విషయం మేము ఎంత చెప్పినా వినకుండా, వివేకం లేకుండా పన్నులు వేశారు వీరికి High court వివేకోదయం చేసినప్పటికీ మళ్ళీ అజ్ఞానంలో పడిపోయి సుప్రీంకోర్టుకు వెళ్ళారు, స్టే అడిగారు ఆ 'స్టే' ఏమని అడిగారు? శిస్తులు అన్నీ separate గా వసూలు చేస్తాం, మీరు తీర్పు ఇచ్చేవరకూ వసూలుచేయకపోతే మేము చాలా నష్టంపడిపోతాం అని stay తెచ్చుకున్నారు కాని అసలు ఎక్కడైనా ఇంతవరకూ రెండు రసీదులు ఇచ్చారా? డబాయింపులతో వసూలుచేస్తున్నారు తప్ప మరేమీలేదు మీరు సుప్రీంకోర్టుకు ఇచ్చినమాట ప్రకారం separate receipts కనుక ఇవ్వక పోతే అది contempt of court క్రిందకు వస్తుంది అనే విషయం ప్రభుత్వం గ్రహించాల్సిన అవసరంవుంది మేము నిన్న నందిగామా తాలూకాకు వెళ్ళినప్పుడు అసలు రసీదు ఇవ్వకుండా వసూలు చేస్తున్నట్లు చెప్పారు అక్కడి రైతులు అసలు రసీదు ఇవ్వకపోతే చిక్కేలేదు ఎందుకంటే రసీదు లేకపోతే అక్కౌంటుకూడా వ్రాయనక్కరలేదు అసలు రసీదు రెండుగా ఇస్తారా లేదా చెప్పండి యిస్తున్నారో లేదో కనుక్కోండి ఇవ్వకపోతే అధికారులమీద చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను పెంచినదాని ప్రకారం land revenue అందరి దగ్గరా వసూలు చేశారా? పెద్ద రైతాంగందగ్గర మాత్రం వసూలు చేయలేదు నేను అనేకమంది ఆఫీసర్సును అడిగాను 50 వేలూ, లక్షా రావలసినవాళ్ళ దగ్గర వసూలుచేశారా ? అది నాకు

శక్యం కావడంలేదని వాళ్ళు చెబుతున్నారు అటువంటివాళ్ళదగ్గర మీరు ఎందుకు వసూలుచేయరు అని మళ్ళీ అడుగుతున్నాను

*[Sri P Narayan Reddy in the Chair]*

ఇప్పటికైనా సరే జాగ్రత్తగా ఆలోచించుకొని ఆ శిస్తు తప్పుగావుంది కనుక మార్చివేస్తామని అనుకోవడం న్యాయం Survey settlement అధికారివేసి assess చేసుకునే విధంగా సాధ్యమంటున్నారు లీగల్‌గా ఏమవుతుందో తెలుసుకోవాలి court కు వెళ్ళినప్పుడు హారపోటేలే, ఫరవాలేదనుకుంటారు Law, Revenue departments రెండు collections చేసే పద్ధతి మంచిదికాదు Assessments చేయదలచుకొంటే అనంత రామన్ కమిటీ ప్రకారం వసూలు చేయడం న్యాయంకాదనీ, అదనంగావేయ నవసరంలేదని చెప్పారు హైదరాబాదులో వసూలు చేసినదిలేదట అందుకు ప్రయత్నాలు జరిగినవా అని అడుగుతున్నాను ఇస్తానన్న నైజాంసుగర్ ఫ్యాక్టరీ డబ్బు తీసుకొనడానికి 3, 4 సంవత్సరాలు పట్టింది పెద్ద రైతాంగంపై పడే పన్నునుండి వారిని రక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి దానికి ఎప్పటికైనా జవాబు చెప్పి తీరాలని జ్ఞాపకముంచుకోండి అందరు రైతుల తరపున వచ్చినవారే ఓటు ఇచ్చినంతమాత్రాన మీపై విశ్వాసముందని అనుకుంటున్నారు కాని మీరు వెళ్ళినపుడు అవతలి camp లోకి పంపిస్తారా అని అడుగుతున్నారు మీక్షేమం ఆలోచించుకొన్నప్పటికిగాని, రైతాంగం క్షేమం ఆలోచించి నప్పటికి, వేసినది తప్పని తేలుతున్నది ఉపసంహరించుకొంటే చాలా మర్యాదగా వుంటుంది న్యాయాన్ని, శాసనసభను మన్నించినవారవుతారని చెబుతున్నాను నాగార్జునసాగరు ఆయకట్టుక్రింది నౌకరీ ఈనాం భూములు వున్నాయి అవి సాగుకావలసిన అవుసరంవుంది భూములు దేవాలయాలపేర వున్నాయి కాని వారు అనుభవిస్తున్నారు possession వారికేవుంది పట్టావారికేవుంది Land Mortgage Bank వారు వీలులేదని అంటున్నారు ఈవిషయం ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పారు ఇతర శాఖలలో కలిసి మాట్లాడితే బాగుంటుందని అన్నారు భూమిని తాకట్టుపెట్టి డబ్బు తీసుకొంటున్నారు రిక్లమేషన్‌కు 1/10 భూమి కొనబడుతున్నది దానిని వారికి రిక్లయిమ్ చేస్తే సాగు కోసం ఉపయోగపడుతుంది కరువుప్రాంతాలలో శిస్తు రెమిషన్ ఇచ్చామన్నారు 1965 లో ఒక GO జారీ చేశారు అదికూడా దాదాపుగా దీనినే బలపరుస్తున్నది ఇదివరకు గ్రామాలవారీగా రెమిషన్ ఇచ్చారు ఇపుడు నంబరువారీగా ఇస్తామన్నారు 4 అణాలపంటవుంటే పూర్తి రిమిషన్ అన్నారు 6 అణాలపంటవుంటే సగమన్నారు అంతకుపైన అయితే పూర్తిగా వసూలు చేస్తామన్నారు మాజిల్లా workout చేశారు నంబరువారీగా వ్రాశాము కనుక జాయింటు పట్టా వుంటే, లేనిచో దాని ప్రక్కన మరొక పొలంవుంటే—దానినంతా కలిపి బ్లాకుగా చేస్తామన్నారు అందులో 6 అణాలపైనపంట వున్నటువంటిది 60 ఎకరాలువుంటే—దానికి 8 అణాలచొప్పున తీసుకుంటామని అన్నారు 40 ఎకరాలకు 4 అణాలు అని అన్నారు 60 ఎకరాలకు 6 అణాలు చొప్పున వసూలు చేస్తామన్నారు అక్కడ 4 అణాలువుంది కనుక రెమిషన్ ఇస్తామన్నారు గ్రామాలకు ఇస్తే చాలా బాగుండేది అలా చేయలేదుకనుక చిక్కులు చాలా వస్తున్నాయి ఈ disparity లేకుండాచేస్తే బాగుంటుంది Collections అవుతాయో, లేదో తెలియకుండావుంది మార్చి పూర్తి కావస్తున్నది చివరి instalment సమయంవస్తున్నది అయోమయ పరిస్థితిలో ఏమి జరుగుతుందని అడుగుతున్నాను, సాగుకాని బాడవలువున్నాయి ఇదివారికే వాటికి ఇచ్చారు వాటికి మొత్తం వసూలు

చేయమంటున్నారు ఇది న్యాయంకాదు పంటలు పోయినప్పటికీ ప్రక్కనెవున్న హెచ్చురేట్ కడుతున్నాము వాటికి రెమిషన్ ఇచ్చేపద్ధతి అవలంభించకపోతే చాలా నష్టం వస్తుంది రెవిన్యూ బోర్డును రద్దుచేయక పోవడంవలన చాలా నష్టంవుంది పరిపాలనా సంస్కరణలు తీసుకు వస్తామన్నారు కాని అమలుకు రావడంలేదు రెవిన్యూ డిపార్టు పాతపద్ధతినుండి బయటపడితే చాలా ఉపయోగంవుంది Land encroachment విషయంలో చిన్నవారిని వదలుతారా, లేనిచో పెద్దవారిని పట్టుకుంటారా గ్వాలియర్‌కోట చూచినప్పుడల్లా మంత్రి రామచంద్రారెడ్డిగారు, వారి బంధుత్వం జ్ఞాపకం వస్తుంది భూసంస్కరణలు చేశామన్నారు ఆహారోత్పత్తి పెరగలేదన్నారు West Godavari లో సాంద్ర వ్యవసాయం జరుగుతున్నది దానికి అమెరికావారు డబ్బు యిస్తున్నారు వారు విచారణకు వచ్చినపుడు భూసంస్కరణలు జరుగలేదు, tenancy హక్కు లేదు కనుక మీరు ఇచ్చేడబ్బు పైవారికి పోతున్నదని ఉత్పత్తిలేదని వారు వ్రాయడం జరిగింది ఆ రిపోర్టు చదివారా అని అడుగుతున్నాను సాంద్ర వ్యవసాయం జరుగుతున్న పశ్చిమ గోదావరి జిల్లాలో ఆవిధంగా వున్నచో, మిగిలినచోట్ల ఎలా వుండాలి పరిస్థితి కౌలుదారీబిల్లు చేస్తాం అన్నారు వెంటనే ఆ బిల్లు తీసుకు రావాలి శాసనసభ సమావేశంపూర్తి అయిన వెంటనే ఎన్నికల పనిపై పోతాము సేవింగులో 58 వేల ఎకరాలు దొరికిందన్నారు దానిని పంచారా అని అడుగుతున్నాను ఇప్పుడున్నటువంటి గ్రామోద్యోగులను ఉంచుతారా, లేదా అని అడుగుతున్నాను వారిని ఉంచలేరూ, తీసివేయనూలేరు ఉన్నితన్ కమిటీ రిపోర్టు, అనంతరామన్‌కమిటీ రిపోర్టు, తరువాత రామచంద్రారెడ్డి గారి కమిటీ రిపోర్టు వచ్చాయి తరువాత వాటిని రద్దుచేశామని మరొక రిపోర్టు వచ్చింది వారి ఇబ్బందులను తీర్చారా? వారిని పాతపద్ధతిలో వుంచినచో, ఫ్యూడల్ విధానంలోవున్న అధ్వాన్న పరిపాలనా విధానాన్ని, అధ్వాన్న ఆర్థిక విధానాన్ని సమన్వయంచేసి సోషలిజానికి పరుగెత్తుతామంటే ఎక్కడికి పోతారో జ్ఞాపకం వుంచుకోవాలి హెరిడిటరీ హక్కుపోయినందుకు మీరు చేసిన ఘనకార్యం మీకు కావలసిన మనుష్యులను వేసుకొనుటకు ప్రయత్నం చేశారు ఇదివరకు సరిగాలేదన్నారు యిప్పుడూ సరిగాలేదు కొత్తగావచ్చినవారు డబ్బు మింగేస్తే అడిగేవారులేరు డబ్బు ఇవ్వడానికే ఉన్నాము అనుకుంటే ఒకబిల్లు తీసుకురండి—మీ ఇష్టంవచ్చినట్లు ఎవరికి పడితేవారికి ఇచ్చుకొనుటకు అధికారం ఉంది అని వ్రాసుకోండి—మీకు బలం ఉన్నది గనుక వప్పుకుంటారు ఆపూట మేము walk out చేస్తాము , అంతకన్న మా ప్రభుత్వం నడిచేట్లు లేదని చెబుతూ ఇంతటితో ముగిస్తున్నాను

శ్రీ బి రాములు (చొప్పదండి) —అధ్యక్షా, నేను రెవిన్యూ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో జగిత్యాల, సుల్తానాబాదు తాలూకాలు చొప్పదండి, ఆప్రాంతం కరువు ప్రాంతంగా ప్రభుత్వం తీసుకొన్నది మిగతా ప్రాంతాలుకూడ అనావృష్టివల్ల వర్షాలులేక రైతులకెంతయో బాధ కలుగుతోంది ఈ విషయంగా గౌ రామచంద్రారెడ్డిగారు ఈమధ్య కరీంనగర్ వచ్చినప్పుడు వారికి నివేదికలు అందజేయబడ్డాయి కనుక మిగతా తాలూకాల గురించి కూడ కరువు ప్రాంతంగా ప్రకటించాలని మనవిచేస్తున్నాను ఇంతేగాకుండ భూములకేటాయింపు—ఏదైతే పోరంబోకులు, ఖారీజకాతా— 10% నుంచి 5% ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న తరువాత కూడ బీదలకు భూములు ఇచ్చే విషయం పరిష్కారం కావడములేదు సైనిక సిబ్బందికి అనండి, బీదలకు అనండి, ఈవిధంగా ఎక్కడ చూచినా బీదలకు ఎసైన్‌మెంట్ కావడంలేదు సైనిక సిబ్బందికిగాను

భూములు కేటాయింపు జరగడం లేకుండ మధ్య ఉన్న భూస్వాములు ఆక్రమించుకొనే పోరంబోకులు ఖారిజా కాతాలు కబ్జా తీసుకొని యున్నారు అది సత్వరం పరిష్కారం చేయాలి మంత్రిగారు తీసుకొన్న నిర్ణయంయొక్క ఇంప్లిమెంటేషన్‌లో సత్వర చర్యలు గైకొంటారని ప్రార్థిస్తున్నాను

1960–64 వరకు నాలుగు సంవత్సరాలపైన హక్కేమాలికానా లభించకుండ—తాసిల్‌దార్ అంటే కలెక్టరు ఆఫీసు, కలెక్టరు ఆఫీసు అంటే అసిస్టెంటు వద్ద అని తిప్పడంవల్ల రైతులు నానా కష్టాలపాలు అవుతున్నారు సత్వర చర్యలు తీసుకొనుటకు 21–1–1965న మంత్రిగారు ఆర్డరు చేశారు, త్వరగా అమలులోకి వచ్చేట్లు రైతులకు హక్కేమాలికానా ఇప్పించేట్లు చేస్తారని మనవి చేస్తున్నాను

ఇక ఎక్సైజు డిమాండ్ విషయం ముఖ్యమంత్రిగారు, సహకారశాఖామంత్రి రామస్వామిగారు, ఎక్సైజు మంత్రిగారు, ఫైనాన్సు మంత్రిగారు—వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను పోయిన సంవత్సరం కేబినెట్ సబ్ కమిటీలో కూర్చొని టేపర్సు ఇబ్బందులను తొలగించుటకు ప్రయత్నంచేసి ఆసొసైటీస్ మీద 6% నుంచి 3% తగ్గింపుచేసి 4 గ్రామాలతో కూడుకొన్న గ్రూపు సంఘాలు, సొసైటీలు form చేయాలని నిర్ణయం తీసుకొన్నందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను దానివల్ల సక్రమంగా సొసైటీస్ ఏర్పడ్డాయి మా మెమోరాండంలో చెట్ల అలాట్‌మెంట్ కూడ మనవిచేశాము సబ్–కమిటీలో—ఒక జిల్లా చెట్లు ఒక జిల్లాకు ఇవ్వకుండ సత్వర చర్యలు తీసుకుంటామని చెప్పబడింది ఇంతవరకు ఏమి చర్యలు తీసుకోలేదు కరీంనగర్‌లో చెట్లు హైదరాబాద్, సికిందరాబాద్ వస్తాయి మెదక్ జిల్లాలో చెట్లు హైదరాబాదు, సికిందరాబాద్ వస్తాయి అక్కడ స్థానికులకు ముస్తాజర్లకు, సొసైటీలకు కష్టముగా ఉన్నది అలాట్‌మెంట్ విషయంలో స్థానికులకే ప్రిఫరెన్సు ఇచ్చి వారికి పరిపోగా మిగిలినవి ప్రభుత్వం తీసుకోవాలని మనవి చేస్తున్నాను

శ్రీ కె రామచంద్రారెడ్డి —అధ్యక్షా, ఇప్పుడు రెవిన్యూ డిమాండు మీద చర్చ సాగుతోంది ఈ కౌలుదారీబిల్లు కొండా వెంకటరంగారెడ్డిగారు ఉండగా సెలెక్టు కమిటీకి పోయింది వారు పరిశీలన చేశారు తర్వాత నూకల రామచంద్రారెడ్డిగారి సెలెక్టు కమిటీ ముందు పూర్తి అయినది గాని అసెంబ్లీ ముందు తీసుకురాలేదు వచ్చే జూన్ సెషన్‌లో అయినా తెచ్చి పాస్ చేయాలని కోరుతున్నాను అది లేకపోవడంవల్ల కౌలుదార్లనుంచి మునాఫా ఎక్కువ తీసుకొనడం జరుగుతోంది మరి ఏకారణంవల్ల ఆబిల్లు తీసుకురావడం లేదో మంత్రిగారు సమాధానం చెప్పాలి తెలంగాణా రక్షిత కౌలుదారీ చట్టములో 47 సెక్షన్ రద్దుకాలేదు భూములు అమ్మినా కొనినా తాసిల్దారు అనుమతి తీసుకొని చేయాలి ఒకవైపు ఆసెక్షన్ అలా ఉంచి జి ఓ జారీ చేశారు రిజిస్ట్రార్సు, భూములు అమ్మినా కొనినా, రిజిస్టరు చేయాలని చెప్పారు ఆ జి ఒ ననుసరించి రిజిస్టరు చేయించుకొంటున్నారు ఆ నకలు తీసుకుపోయి గ్రామ రికార్డులో నమోదు చేయమంటే అది గుర్తించము తాసిల్దారు అనుమతిపొంది, రిజిస్టరు చేయించుకొన్నది కాదు, చెల్లనేరవు అంటున్నారు సెక్షన్ 47 రద్దు చేయకుండ ఆ జి ఒ జారీ చేయడం వల్ల రైతులకు నష్టమవుతోంది ఈ ద్వంద్వ విధానం పోవాలి 47 సెక్షన్ రద్దుచేసి సవరణచట్టం తేవాలని మనవిచేస్తున్నాను 50-B సెక్షన్ 10 నెలలు మాత్రమే గడువు ఉన్నది అనేక తాలూకా సెంటర్సులో, మా జిల్లాలో కొన్ని వేల అప్లికేషన్సు ఉన్నవి తాసిల్దార్సు ఇంతవరకు విచారణ పూర్తి చేయలేక పోతున్నారు పెండింగ్‌లో పెట్టారు పనిభారంవల్ల చేయలేక పోతున్నామని చెబుతున్నారు ప్రత్యేక staff ను వేసి విచారణ చేయించి అవి పూర్తిచేయించాలని కోరుతున్నాను

తక్కావీ అప్పులు చెల్లించే గడువు పూర్తి కాగానే రైతాంగంమీద నూటికి రు 1–80 అపరాధమిత్తి వేసి వసూలు చేస్తున్నారు ఇది న్యాయంకాదు నల్లగొండ జిల్లాలో ఆబీపంటలు రబ్బీపంటలు విత్తనాలు వేయడంతోనే వర్షాలు లేకపోయాయి జొన్న మిరప మాడిపోయాయి కనుక రబ్బీపంటలకు రెమిషన్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను

సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు ప్రభుత్వం పాటించుటలేదు 1962 కు పూర్వం ఉన్న శిస్తుకు వేరే రసీదులు, 1962 తరువాత ఉన్న దానికి వేరే రసీదులు ఇవ్వాలనేది పాటించకుండ ఒకటే రసీదులు ఇస్తున్నారు సుప్రీంకోర్టు ఆదేశమును ధిక్కరిస్తున్నారు వారి ఆదేశం పాటించి వేరే వేరే రసీదులు ఇవ్వాలని మనవిచేస్తున్నాను

ప్రభుత్వ భూముల గురించి—చాలకాలంనుంచి చెబుతున్నప్పటికీ పట్టాలు ఇవ్వకుండ నిర్లక్ష్యం చేస్తున్నారు ఎంతమంది బంచరాయీలు చేస్తున్నారో వారికి పట్టాలు చేస్తూ సర్టిఫికేట్లు జారీచేయాలి అది చేయకుండ 419 జి ఒ జారీచేశారు–29 రెట్లు వరకు పెనాల్టీలు వసూలు చేయాలనేది సరైనదికాదు ఈ పరిస్థితులలో 419 జి ఒ రద్దు చేసుకోవాలని వెంటనే పట్టాలు ఇచ్చివేయాలని మనవిచేస్తున్నాను

నిజామాబాదు జిల్లావారు 18–2–1966 నాడు ఒక కరపత్రం–చాలెంజి చేస్తూ వేశారు– 80 లక్షలు గత ఆరేడేళ్లలో అక్కడ పటేలు, పట్వారీలు, తాసిల్దారుగారు–ఇది అన్యాయం, తాసిల్దారు విచారణ చేశారు– ఆ జిల్లాకు సంబంధంలేని వేరే అధికారులను పైనుంచి వేసి విచారణ చేయిస్తే తప్పకుండ ఋజువు చేయగలుగుతామని చాలెంజి చేస్తూ బహిరంగంగా కరపత్రము వేశారు ఈ 17 డిసెంబరునాడు బోధన్ తాలూకాలో ఇర్సులు నకలు కావాలని తాలూకా ఆఫీసులో దరఖాస్తు పెట్టారు అది ఇంతవరకు ఇవ్వలేదు Actual గా రకం ఎంతో దానిలో ఉన్నది ఆ విధంగా ఇవ్వకుండా అన్యాయము చేస్తున్నారు చెరుకువేస్తే మాగాణి సేద్యం చేసినట్లు, మాగాణివేస్తే ఖుష్కీ చేసినట్లు వ్రాసి ఎన్నో లక్షలు కాజేశారు ప్రభుత్వం ఇప్పటికైనా విచారణచేసి అలాంటి పద్ధతులు నిరోధిస్తూ ప్రభుత్వం ఆ డబ్బును రాబట్టాలని మనవిచేస్తున్నాను

[*Sri B Srirama Murthy* in the Chair]

శ్రీ వై పెద్దయ్య —అధ్యక్షా, ఈ డిమాండులో భూమిలేని పేదప్రజానీకానికి భూమి ఇవ్వటానికి అత్యవసర చర్యగా తీసుకోవలసినదిగా కలెక్టర్సుకు వ్రాసినామని చెప్పారు ఇవాళ దేవరకొండ తాలూకా ఆఫీసులో 4 వేల లావనీ కేసులు ఉన్నవి రెండువేలు 50–బి–కేసులు ఉన్నవి ఈ కేసులన్నీ పరిష్కరించటానికి ఆ తాలూకా ఆఫీసులో స్పెషల్ స్టాఫ్‌ను వేయాలని, ఆ కేసులన్నీ పూర్తి చేయాలని కోరుతూ మేము కలెక్టర్‌ద్వారా ప్రభుత్వానికి రిపోర్టు పంపించాము దీని విషయంలో అక్కడి కలెక్టర్‌ను, తహసీల్‌దార్‌ను సంప్రతించాము ఆ రిపోర్టు కాపీ మంత్రిగారికికూడ పంపించాము కాని ఈనాటివరకు ఆ కేసులన్నీ అట్లాగే తహశీల్ ఆఫీసులో పడి ఉన్నవి కాబట్టి మంత్రిగారు వెంటనే అక్కడ స్పెషల్ స్టాఫ్‌నువేసి వాటిని పూర్తిచేయిస్తున్నట్లు ఇక్కడ స్టేటుమెంట్ ఇవ్వాలని కోరుతున్నాను అక్కడ ఒక సంవత్సరములోపల నలుగురు తహశీల్‌దార్లు మారారు అందుచేత అక్కడ ఒక్కపనికూడ జరగటంలేదు లంచం ఇస్తేనే ఫైల్ కదలుతున్నది లేకపోతే లేదు అది రెండున్నర

లక్షల జనాభా కలిగిన తాలూకా ఏరియా అంత పెద్ద తాలుకాలో తహశీల్‌దార్స్ సంవత్సరానికి పలుగురు మారటంవల్ల, పనులు జరగకపోవటంవల్ల అక్కడి ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది అక్కడ చదువుకొనే పిల్లలకు ఇన్‌కమ్ సర్టిఫికేట్, మోతబరి సర్టిఫికేట్ తహశీల్‌దార్ స్వయంగా ఇవ్వవలసిన అవసరం ఉంది దానికోసం పిల్లలు, రైతులు తహశీల్ ఆఫీసు చుట్టూ తిరగలేక బేజారు అవుతున్నారు ప్రభుత్వం అక్కడ తరచుగా తహశీల్‌దార్స్‌ను మార్చకుండా, ఒక్కడినే శాశ్వతంగా అక్కడ ఉంచాలి డెండిగ ప్రాజెక్టుక్రింద నీరు రాకమునుపు బందోబస్తు చేశారు చేసిన తర్వాత నీరు వచ్చింది నీరు వచ్చినా, పోడి అయిన కొన్ని నెంబర్లకు అసలే నీరు ఎక్కడంలేదు లోయర్ భూములలో, గుంటలు ఉన్నచోట్ల, గుంటలు జాలువట్టి రైతులు రెండు గుంటలు దున్నినప్పటికీ, ఆ నెంబరుకు మింజావలె రకం—ఆ భూమికి మొత్తం శిస్తు వసూలు చేస్తున్నారు ఇది కలెక్టర్ దృష్టికి తెచ్చాను దీనిని ఏవిధంగా అయినా పోడుచేయించి, ఈ సర్వే నెంబరునుండి మినహా యించాలని చెప్పాను అది జరగటంలేదు రైతులనుండి మింజామలె రకాలు వసూలు చేస్తున్నారు చాలా అన్యాయం జరుగు తున్నది అక్కడ ఉన్న బందోబస్తువారికి వ్రాసి, అవి పాడుచేయించి ఆ నెంబరునుండి మినహాయించాలని మనవిచేస్తున్నాను అక్కడ మింజామలె కొన్నులు చాలా జరుగుతున్నవి దేవరకొండ తాలుకాకు స్పెషల్ స్టాఫ్‌మవేసి అక్కడి కేసులన్నీ పరిష్కరించి, ప్రజలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ కె వీరన్న (కోరుకొండ) —అధ్యక్షా, గత సంవత్సరం వర్షాలులేక ఏర్పడిన కరువువల్ల బాధపడే ప్రాంతాలన్నీ ముఖ్యమంత్రిగారు, రెవిన్యూమంత్రిగారు తిరిగి, ప్రజానీకాన్ని కలుసుకొని, ఆ ప్రాంతాలలోని పరిస్థితులు తెలుసుకొని వెంటనే తగుచర్యలు తీసుకొని, రెమిషన్ ఇచ్చేటట్లు ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రిగారిని, రెవిన్యూ మంత్రిగారిని అభినందిస్తున్నాను ఒక పట్టాలో 10 ఎకరాలుగాని, 20 ఎకరాలుగాని, 100 ఎకరాలుగాని ఒకే సర్వే నెంబరులో ఉన్నప్పుడు, దానిలో ఒక ఎకరమో, అర ఎకరమో, నూతివల్లనో బోదెవల్లనో ఊడ్చుకొని, మిగతా నెంబరు భూమి అంతా ఊడ్చకపోయిన పరిస్థితిలో—(ఈ విధంగా తక్కిన భూమి ఊడ్చకపోయినప్పటికీ) మొత్తము భూమికంతకూ రెమిషన్ లేకుండా పూర్తి శిస్తు వసూలు చేయాలని బోర్డు స్టాండింగ్ ఆర్డర్‌లో ఉన్నట్లు ఆఫీసర్స్ చెప్పి రైతాంగానికి సహాయం చేయటంలేదు ఈ రెమిషన్ రూల్సు ప్రభుత్వం మార్చి, రైతాంగం ఒకే నెంబరులో ఉన్న భూమిలో ఒక ఎకరము ఊడ్చినప్పటికీ, మిగతా భూములకు రెమిషన్ ఇచ్చేలాగున, ఎంత భూమి ఊడ్చారో ఆ భూమిమీద పంటనుబట్టి శిస్తు వసూలు చేసేటట్లు ఏర్పాటు చేయటము చాలా న్యాయము , అది ప్రభుత్వముయొక్క ధర్మమని భావిస్తూ, ప్రభుత్వం ఆవిధంగా అమెండ్‌మెంట్ తీసుకురావాలని కోరుతున్నాను

పంట పండని గ్రామాలలో, లాండ్ రెవిన్యూ రెమిషన్‌తోబాటు, సెస్‌కూడ వసూలు చేయకుండా ఆర్డర్స్ పాస్‌చేసి, కరువుతో బాధపడుతున్న రైతాంగానికి సహాయం చేయవలసినదిగా కోరుతున్నాను మెట్ట తాలుకాలలో, పల్లపు తాలూకాలలో మైనర్ ఇరిగేషన్ టాంక్స్ మేట వేసుకుపోయి, దానిలో నీరులేక, సాగుకు పెట్టటానికి వీల్లేకుండా పనికిరాకుండా ఉన్నవి అవి పాడుపడిన పరిస్థితిలో ఉన్న కారణంగా, ఆ చెరువుల లోతట్టు భూములను ఆయా గ్రామాలలోని పేదప్రజానీకం పది సంవత్సరాల నుండి, 20 సంవత్సరాలనుండి సాగుచేసుకొంటున్నారు ఆ భూములు వేరే ఇంకో నీటిమార్గంద్వారా

సాగు అవుతుంటే, ఆ భూములకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రతి సంవత్సరం వాటిపై పెనాల్టీలు విధిస్తూ పేద ప్రజానీకానికి సహాయం చేయకుండా ఉన్నారు ఎబాన్‌డెండ్ టాంక్స్‌లోని భూములను ఆ ఆక్రమణదారులకు పట్టాలు ఇచ్చి అధికాహారోత్పత్తికి ఆ ఆక్రమణదారులను ప్రోత్సహించవలసినదిగా కోరుతున్నాను

గ్రామాలలో ఇండ్లు కాలిపోయినపుడు–20 రు శిస్తుకు పైబడి చెల్లించే రైతులకు ప్రభుత్వం వారు ఇవ్వవలసిన గ్రాంట్ ఇవ్వటంలేదు దీనిని గురించి మొన్న ఏడవ తేదీన రెవిన్యూమంత్రిగారిని అడుగగా, రూల్సులో అది ఇవ్వటానికి అవకాశం ఉంది తప్పకుండా ఇస్తారని చెప్పారు కాని ఇంతవరకు రెవిన్యూ అధికారులు, 20 రు పైబడి భూమిశిస్తు చెల్లించే రైతులకు ఎవరికి గ్రాంట్ ఇవ్వటం లేదు కాబట్టి, ఆ విషయంలో ప్రభుత్వం ఇక్కడనుండి ప్రత్యేకమైన ఆర్డర్స్ పంపించి అవ్‌లాండ్స్‌లో ఉన్న రైతాంగానికి సహాయపడాలని కోరుతున్నాను

రెవిన్యూబోర్డు స్టాండింగ్ ఆర్డర్‌లో రైతాంగానికి రెమిషన్‌తోబాటు, కొంత కాంపెన్‌సేషన్ కూడ ఇచ్చే అవకాశం ఉన్నదని తెలియవచ్చింది ఎక్కువ పెట్టుబడి పెట్టి మధ్యలో వర్షాలు లేక, నీరులేక పంటలు పాడై, రైతాంగం నష్టపోయే పరిస్థితిలో ఆ పెట్టుబడినిబట్టి, రెమిషన్‌తోబాటు, ఆ కాంపెన్‌సేషన్‌కూడ వారికి ఇచ్చే పద్ధతి అవలంబించాలని కోరుతున్నాను రెవిన్యూబోర్డు స్టాండింగ్ ఆర్డర్‌లో ఉన్న విధానాన్ని అవలంబించి, రైతాంగానికి సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సి కె నారాయణరెడ్డి (పీలేరు) —అధ్యక్షా, గ్రామోద్యోగస్తుల విషయం ఈ డిమాండ్‌లో ఎక్కడా ప్రస్తావించబడలేదు గ్రామోద్యోగస్థులు ప్రభుత్వానికి వెన్నెముకవంటివారు వారిద్వారా ఎక్కువ పన్నులు వసూలు చేయగలుగుతున్నాము వారి ద్వారా గ్రామాలలో పరిపాలన కొంతవరకు చక్కవర్చగలుగుతున్నాము అటువంటివారి విషయంలో ఉన్నితన్ కమిటీ రిపోర్టులోని సిఫార్సులను ప్రభుత్వం ఏమాత్రం ఖాతరు చేయటంలేదు ఆ సిఫార్సులను అమలు జరపటంలేదు వారికి ఉన్నటువంటి వారసత్వపుహక్కుకూడ తీసివేశారు వారు ఇప్పుడు త్రిశంకుస్వర్గంలో ఉన్నారు వారి పరిస్థితి ఏదో ఒక విధంగాచేసి, వారి సర్వీసు కండిషన్స్ తయారుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

మా బద్వేల్ తాలూకాలో సగిలేటికి పడమటి ప్రాంతం ఇటీవల అసెంబ్లీకి వచ్చేముందుగానే తిరిగి వచ్చాను మొదటి పైరు సెనగకాయ పూర్తిగాపోయింది విత్తనంకూడ కాలేదు తిరిగి జొన్న వేసినారు జొన్న కొరకూడ పూర్తిగా పంటపోయింది పశువులకు తప్ప మనుష్యులకు తిండిగింజలు మాత్రంరావు పశుగ్రాసం వస్తుంది అటువంటి ప్రాంతాన్ని ఇంతవరకు కరువుప్రాంతంగా నిర్ణయించలేదు సగిలేటికి పడమటిప్రాంతం ప్రతి సంవత్సరం అదేమాదిరిగా తయారు అవుతున్నది అక్కడ నీటికి ఆధారమైన చెరువులు ఏమిలేవు రెవెన్యూ మంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు ఈ విషయం చెప్పినాను ఇంతవరకు కలెక్టరుగారు ఆ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా గుర్తించలేదు ఈ సంవత్సరమే దెబ్బతిన్నదా? ఎప్పుడూ ఇదే మాదిరిగా ఉంటుందా అని అడిగారు వర్షాధారంమీద ఉండే చెరువులు లేవు కాబట్టి ప్రతి సంవత్సరం దెబ్బతింటాయని చెప్పాను ప్రతి సంవత్సరం ఎండిపోయి కరువువస్తే అది కరువు క్రిందకురాదు ఈ సంవత్సరం దెబ్బతింటేనే కరువుక్రిందకు వస్తుందని ఆ కలెక్టరుగారు

అర్థం చెప్పినారు కాబట్టి ఈ విషయంకూడ మంత్రిగారు కలెక్టరుగారికి ఒక టెలిగ్రాముద్వారా అయినా, ఉత్తరంద్వారా అయినా వ్రాసి తెప్పించుకొని ఆ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా declare చేస్తారని ఆశిస్తున్నాను మా తాలూకాలో నగరిటి ప్రాజెక్టు ఉన్నది ఆ ప్రాజెక్టువల్ల 7 వేల ఎకరాలు వరి సాగులోకి వస్తుంది వరి సాగులోకి వస్తున్నదని తాలూకా అంతా ఎక్కడా కరువులేదని చెప్పుతున్నారు ఈప్రాంతాన్ని ప్రభుత్వం గుర్తించి అక్కడ రెమిషన్ ఇవ్వాలని కోరుతున్నాను నేను స్వయముగా పోయి ఆ ప్రాంతాలుచూచివచ్చినాను గ్రామ ఉద్యోగులు, తాసిల్దార్లు, R I లు అంతాకలిసి అక్కడ ఎక్కువ ఒత్తిడచేసి పన్నులు వసూలు చేస్తున్నారు కొన్ని ప్రదేశాలలో భూములనుకూడ వేలం వేస్తున్నారు పశువులను జప్తుచేస్తున్నారు అవి వెంటనే ఆపి ఆ ప్రదేశంలో సత్వరమే కరువు పనులు కల్పించాలి లేకపోతే వలసపోయే పరిస్థితిలోకూడ ఉన్నారు రెమిషన్ తక్షణమే ఇవ్వాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను ప్రజల శ్రమదానం 5% కు తగ్గించామని చెప్పుతున్నారు 33% ఉన్నది 5% కు తగ్గించామని చెపుతున్నారు దానిని ఆధారం చేసుకొని కొంతమంది G O ను అపార్థం చేసుకొని, 5% Uniform గా పెట్టినారు మాకు ఈవిధిరిగా ఉత్తరువు వచ్చినదని full grant యిచ్చేవికూడ 5% కు తగ్గించి ఇస్తున్నారు 33% శ్రమదానం 5% కు reduce చేసినాము అని చెపితే వాళ్ళు ఇట్లా uniform గా, full grant ఇచ్చేవికూడ 5% తగ్గించమన్నారు అని తగ్గించి యిస్తున్నారు శ్రమదానం వాటిల్లో కూడ తీసుకుంటున్నారు బావులకు కూడ full grant యిచ్చేవాటికి $16\frac{1}{2}\%$ తగ్గించి bills యిస్తున్నారు ఇది గుర్తించి ప్రభుత్వం వెంటనే clarification orders జారీ చెయవలెనని నేను కోరుతున్నాను బంజరు భూములు పట్టాలకు యిస్తాము అంటున్నారు ఈ పట్టాలు యివ్వడం అంతా కన్నీరు తుడిచినట్లుగానే ఉన్నది ఆ పట్టాలు conditions పెట్టి యిస్తున్నారు అవి mortgage చేయకూడదని lease కు యివ్వకూడదని పెడుతున్నారు భూములు లేనివారికి పేదవారికి యిస్తున్నారు కావలసింది అదే, కాని ఆ భూములు ఆయకం పెట్టుకొని ఎక్కడైనా అప్పు తెచ్చుకుందాము అనుకున్నా conditional pattas కాబట్టి ఎవరు యివ్వరు ప్రభుత్వం mortgage చేసుకొని డబ్బు యివ్వరు Reclamation చేయించ కొవాలన్నా, బావులు త్రవ్వించుకోవాలన్నా ఆ భూములవల్ల డబ్బు పుట్టలేదు కాబట్టి అవి ఏస్థితిలో ప్రభుత్వం వారు యిచ్చినారో అదే స్థితిలో అవి పడి ఉన్నాయి గాని అవి అభివృద్ధికి రావడం లేదు కాబట్టి conditional pattas పూర్తిగా తొలగించి full power pattas యిచ్చి వారికి సహాయ పడవలెనని కోరుచున్నాను ఈ పట్టాన్ యివ్వడంలో చాల జాప్యం జరుగుతున్నది చాలమంది హరిజనులు, రెండు సంవత్సరాల క్రితం పెట్టుకున్నా మాకు పట్టాలు రాలేదని చెప్పుతున్నారు ప్రతి తాసిల్దారుకు, ప్రతినెలకు యింత target అని fix చేస్తేగాని వారు పట్టాలు యివ్వరు లేకపోతే వారికి డబ్బులు కావాలి కాబట్టి reject చేస్తారు అందుచేత target fix చేస్తే తప్పకుండా చేస్తారు Tank beds లో permission యిస్తున్నాము అన్నారు ఈ సంవత్సరం permission యిస్తాము అన్నారుగాని యింతవరకు permission యివ్వలేదు permission యిచ్చి పైరు వేస్తే రెండు నెలలకు వర్షం వస్తే మునిగి పోతుంది వాళ్ళు వేసుకొన్నది వృధా శ్రమ తప్ప ఎలాటి లాభం లేదు కాబట్టి ఒక సంవత్సరం కాకుండా మూడు సంవత్సరాలు, అయిదు సంవత్సరాలు వరుసగా tank beds లో cultivate చేసుకొనే దానికి permission యివ్వవలెనని కోరుతున్నాను ఒక సంవత్సరం యిచ్చినందు ల్ల

లాభం లేదు ఎవరూకూడ ధైర్యం చేసి దనిలో దిగి పైరు వెనుకోరు Tank beds లో బావులు త్రవ్వించుకొనే దానికి యిస్తాము అంటున్నారు ఏ రైతు కూడ tank beds లో బావి త్రవ్వించు కోరు ఎందుకంటె Floods వచ్చినప్పుడు ఆ బావి పడపోవడం, మునిగి పోవడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం వారె అక్కడి బావులు త్రవ్వించి నీరులేని సమయాంలో ఆ బావికి oil engines గాని ఏదైన పెట్టి water supply చే అధికంగా ఎకరాను యింత అని వసూలు చేసుకుంటే రైతులు యిచ్చే దానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి ప్రభుత్వం వారే tank beds లో బావులు త్రవ్వించి oil engines పెట్టి నీళ్లులేని సమయాలలో supply చేసి అదికమైన పన్ను వసూలు చేసుకొన్నా ఫరవాలేదు ఆ మాదిరి శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను ప్రతి పంచాయితీకి ఒక చౌక డిపో నెలకొల్పాలని కోరుతున్నాను Town లో అక్కడ యిక్కడ దొరుకుతాయి పల్లెటూళ్లలో గ్రామాలలో బియ్యం దొరకడం లేదు అక్కడి ప్రతి పంచాయితీకి ఒక చౌకడిపో పెట్టాలని యింతకు ముందు మేము కొన్ని proposals కూడ పెట్టినాము దానిని గురించి ప్రభుత్వం ఏమి అనుకోలేదు ఇప్పటికైనా ప్రభుత్వం చౌకడిపోలను నెలకొల్పాలని కోరుతున్నాను రెవెన్యూ బోర్డు అనేది గవర్నమెంటుకు కలెక్టరేట్‌కు మధ్య post office మాదిరి పని చేస్తున్నది ఇది అనవసరం ఇక్కడ మూడు వేలు నాలుగు వేలు జీతం తీసుకునే ఉద్యోగులు దండుగకు పడి ఉన్నారు కాబట్టి దానిని పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను Joint pattas అత్యవసర పరిస్థితి పేరు పెట్టుకొని చాల delay చేస్తున్నారు అత్యవసర పరిస్థితి యింకా తొలగించలేదు అనుకోండి Centre నుంచి తీసివేస్తాము అనే proposals ఉన్నాయి కాబట్టి ఈ సంవత్సరం joint pattas పని చేపట్టి త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను ఈ పరిపాలనలో రెవెన్యూ బోర్డుకు ఎక్కువ అధికారాలను పెట్టి ఎక్కువ డబ్బును దుర్వినియోగం చేస్తున్నది డబ్బు ఖర్చు చేసినా దాని నుండి పని ఏమి జరగడం లేదు పరిపాలనకు కావలసిన డబ్బు ఎక్కువ అవుతున్నది ప్రజలపైన ఈ డబ్బు అంతా పడి పన్నుల భారంతో క్రుంగిపోతున్నారు కాబట్టి staff ను తగ్గించి Administrative Reforms Committee చెప్పిన మోస్తరుగా పరిపాలన సమర్థవంతంగా చేయాలని కోరుతూ నేను శలవు తీసుకుంటున్నాను

శ్రీ కె గోవిందరావు —అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు యిచ్చిన ఉపన్యాసం ఏమి ఉత్సాహం కలిగించడంలేదు Tenancy చట్టం లాంటిది ఎట్లాగు వెనక్కు వెళ్లి పోయినదని ప్రజలు ఒక విధంగా reconcile అయిపోతున్నారు కనీసం commit అయి తప్పనిసరిగా చేస్తాము అన్నవి కూడ జరగక పోవడం, చాల disappoint గా ఉన్నదని మాత్రం నేను చెప్పక తప్పదు మొదటిది జాయింట్ పట్టాల విభజన చేస్తాము అని చెప్పారు గవర్నమెంటుకు ఏమి ఖర్చులేదు రైతుల దగ్గర మంచి రాబడతారు రైతుల దగ్గరనుంచి రాబట్టే డబ్బు విషయంలో గవర్నమెంటుకు ఒక నయాపైస ఖర్చు కాకుండా ఉన్న సందర్భంలో ఏ కారణం చేత ఈ విధంగా delay అవుతున్నదనేది House ను confidence లోకి తీసుకొని చెప్పకపోతే మాత్రం ఈ సమస్య పరిష్కారం కాదేమోనని నాకు అనిపిస్తున్నది ఎంత బాధ ఉన్నదో అందరికీ తెలునును Estate ప్రాంతాలలో ఎంత చిక్కుగా ఉన్నదో శిస్తు ఎలా వసూలు కావడం లేదో, ఎంత యిబ్బందిగా ఉన్నదో అందరికీ తెలును ఆటువంటి సందర్భంలో మీకు వచ్చిన real difficulty ఏమిటి ? ఒక్క దమ్మిడి గవర్న మెంటుకు ఖర్చు కాకుండా చేయడానికి అవకాశం ఉన్నప్పుడు ఈ staff వేయడంలో ఉన్న యిబ్బంది

ఏమిటి అని అడుగుతున్నాను Pass Books గురించి చాల కాలం నుంచి చెప్పుకుంటున్నాము ఆ చరణలో జరగడం లేదు చాలమంది మిత్రులు మాట్లాడారు ఎక్కువ చెప్పడానికి అవకాశంలేదు చేయడానికి అవకాశం ఉండి, రైతు డబ్బు యిచ్చుకోడానికి సిద్ధంగా ఉండి, దమ్మిడి ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సిన అవసరం లేని సందర్భాలలో కూడ ప్రభుత్వం యిచ్చిన హామీలను అమలు జరపకపోతే ఈ గవర్నమెంటులో ఏమిలోపం ఉన్నదో నాకు అర్థం కావడం లేదు అది ఇప్పటికైనా సభవారందరికీ తెలియజేస్తే నేను చాల సంతోషిస్తాను మన రాష్ట్రంలో బర్మా కాందిశీకులు షుమారు 23 వేల మంది నిర్ధనులై ఉన్నారు మన రాష్ట్రంలో ఏ రకమైన సంబంధ బాంధవ్యాలు లేకుండా, ఒకవేళ ఉన్నప్పటికీ వాళ్లను పోషించేవారు ఎవరూ లేనటువంటి నిస్సహాయ పరిస్థితిలో ఉన్న బర్మా కాందిశీకుల విషయమై ఈ ప్రసంగంలో కొంత relief యిచ్చాము అని, Rs 15 lakhs sanctioned for disbursement for loans అన్నారు రెండు వేల రూపాయల చొప్పున loans యిస్తాము అన్నారు సంతోషమే Sanctioned for disbursement అంటే–disbursement కొంత అయినట్లా, పూర్తి అయినట్లా లేకపోతే కాలేదనా అనే విషయము మాకు స్పష్టం కాలేదు నాకు తెలిసినంతవరకు చాల చోట్ల కాలేదు అనేక applications యిప్పటికే వచ్చి ఉన్నాయి ఆ applications యింతవరకు sanction కాలేదు One year అయినప్పటికీ sanction కాలేదని ప్రభుత్వానికి complaints వచ్చి ఉన్నాయి మంత్రిగారు చెప్పిన ప్రకారం 15 లక్షల రూపాయలు మంజూరు చేస్తే, అది ఒకవేళ యిచ్చినప్పటికీ 750 కుటుంబాలకు యివ్వడం సాధ్యం అవుతుంది మిగిలిన 7,8 వేల కుటుంబాలకు తక్కువ కాకుండా ఉన్న బర్మా కాందిశీకులకు కావలసిన relief యివ్వడానికి—Election సంవత్సరం కాబట్టి ఏదో కొంత కళ్ల తుడుపుగా చూపించడమా అనేది ఆలోచించాలి నిజంగా వారు చాల బాధకరమైన పరిస్థితిలో, నిస్సహాయమైన పరిస్థితిలో ఉన్నారు రిక్షా కొనుక్కోడానికి, వ్యాపారం చేసుకోడానికి loans యివ్వడానికైనా ఈ 15 లక్షలను కనీసం రెండు రెట్లు అయినా పెంచకపోతే ఏ మాత్రం కూడ సరిపోదు అని నేను అనుకుంటాను Lands యిప్పిస్తాము అంటున్నారు Lands యివ్వాలంటే application పెట్టుకోమన్నారు Application పెట్టుకున్నా military వాళ్లకు యివ్వాలని రెవెన్యూ అధికారులు చెపుతున్నారు వీళ్ల సంగతి ఏమిటంటే వాళ్లను చూపిస్తున్నారు వాళ్లకు యివ్వవలసివస్తే వీళ్లను చూపి మొత్తంమీద యివ్వడం లేదు Employment విషయంలో 14 లక్షం 68 వేలు పెట్టి విశాఖపట్టణంలో ఏదో ఒక స్కీము formulate అయింది అన్నారు Formulate అయింది ఎప్పటికి అమలులోకి వస్తుందో తెలియదు ఎంతమందికి అందులో employment దొరుకుతుందో తెలియదు ప్రభుత్వం serious గా ఆలోచించాలి ఇంతనామమాత్ర సహాయంతో ఈ సమస్య పరిష్కారంకాదని మనవి చేస్తున్నాను

తరువాత, ఎబాలిషన్ ఆఫ్ ఎస్టేట్సు గూర్చి కూడా ఈ సందర్భంలో చెప్పవలసి వున్నది ఇంకా కొద్దిగానే, 90 వరకూ వున్నాయి అన్నారు ఏ రకమైన తగవు లేనివి 90 మాత్రమే వున్నాయి ఇవి కూడా యింకా వుండవలసిన అవసరమేమిటి? ఎందుకని ప్రభుత్వం వేగంగా చేయడం లేదు అని అడుగుతున్నాను నాకు తెలుసును—మా జిల్లాలో కొన్ని గ్రామాలు వున్నాయి—తీసుకొన డానికి చాలా యిబ్బందులు పడుతున్నారు గవర్నమెంటు గ్రామాలలోని శివార్లు, ఖండ్రికల గూర్చి కూడా ఎప్పటి నుండో ప్రామిస్ చేస్తున్నారు వారికి కనీసం ఇనాం ఎబాలిషన్ ఆక్టు

అయినా అమలు జరిపి, గవర్నమెంటుకు డబ్బు ఖర్చు లేకుండా, కాంపెన్‌సేషన్ లేకుండా రద్దు చేస్తారేమో వనుకుంటే ఆచరణలో మాత్రం ఏమీ జరగడంలేదు సర్వే ఆపరేషన్సు సుమారుగా అయిపోయినవన్నారు అది ఎంతవరకు కరెక్టో నేను చెప్పలేను టేకెన్‌ఓవర్ ఎస్టేట్సులో చాలా భాగం అయిపోయింది 50 స్క్వేర్ మైల్సు మాత్రమే మిగిలి వుంది అన్నారు ఆ ఫిగర్సునుఎంతవరకు కరెక్టో ఆలోచించవలసి వున్నది ఎందుకంటే—ఫారెస్టు ఏరియావుంది బహుశా దానివి కలవకుండా యిది చెబుతున్నారా ? ఈ ప్రాంతాలలోని రైతాంగం కొన్ని యిబ్బందులను ఎదుర్కొంటున్నారు మా జిల్లాకు సంబంధించి, సెటిల్‌మెంటు ఆపరేషన్సు విషయమై అనేకసార్లు చెప్పాము ఒకసారి కాదు అనేకసార్లు చెప్పాము ఈ ఎస్టేటు ప్రాంతాల గూర్చి, కారణాలు ఏమి వున్నప్పటికీ, తప్పుడు రికార్డు తయారయింది శిస్తు వసూళ్లకు గ్రామాలకు వెడితే రైతులు డిమాండు నోటీసులు అడుగుతున్నారు డిమాండు నోటీసులను ప్రిపేర్ చేయలేని స్థితిలో గ్రామాధికారులు, తహసిల్దారులు వున్నారు ఒక్క రైతుకు కూడా డిమాండు నోటీసు యివ్వలేరు ఎందుకంటే వారు కోర్టుకు వెడతారు అన్నీ తప్పులే మేము అనేక సార్లు చెప్పాము వీటిని రెక్టిఫై చేయాలి ఇవాళ కాకపోతే రేపయినా ఈ డైగ్లాట్స్ అన్నీ అచ్చు వేయడానికి కొన్ని లక్షల రూపాయిలు ఖర్చు అవుతుంది, చేసేదేదో త్వరగా తయారు చేయడం మంచిదని చెబుతున్నాను ఎంత చెప్పినప్పటికీ, ఆచరణలో మాత్రం రెక్టిఫికేషన్‌కు ప్రయత్నాలు జరగడం లేదని మనవిజేస్తున్నాను

చివరిగా, అడిషనల్ ఎసెస్‌మెంటు అక్టు గూర్చి ఒకటి మాత్రం మనవి జేస్తాను ఆచరణలో మాత్రం వారికి తోచిన నిర్వచనం యిస్తూ, కాబూలీ పద్ధతిలో వసూలు చేయడం మాత్రం న్యాయం కాదని చెబుతున్నాను ఇంతకుముందు ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగింది నాగావళి ప్రాజెక్టు క్రింద పది వేల ఎకరాలు వుంది అక్కడ ఒక పంటకు నీళ్లు యిస్తూ, రెండు పంటలకు నీళ్లు యిస్తున్నట్లుగా, డబుల్‌క్రాప్ వెట్‌లాండ్‌కు కావలసిన వెట్‌రేట్ వసూలు చేయడం ధర్మమా ? అని అడుగు తున్నాను 20 రూపాయిలు వసూలు చేయవలసిన చోట 30 రూపాయిలు వసూలు చేయడం న్యాయమా ? అని అడుగు తున్నాను

ఇంక, రెమిషన్ విషయం వున్నది డ్రై లాండ్సులో కూడా యివ్వాలని మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం కాని, వారు దానిని అమలులో పెట్టినదీ, లేనిదీ కూడా చూడవలసి వున్నది మా జిల్లాలో మాత్రం అమలు జరగడం లేదు, వారు ఆర్డర్సు యిచ్చారో, లేదో తెలియదు ఏదో సాకు చెప్పి, డ్రైలాండ్సులో రెమిషన్ యివ్వడం లేదు ఇటువంటి వాటిని గూర్చి ఆలోచించి, సరిదిద్దడానికి ప్రయత్నిస్తారని నమ్ముతూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె బాబూరావు (పోలవరం) —అధ్యక్షా, ఈ డిమాండుపై మాట్లాడుతూ కొన్ని ముఖ్యమైన విషయాలను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకు రావలయు ననుకుంటున్నాను పోలవరం తాలూకాలో దాదాపుగా ఎనిమిదివేల ఎకరాల బంజరుభూమి వున్నట్లు, అందులో నుండి దాదాపుగా నాలుగు వేల ఎకరాలు పోలవరం తాలూకాలోని గిరిజనుల నివేశన స్థలాలకొరకు రిజర్వు చేసినట్లుగా యిందులో వున్నది కాని, యింతవరకు ఒక జీలుగుమిల్లి ఫిర్కాలో ఒక్క ఎకరం కూడా వారికి పట్టా యివ్వలేదు ఇప్పుడు యింకొక కొత్త పరిస్థితి ఏర్పడినది గిరిజనులకు ఆ భూములపై పట్టాలు యివ్వక పోవడమేగాక, ఏజన్సీ ప్రాంతంలో నివసించని గిరిజనేతరులకు ఆ భూములను

ఆదర్శక్షేత్రాలుగా యున్నట్లు తెలుస్తున్నది మంత్రిగారు ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు వారు చెప్పుకొనడం కూడా జరిగినది అధికారులను పిలిపించి కనుక్కుంటామన్నారు, తగు చర్యలు తీసుకుంటామన్నారు కాని, ఆ ప్రయత్నం అక్కడ కొనసాగుతూనే వున్నది కాబట్టి, మంత్రిగారు యిప్పటికైనా ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని బయటి వారికెవరికీ ఈ భూములు యివ్వకుండా గిరిజనులకు ప్రత్యేకించబడిన ఈ భూములపై వారికే పట్టాలు యిచ్చే ప్రయత్నం వెంటనే చేయవలసినదిగా తమ ద్వారా వారిని కోరుతున్నాను

అదేవిధంగా, టేకెన్ ఓవర్ గ్రామాలలో (ఎస్టేటు గ్రామాలలో) చాలా భాగం సర్వే అయిపోయినట్లుగా చెప్పారు కాని, పోలవరంలోని గూటాల కూడా టేకెన్ ఓవర్ ప్రాంతం అక్కడ ఇంతవరకు అట్టి కార్యక్రమమేమీ తీసుకొనలేదు తద్వారా, అక్కడ రైతాంగం పంచాయితీ సమితినుండిగాని, ఇతరత్రాగాని ఋణాలు ఇతర సౌకర్యాలు పొందడానికి వీలులేకపోతున్నది అక్కడ వుండే గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చే సహాయంలో పైసం ఎత్తుకూడా పొందడానికి అవకాశం లేకపోతున్నది అందువలన, వెంటనే, టేకెన్ ఓవర్ విలేజెస్‌లో సర్వేకార్యక్రమం పూర్తి చేయించాలనికూడా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను

మాల్‌గుజారీ, ముఠాదార్లు శ్రీకాకుళం జిల్లాలోను, తెలంగాణా ప్రాంతంలోను వున్నారని చెప్పారు వెస్ట్ గోదావరి ఏజన్సీ ప్రాంతంలో ఇజారాదార్లని కొంతమంది వున్నారు వీరు గవర్నమెంటుకు, రైతాంగానికి మధ్యదళారీలుగా వుంటున్నవారు ఈ ఇజారాదార్లనుకూడా రద్దుచేసి, రైతులకు సక్రమమైన హక్కులను ఏర్పాటు చేయవలసినదిగా కూడా కోరుతున్నాను మంత్రిగారి పర్యటనలో, పశ్చిమ గోదావరి జిల్లాలో, ఏజన్సీ సివిల్‌వర్క్సు గూర్చి విజ్ఞప్తి చేయడం జరిగింది గత ఆరు నెలలుగా ఈ సివిల్ వర్క్సు జిల్లా పరిషత్తుకుగాని, పి డబ్ల్యు డి కి గాని, ట్రాన్స్‌ఫర్ చేయమని చెప్పడం జరుగుతున్నది ఇంతవరకు జరగలేదు డిశంబరు 20వ తారీఖున, పోలవరం తాలూకాలో మంత్రిగారు పర్యటిస్తున్నప్పుడు, మంత్రిగారు స్వయంగా చెబుతూ ఇవి డిస్పాచ్ చేశామని, ఈ పాటికి ట్రాన్స్‌ఫర్ అయిపోయి వుంటుందని అన్నట్లుగా చెప్పారు మేము ఎంక్వయిరీ చేస్తే మాకు ఆర్డర్సు రాలేదు అంటున్నారు పోలవరం తాలూకాలో బుట్టాయిగూడెం సమితి హెడ్ క్వార్టర్సునుండి మెయిన్‌రోడ్డు జంగాయిలంచమీదుగావుంది అక్కడ సైకిలుమీదుగాకూడా దాదాపు ఆరుమైళ్ళు వీలులేకుండా వుంది ఆరోడ్డు మంత్రిగారిని వెంటనే ఆ విషయమై చర్యతీసుకొనవలసినదిగా కోరుతున్నాను

ఎస్టేట్సు, ఈనాములు, అగ్రహారాలు రద్దుచేసినట్లుగా చెప్పారు గోవిందరావుగారు చెప్పినట్లుగా వెస్టు గోదావరిలో ఇంకా కొన్ని ఈనాములు గ్రామాలు, అగ్రహారాలున్నాయి హైకోర్టుస్టే, ఇతర కారణాల మూలంగా స్వాధీనం చేసుకోలేదని చెప్పారు దీనివలన అక్కడ రైతాంగంపై దౌర్జన్యంచేసి పంటనంతా పట్టుకుపోవడం జరుగుతున్నది ఇటువంటి దౌర్జన్యాలు జరుగకుండా చూడవలసినదిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సి హెచ్ గంగిశెట్టి (అల్లవరం) —అధ్యక్షా, రెవిన్యూశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను ఇంతకుముందు మాట్లాడిన గౌరవసభ్యులు పట్టాలూ, చట్టాలూ వాటి గూర్చి విపులంగా మాట్లాడారు నేను ఒకటి రెండు చిన్న విషయాలు మాత్రం తమద్వారా మంత్రిగారికి మనవిచేసుకుంటాను

మా సెంట్రల్ డెల్టాలో సోషల్ వెల్ఫేర్ ఇళ్ల స్థలాలకొరకు కొంత డబ్బు కేటాయిస్తున్నారు. ఆ కేటాయింపు పది పదిహేనువేలవరకు చేస్తుండడంవలన అందరికి, సంపూర్ణంగా, ఇళ్ళ స్థలాలు ఇవ్వలేకపోవడం జరుగుతున్నది దాదాపుగా 50, 60 సంవత్సరాలుగా గ్రామ కంఠం భూములలోవుంటూ ఇంతవరకూ పట్టాలు లేక వారు చాలా ఇబ్బందులు పడడం జరుగుతున్నది గ్రామ కంఠాలలో వుంటున్న వీరికి తక్షణమే పట్టాలు ఇప్పించాలని మేము రెవిన్యూ డిపార్టుమెంటును అనేకసార్లు కోరుతూ వచ్చాము మా ప్రాంతంలో గ్రామకంఠాలలో ఇప్పటికీ ఖాళీ స్థలాలువున్నవి అవి కావాలని కోరిన షెడ్యూలు కులాలవారికి వెంటనే పట్టాలు ఇప్పించి నివేశన వసతి కల్పించవలసినదిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

బర్మా కాందిశీకుల విషయమున్నది లోగడవారి వృత్తికి సంబంధించిన పరికరాలు ఇచ్చి, ఏర్పాట్లు చేయమని ఆర్డర్లు ఇచ్చారు మా ప్రాంతంలో అదే విధంగా పరికరాలు ఇస్తూ వచ్చారు కాని, వారి ఉద్దేశమంతా వర్తక వ్యాపారాలు చేసుకోవాలని వుంటున్నది వారు ఇదివరకు చేసుకుంటూ వచ్చిన వృత్తికి సంబంధించి ఇక్కడ కూడా చేసుకోవచ్చునని అందుకు సంబంధించి వసతులు కల్పిస్తున్నప్పటికీ, వారి అభిప్రాయాలు వేరుగా వుంటున్నవి

ఉదాహరణకు కొబ్బరివర్తకం చేసుకోవాలనుకునేవారికి కొబ్బరికాయ కొని ఇవ్వాలంటే వారికి లాభం వుండదు డబ్బు ఇస్తే తక్కువ రేటుకు చిల్లరగా కొనుక్కొని ఎక్కువకు అమ్ముకొని లాభం సంపాదించుకోడానికి అవకాశం వుంటుంది కాబట్టి బర్మా కాందిశీకులకు పరికరాలు ఇవ్వడంకంటే డబ్బురూపంగా ఇవ్వడం చాల ఉత్తమమైన మార్గమని మేము అనుభవంద్వారా గమనించాము అది మీద్వారా మంత్రిగారికి విన్నవించు కుంటున్నాము మా ప్రాంతాలు ఫిబ్రవరి 10, 11 తేదీలలో గౌరవనీయ పబ్లిక్ వర్క్సు శాఖమంత్రిగారిని తీసుకువెళ్లి చూపించాము అప్పటికికూడ సెకండ్ క్రాప్‌కు నీరుపోక, గుల్లలుపెట్టి, ఆయిల్ ఇంజన్స్‌పెట్టి చేలలోకి నీరు తోడుకునే దుస్థితి మా ప్రాంతంలో వుంది మురుగు కాలవలకు ప్రొవిజనులేకు పోవడంవల్ల, రెమిషను ఇవ్వవలసిన పరిస్థితి వుండడంవల్ల గవర్నమెంటుకు రెవిన్యూ నష్టం జరుగులోంది ఈ విషయం ఎన్నోసారులు మనవిచేశాను మరల తమద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను మురుగు కాలవల విషయమై సత్వరచర్యలు తీసుకొని బాగుచేయిస్తే అధిక పంటలు పండడానికి, రెవిన్యూ నష్టంలేకుండా వుండడానికి వీలుగా వుంటుందని మనవిచేస్తున్నాను ఫీల్డు లేబర్ కోఆపరేటివ్ సొసైటీలకు లంక భూములు ఇచ్చే పరిస్థితివుంది వారు చదువు సంధ్యలు లేనివారు కావడంవల్ల దరఖాస్తులు పెట్టుకోవడంలో ఫిబ్రవరి 20వ తేదీలోపల పెట్టవలసింది మరచిపోయిగాని, వ్రాసపెట్టే మనుషులు దొరకకగాని, 4—5 రోజులు లేటుగా పంపించారని వారికి భూములు ఇవ్వకపోవడం సరైనదికాదు 7—8 సొసైటీలున్నాయి క్రిందటి సంవత్సరం రెవిన్యూమంత్రిగారి దృష్టికి తెచ్చాము అయినప్పటికీ, జనరల్ పాలసీ నిర్ణయం చేశాము అందుచేత ఈ సంవత్సరానికి యివ్వబడదు అని రిజెక్టు చేయడం జరిగింది వారికి అనుకూలమైన ఏర్పాట్లు చేయించవలసిందని కోరుతున్నాను ఆ లంకభూములను ఆ సొసైటీలు 30—37 సంవత్సరాల నుంచి సాగుచేసుకుంటున్న పరిస్థితులలో నాలుగురోజులు లేటుగా దరఖాస్తు పెట్టారనే కారణంతో ఆ లంకలు ఇవ్వకూడదని ఉత్తరువులు ఇస్తే వారు ఎంత నష్టపోతారో గౌరవమంత్రిగారికి తెలియని విషయంకాదు వచ్చే సంవత్సరానికైనా వారికి అవకాశం కలిగించాలని కోరుతున్నాను లంకల భూములను

5 వం లకు కౌలుకు ఇవ్వడం కోసం ఆర్డర్సువేశారు కనుక గౌరవనీయమంత్రిగారిని ఈ విషయంలో అభినందిస్తూ, ఈ అవకాశమిచ్చిన తమకు ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్ ప్రసాదరావు (ఖమ్మం)—అధ్యక్షా, ఈ రెవిన్యూ పద్దుపైన చర్చలలో మాట్లాడిన అందరూకూడ రెవిన్యూ బోర్డును రద్దుచేయాలని చెప్పారు అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీలో యీమంత్రిగారున్నారు వారుకూడ యీ మాత్రాన్ని అంగీకరించారు యూనానిమస్‌గా రిపోర్టు వచ్చినతరువాత రద్దు చేయడం విషయం వుంది పాత యుగాలనాటి, బ్రిటిష్‌వారి, అంతకుముందునుంచీ వున్నదానిని రద్దుచేసి అడ్మినిస్ట్రేషన్ డైరెక్టుగా సెక్రటేరియట్‌నుంచి, మంత్రివర్గంనుంచి రావడం అనేది జరిగితే ప్రజాప్రతినిధులతో నేరుగా సంబంధాలు పెట్టుకోడానికి, గ్రీవెన్స్ పరిష్కారం చేసుకోడానికి వీలుంటుందనే అభిప్రాయం ఇంత బలంగా వున్నప్పుడు ప్రభుత్వం దానిని అమలుచేయడానికి ఎందుకు జాగుచేస్తున్నదో తెలియడంలేదు ఈ సంవత్సరం అయినా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అంటే అదికూడ జరగలేదు ఈమధ్య ప్రశ్నోత్తరాల సమయంలో ఆలోచనలో వుందనేమాటకు మించి మంత్రిగారు ఒక్క మాటకూడ అదనంగా చెప్పడానికి నిరాకరించారు దీనినిబట్టి ప్రభుత్వం ఆ రిపోర్టును కనీసం ఈ భాగానికి సంబంధించినంతవరకు అయినా కోల్డ్‌స్టోరేజిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తోంది అనుకోవలసి వస్తోంది ఇప్పుడైనా శాసనసభలో, ప్రజలలోవచ్చిన అభిప్రాయాన్ని గమనించి అంగీకరించాలని కోరుతున్నాను లాండ్ రెవిన్యూ అడిషినల్ అసెస్మెంటు ఆక్టుకు సంబంధించినంతవరకు మన రాష్ట్రంలో రైతాంగంలో ఇది చాల తీవ్రమైన వ్యతిరేకతకు దారితీసిన సంగతి పెద్దెత్తున ఆందోళన జరిగిన సంగతి, ప్రభుత్వం ఆ ఆందోళనను తిరగగొట్టి ప్రజాభిప్రాయాన్ని మన్నించకుండావున్న సంగతి తమ అందరికీ తెలిసినదే అయితే, ఇప్పుడు ఇది ప్రజలకు వ్యతిరేకమైనదే కాకుండా, చట్టమైన పరిపాలనకు కూడ, వ్యతిరేకమైనదని హైకోర్టులో తీర్పు చెప్పబడిన తర్వాత ప్రభుత్వం నేరుగా ఈ చట్టాన్ని రద్దుచేయడం అవసరమని నేను అనుకుంటున్నాను ప్రభుత్వం దానినికూడ నిరాకరించి అదే రూపంలో సుప్రీంకోర్టుకు పోయి సప్పటికీ ఈలోపల వసూలు చేసేడబ్బుకు వేరే రూపంలో రసీదులు ఇవ్వకుండా కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా పోవడం జరుగుతోంది ప్రభుత్వం ఇప్పుడైనాసరే ఈ లాండ్ రివిన్యూ సిస్టమును పునరాలోచించవలసిన అవసరంవుంది శాసన సభలోను, బయట ప్రజలలోను, కోర్టులలోనుకూడ పెద్ద వ్యతిరేకత వచ్చిన తర్వాత పునరాలోచన చేయవలసిన అవసరం వచ్చింది కాని, నాకు ఒకటి అర్థం కావడంలేదు కేంద్రప్రభుత్వం ఇన్‌కంటాక్సు వేస్తోంది రాబడిలో ఒక పరిమితివరకు అసలు పన్నులేదు అంతకు మించిన రాబడిపైన పన్ను వేస్తున్నారు రు 3,600 పరిమితిని ఈమధ్య ఇంకా పెంచినట్లు వున్నారు అయితే వ్యవసాయదారుల, భూములుగలవారి పాపం ఏమిటో తెలియదు కాని ఒక ఎకరం రెండు ఎకరాలువుండి వందరూపాయల ఆదాయం వచ్చినాకూడ ప్రభుత్వానికి పన్ను చెల్లించుకోవలసిందే మన రాజ్యాంగం క్రింద, చట్టాలక్రింద అందరికీ సమంగానే వుండాలనే ఆర్టికల్‌కు కూడ విరుద్ధమైనది ఇది ఏవిధంగా చూచినా మన లాండ్ రెవిన్యూ విధానాన్ని ప్రభుత్వం మార్చవలసిన అవసరంవుంది మనదేశంలో వున్న అన్ని రకాల పౌరులకు ఒకేవిధమైన పద్ధతి ప్రవేశపెట్టవలసిన అవసరంవుంది టోటల్‌గా దీనిని పునఃపరిశీలించవలసిన అవసరంవుంది ప్రస్తుతం ఈ అడిషినల్ అసెస్మెంటు ఆక్టు అమలు జరపకుండా వుండాలి ప్రభుత్వం చట్టాలు చేస్తోంది ప్రజల ఆందోళన పురస్కరించు కొని—మనరాష్ట్రంలో భూమి సీలింగు చట్టం అమల్లోవుంది తెలంగాణాలో ఇదివరకే చట్టం వుండి

అమలు చేయలేదు ఆంధ్ర ప్రదేశ మొత్తానికి ఒక చట్టం తెస్తామన్నారు 1961 జూన్ నుంచి ఒకేచట్టం అమల్లోవుంది ఇప్పటికి 5 సంవత్సరాలు గడిచాయి ఈమధ్య ప్రశ్నోత్తరాల సందర్భంలో మంత్రిగారు ప్యూసరు ఎక్విజిషన్స్ విషయంలో ఈ చట్టం అమలు చేస్తామనే ధోరణిలోనే చెప్పారు ఇప్పటికే వున్న లాండ్ కాన్‌సెంట్రేషన్ తప్పు అని ప్లానింగు కమిషను చెప్పింది, సెంట్రలు గవర్నమెంటు ఒప్పుకుంది, చట్టం తెచ్చింది—ఇన్ని అయినప్పటికీ ఎందుకు అమలు చేయలేదు? సరిగ్గా అమలులో పెట్టి ఒక్క ఎకరమైనా పేద ప్రజలకు ఎందుకు పంచలేదు? అటువంటప్పుడు సిలింగు చట్టం ఈవిధంగా తేకుండావున్నా బాగుండేది ప్రతిపక్షాలు చెప్పినమాట, ప్రభుత్వ విధానాలు, కాంగ్రెసు పార్టీ తీర్మానాలు అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని తెచ్చారు అయితే, ఎంతో లోప భూయిష్ఠంగా వుందని విమర్శ వచ్చింది కాని అమలులో సరిగా చేయడంలేదు ఈ సంవత్సరం ఇచ్చిన అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ రిపోర్టులో కొన్ని లెక్కలు ఇచ్చారు సీలింగుచట్టం ఏవిధంగా అమలు జరుగుతున్నదో మనకు తెలుసు షుగర్‌కేన్ లాండ్స్‌కు ఎగ్జంప్షన్ ఇచ్చారు బాగా ఎఫెక్టివ్‌గా నడిచే ఫారమ్సుకు, కాటిల్ బ్రీడింగ్స్ క్రింద వున్నవాటికి ఎగ్జంప్షన్స్ ఇచ్చారు ప్రభుత్వం ఎక్కడ జయప్రదం అయిందంటే ఈ ఎగ్జంప్షన్సును అమలు చేయడంలో మాత్రం సీలింగు చట్టంక్రింద భూములు పంచాలన్నదాంట్లో మాత్రం విఫలం అయింది ఇది డెలిబరేట్‌గా వారి విధానం ఇది అమలు చేయడానికి వారికి ఇష్టంలేదు కాబట్టి అమలు చేయడంలేదు ఉదాహరణకు కడపజిల్లా తీసుకుంటే ఎగ్జంప్షన్స్ 6,368 ఎకరాలకు ఇచ్చారు 22 ఎకరాల 61 సెంట్ల భూమి మాత్రం సీలింగుకు మించి తేలిందని లెక్కవేశారు ఎగ్జంప్షన్స్ ఎక్కువవుందా లేక పంపకానికి మిగిలినది ఎక్కువ వుందా? చిత్తూరు జిల్లాలో 2,629 ఎకరాలకు ఎగ్జంప్షన్సు అయితే 760 ఎకరాలుమాత్రం సీలింగుకు పైన వుందని తెలుస్తోంది East Godavari లో 2174 ఎకరాల 64 సెంట్లకు ఇచ్చారు, బహుశా family holding ఉన్నాయేమో కరీంనగర్ జిల్లాలో 13 వేల ఎకరాలకు exemption ఇచ్చారు, 5 వేల ఎకరాల చిల్లర సీలింగ్‌కు పైబడింది కర్నూలు జిల్లాలో 5579 ఎకరాలకు exemption ఇచ్చారు, 2,215 ఎకరాలు సీలింగుకు పైబడి ఉంది నల్గొండజిల్లాలో 8276 ఎకరాలకు exemption ఇచ్చారు, 3,977 ఎకరాలు సీలింగ్‌కు పైన ఉన్నాయి Figures ఈవిధంగా ఉన్నాయి ఈరూపంలో అంకెలున్నాయంటే రాజాలు, మహారాజాలు, జమీందారులు, వందలు వేలు ఎకరాలున్నవారు లేరా? అనేకమంది ఉన్నారు మొత్తంపై 81,960 ఎకరాలకు exemptions ఇచ్చారు 54,709 ఎకరాలు సీలింగ్‌పైన మిగిలింది అన్నారు, అసలు ఈ exemptions ఇవ్వడమేతప్పు ఏదో చట్టం ప్రకారం ఇచ్చాము అన్నారు మిగిలిన 54 వేల ఎకరాల భూమి అదనంగా తేలిందని ఇప్పుడు రిపోర్టులో వ్రాశారు ఒక్క ఎకరంకూడా తీసుకోడం లేదని మంత్రిగారు చెప్పారు, సీలింగ్ చట్టం అమలు జరిపే పద్ధతి పార్టీ విధానాల దృష్ట్యాకాని ప్రజల అభిప్రాయాల దృష్ట్యాకాని land concentration కొద్దిమంది చేతులలో ఉండ కూడదనే విధానం దృష్ట్యా కాని ఇది సమంజసమా అని అడుగుతున్నాను మనకు టెనన్సీ యాక్టులున్నాయి మనరాష్ట్రంలో ఒకేచట్టం రాలేదు అనుకోండి, వేరొకచట్టం ఉంది తెలంగాణా చట్టం ప్రకారం తెలంగాణాలో రక్షిత కౌలుదారులను భూకామందులు చేయడానికి కొన్ని అవకాశాలున్నాయి, ఎప్పుడో ఖమ్మం జిల్లాలో, ములుగు తాలూకాలో ప్రభుత్వమే ఒక డైరెక్టివ్‌గా అమలు చేశారు దానిని రాష్ట్ర వ్యాపితంగా ఎందుకు అమలు చేయకూడదు? ఫలానా తారీఖున ఉన్న రక్షిత కౌలుదారులందరు

పట్టాదారులుగా రాష్ట్రవ్యాపితంగా ఎందుకు declare చేయకూడదు? ప్రతివారు అప్లికేషన్ ఇచ్చుకోవాలని కోరవలసిన కర్మ తప్పుతుంది సమగ్రమైన చట్టం కావాలి, తెలంగాణాకు సంబంధించినంతవరకు మాకు కావాలనే కోరికలేదు ఇప్పుడున్నదానికంటే మంచిచట్టం తెస్తే సంతోషిస్తాం, బహుశా రాదనే మా అందరి నమ్మకం తెలంగాణాకు సంబంధించినంతవరకు ఉన్న చట్టమైనా సరిగా అమలు చేయాలని కోరుతున్నాను ఈమధ్య సెక్షన్ 50 B క్రింద ఒక సవరణ తెచ్చారు దాని క్రింద irregular గా క్రయ విక్రయాలు జరిగితే వాటికి పట్టాలు ఇవ్వాలి అప్లికేషన్లు చాలానే ఉన్నాయి రెవిన్యూ అధికారులు సరిగా చేయలేదని అనేక cut motions కూడా ఉన్నాయి మంత్రిగారికి తెలుసు, అందరికి తెలుసు కనీసం వాటిని speed up చేసి తొందరగా చేస్తారా అని అడుగుతున్నాను తెలంగాణాలో క్రయ విక్రయాలు అనేక రూపాలలో జరుగుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా జరిగిన వాటిని regularise చేయడమేకాకుండా సెక్షన్ 47 వ్రాసిన రోజున land concentration ఉండకూడదు అని వ్రాశారు అది సరియైనది ప్రభుత్వం దానిని విరోధించలేక పోయింది ఇప్పుడు సెక్షన్ 47 వల్ల చిన్నరైతులు తమ భూములు అమ్ముకోడానికి కొనుక్కోడానికి ఆటంకంక్రింద తయారై ఎకరానికి వెయ్యి రెండు వేలు లంచాలు ఇచ్చుకుంటే తప్ప అమ్ముకోడానికి వీలులేని పరిస్థితి వచ్చింది కనుక మంత్రిగారు దయతో సెక్షన్ 47 రద్దుచేసి క్రయ విక్రయాలు free గా చేసుకోడానికి అవకాశం ఇవ్వండి Concentration వస్తే సీలింగ్ యాక్టు క్రింద పట్టుకోండి సెక్షన్ 47 పెట్టి లంచాలు ఇచ్చుకోవాలని చెప్పడం, క్రయ విక్రయాలకు regularisation జరగకపోవడం ప్రభుత్వానికి ఆదాయం తగ్గడం— ఇటువంటి అసంబద్ధమైన పనులు జరుగకుండా చూడాలని కోరుతున్నాను. ఈ సెక్షన్‌ను రద్దుచేసి amending bill ను త్వరలో తెస్తే తెలంగాణాలో అనేకమంది సంతోషిస్తారు లంక భూములకు సంబంధించి మంత్రిగారు చెప్పారు $\frac{1}{8}$ వంతు వేలం అనే దానికి అనేకమంది మాట్లాడుతూ వ్యతిరేకించారు అపోజిషన్‌వారు మొదటనే వ్యతిరేకించారు దీనికి basis ఏమిటి? వేలం పెట్టే పేరుతో అనేకమంది పెద్దవారు ఈ పేరుతో తీసుకోడానికి అవకాశంఉంది ఒక్కొక్క ఎకరంలో మిర్చి, పొగాకు వంటివి పండించి పెద్ద ఎత్తున ఆదాయాలు సంపాదించుకోడానికి పనికివస్తుంది ఉన్నవారికే అన్ని కట్టబెట్టడానికి బదులు పేదవారికి, కో ఆపరేటివ్ సొసైటీల పేరుతోనైనా వ్యక్తుల పేరుతోనైనా, ఇప్పించడానికి మరొక పద్ధతి ఏదైన అనుసరించవచ్చును ఎప్పుడైన సరియైన సమయంలో దరఖాస్తులు చేరకపోతే వారందరి దరఖాస్తులు కొట్టివేస్తారు. వాటిని ఆక్షన్‌క్రిందకు తీసుకు వస్తారు ఇటువంటి పనులు జరుగకుండా చేయాలంటే, social justice జరగాలంటే పేదవారికే ఈ భూములు చెందాలి దానికి అవసరమైన పాలసీలో మార్పులు తీసుకురాకపోతే ఉన్నవారికె భూములు కట్ట బెట్టాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని అనుకోవలసివస్తుంది, ఆచరణలో జరిగేది ఇది చల్లపల్లి రాజాగారు నాలుగువేల ఎకరాలు లంకభూమి తమక్రింద పెట్టుకున్నారు రివెన్యూబోర్డు పరిష్కరించినప్పటికి అప్పీలు చేసుకుంటున్నాననే పేరుతో మూడువేల ఎకరాలు ఆయన చేతిలో ఉన్నాయి ఏదో మరొక పేరుతో 1,200 ఎకరాలున్నాయి దాదాపు నాలుగైదు లక్షల రూపాయిలు ఆదాయం ఆ భూములపై ఆయనకు వస్తోందని ప్రజలు చెబుతారు ఆయన ఇప్పటికే లక్షాధికారి, జమీందారు షుగర్ ఫ్యాక్టరీలున్నాయి, బ్యాంకులున్నాయి, ఈ లంక భూములు కూడా ఆయనకే కావాలా? ఆయనను మంత్రివర్గంలో ఎట్లా ఉంచుకున్నారో నాకు

తెలియదు ప్రభుత్వ పాలసీలకు, పార్టీ పాలసీలకు ఎట్లా సరిపోయిందో తెలియదు Sugarcane రైతులకే ఆయన సరిగా డబ్బు ఇవ్వడు, అన్నింటిలో బకాయి ఉంటాడు, ఇటువంటి వ్యవహారం ఉన్నప్పుడు మంత్రిగారు తప్పని సరిగా ఆలోచించి ఈ భూములు తప్పని సరిగా పేదవారికే చెందేటట్లు మంత్రివర్గంలో ఉన్నవారికి చెందుబాటు కాకుండేట్లు ఆలోచించాలి బంజరు భూముల విషయమై 7 లక్షల ఎకరాలున్నాయని కృష్ణంరాజు గారు చెప్పారు గవర్నమెంటు లెక్కలలోనే 34 లక్షల ఎకరాలున్నాయని ఉన్నది కొన్ని ఆక్రమణక్రింద ఉంటే ఉండవచ్చును ప్రభుత్వం తనక్రింద అన్ని రూపాలలో రిజర్వేషన్‌లో ఉన్నవి తీసివేసి ఏడులక్షలో పదిలక్షలో అని చెబుతున్నారు 1962 మార్చిలో గవర్నరుగారు మనకు చెప్పింది 8 లక్షల 60 వేల ఎకరాలు పంచామని చెప్పారు 1962–63 లోను 1963–64 లోను అంతకంటే ఎక్కువ లేదు, ఈమధ్యలో పంచకూడదని ఉత్తరువులు జారీచేశారు ఉత్తర్వులు జారీచేసిన తర్వాత ఎక్కువగా పంచిపెట్టి ఉండరు బహుశా 10,11 లక్షలు ఎకరాలు అయినదనుకుందాము Cultivable waste అనే రూపంలో మాకు ఇచ్చిన రిపోర్టులలోను, పత్రాలలోను 34,47,451 ఎకరాలు అని ఉన్నది కొంత ఆక్రమణల క్రింద ఉందని అంగీకరిస్తాను, ఉన్నదాని విషయమై assignment policy ఎందుకు అమలు చేయరు ? దానిని తప్పనిసరిగా అంగీకరిస్తాం, అమలు చేస్తాం, speed up చేస్తాం అన్నారు. ఖమ్మం కలెక్టరు గారితో మాట్లాడితే మాకు ఉన్న staff చాలదు, మా జిల్లాలో తాలూకాకు నెలకు ఒక గ్రామం చొప్పున పూర్తి చేయాలని తహసిల్దారులకు ఆర్డర్లు ఇచ్చాము ఇస్తులు సమాళ్ళు, special work పోతే అయిదారు నెలలు మిగిలితే సంవత్సరానికి తాలూకాలో అయిదారు గ్రామాలకు చేస్తారన్న మాట ఒక్కొక్క తాలూకాలో వంద, రెండు వందల గ్రామాల వరకు ఉంటే ఈ పని పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో అర్థం చేసుకోవచ్చును, దానికి స్పెషల్‌గా staff వేసి సంవత్సరంలోపల ఈ అన్ని కేసన్ను పూర్తికావాలి గ్రామాలకు పోయి అక్కడనే ఎవరు deserving people అవుతారో వారికి ఇవ్వాలని చేయిస్తే తప్ప ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకైనా ఇది పూర్తికాదని చెబుతున్నాను కరువు వచ్చిన కారణం వల్ల చెరువు గర్భాలను సాగులోనికి ఇచ్చాము అన్నారు అక్కడ కూడా పక్షపాతమే ఇన్ని సంవత్సరాలుగా మేము అడుగుతూంటే silt up అవుతుంది నీరు నిలువ చేసుకునే శక్తి పోతుందని అనేక కారణాలు చెప్పారు ఆ కారణాలన్నీ వదులుకున్నారు. మంచిదే, సంతోషం, ఆయకట్టు దారులకే ఈ లోతట్టు భూములు ఇవ్వాలనుకుంటున్నారని తెలుస్తోంది First priority ఎవరికైనా ఇవ్వవలసివస్తే భూమిలేనివారికి ఇవ్వాలి, ఆయకట్టులో ఉన్నవారికి first priority ఎందుకు ఇవ్వాలి జీవోలు చేసేటప్పుడు సాగులోనికి తెచ్చేటప్పుడు ఒక్క ప్రొడక్షన్‌ను మాత్రమే కాకుండా distribution ను కూడా ఆలోచించాలి భూమిలేని వారికి ఇవ్వడమనేది తప్పని సరిగా చూడాలి. మనకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయి చాలామంది చాలా విషయాలు చెప్పారు రెవెన్యూ కోడ్ చేస్తాం అన్నారు తెలంగాణాలో Land Revenue Act ఉంది ఆంధ్రలో రూల్సు ఉన్నాయి మద్రాసు యాక్టు వచ్చి ఇందులో ఒక్కొక్క సెక్షన్‌నే తీసుకు పోతూంటుంది నాలాంటి వాడు చదివితే ఏ సెక్షన్ ఉన్నదో, ఏదిలేదో ఒక్కసారిగా తెలియదు B S O. లు మరల గవర్నమెంట్ రూల్సు, రెండు రకాల యాక్టులు, అందులో కొన్ని మినహాయింపులు అన్నీ కలిపి రెవెన్యూ బోర్డు అంత పెద్ద వ్యవస్థ తయారైనది

ఇందులో ఏ సెక్షను అమలులో ఉందో ఏది అమలులో లేదో చెప్పడానికి వీలులేని పరిస్థితి వచ్చింది, అందువల్ల దీనిని సమగ్రంగా అర్థం చేసుకోవడానికి మన లాంటి వారికి కుదరదు Famine remission అన్నారు నాలుగణాలు అన్నారు ఆరణాలు అన్నారు నాలుగణాలు అంటే కొంతమంది రెవెన్యూ అధికారులకు కలెక్టర్లకు సందేహాలు వచ్చినాయి Average ఎంత ? గవర్నమెంటు లిస్టు ప్రకారం అయిదు ఆరు ఏడు సంవత్సరాలకంటె average yield లేదు నాలుగణాల పంట అంటే బస్తా ఒకటిన్నర పండితే సుమారు క్వింటాలు పండితే తప్ప రెమిషను యివ్వడానికి వీలులేదు క్వింటాలు పండితే ఖర్చులే రావు మనం యిచ్చే రెమిషను ఏమిటి ? ఎందువల్ల రెమిషను రూల్సు తయారు చేయకూడదు ? రెవెన్యూ కోడ్‌గాని Land Revenue Act గాని బోర్డు స్టాండింగు ఆర్డరుగాని యింత పెద్ద వ్యవస్థ రద్దు చేసి ప్రజలకు అర్థం అయ్యేది ఉపయోగించుకునే అట్లాంటి చట్టాలు చేయాలి అట్లాంటి విధముగా సమగ్ర రూపంలో ప్రతిపక్ష సభ్యులు చెప్పిన దానిని ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోవాలని కోరుతున్నాము అదే విధముగా మాల్గుజారీ ముఠాదారీ వ్యవహారాలు గురించి నాకు తెలియదు గాని బాబూరావుగారు చెప్పారు ఇజారాదార్లు వెస్టు గోదావరిలో ఉన్నారు మాగూరులో మాల్గుజారీ ఎస్టేటుకు సంబంధించి వెస్టు గోదావరిలో విశాఖపట్నంలో ముఠాదార్ల విషయం కేంద్ర ప్రభుత్వానికి మనకు కరెస్పాన్డెన్సు జరుగుతూనే ఉంది మన ప్రభుత్వం final remarks పంపలేదు ఎప్పటిలోగా అమలు జరుపుతారో కనీసం ఒక వాగ్దానం యివ్వాలి త్వరలో అనే మాట పది సంవత్సరాల బట్టి చెబుతూనే ఉన్నారు Splitting up of joint pattas విషయంలో ఆశ్చర్యకరం నాలుగు సంవత్సరాలు కావాలని రెవిన్యూ బోర్డు చెప్పారట ప్రభుత్వం అంగీకరించింది నాలుగు సంవత్సరాలు దేనికి ? నాలుగు సంవత్సరాలలోపల తయారు చేయడానికి వీలులేదని ఆ బరువు బాధ్యతలను పట్టాదారుల మీదనే వేసేటట్లున్నారు గవర్నమెంటు no loss no profit basis మీద జాయంటు పట్టాలను విడదీస్తుందని దీని కయ్యే ఖర్చులన్నీ రైతుల నెత్తిన వేస్తారు రైతుల నెత్తిన వేయడమే ఒక తప్పు నాలుగు సంవత్సరాలవరకు జరగడంటే అంత delay ఎందుకు చేస్తుందో తెలియదు అదే విధముగా కరువు పరిస్థితులను గురించి ప్రభుత్వం యిదివరకు మినిస్టరుగారు ఒక స్టేటుమెంటు మన అసెంబ్లీలో క్రిందటిసారి యిచ్చారు అదే విధముగా రెండు కోట్లకుపైగా కరువు నివారణ చర్యల కోసము కేటాయించారని చెప్పారు నేను అడుగుతున్నాను మన రాష్ట్రంలో food production లెక్కలు చెబుతూ 30 లక్షల టన్నులు తక్కువ పండింది అన్నారు ఇచ్చే relief measures 2 కోట్ల రూపాయలు యిస్తున్నామన్నారు రెండు కోట్లలో ఏమేమి చేయగలిగిందో లెక్కలు తయారు చేశారు ఏ దేశంలో కరువు వచ్చినా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆ relief measures ఆలోచిస్తారు తప్ప డబ్బును దృష్టిలో పెట్టుకొని relief measures చేయడం ఎక్కడా వినలేదు ప్రభుత్వం రెండు కోట్లు యిస్తున్నాము ఈ రూపంగా కేటాయించండని చెప్పారు

[*Mr Deputy Speaker in the Chair*]

అందువల్ల ప్రభుత్వం ఈ రిపోర్టులను గురించి కలెక్టర్సును అడిగి "అయ్యా మీ జిల్లాలో ఎన్ని ఎకరాల భూమి పోయింది ఎంత పంట పోయింది ఏ రూపంలో యిబ్బంది ఉంది పశు గ్రాసము మంచి నీళ్ళ పరిస్థితి ఎట్లా ఉంది అని రిపోర్టులు తెప్పించుకుని calculate చేసి ఎంత

అవసరం వస్తుంది relief అని వారు ఆలోచించలేదు రెండు కోట్లు యిద్దాము దీనితో కన్నీళ్ళు తుడవడం కొంతమందికి, కొంతమంది నోట్లో పంచదార వేయడం చెయవచ్చు ఏ జిల్లాకు ఎంతవచ్చింది అంటే అడిగే వాడిని బట్టి ఉంటుంది ఇప్పుడు మన రాష్ట్రంలో రాయలసీమ జిల్లాలలో అనంతపురం, చిత్తూరు జిల్లాలలో పెద్ద ఎత్తున కరువు వచ్చింది అన్నారు నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో పెద్ద ఎత్తున కరువు వచ్చింది అన్నారు మిగిలిన జిల్లాలలో upland areas దెబ్బ తిన్నవి అన్నారు upland areas గాని తెలంగాణా ప్రాంతంలో చాలా జిల్లాలు రాయలసీమలో ఎక్కువ భాగంగాని దెబ్బతిన్న తరువాత రెండుకోట్ల రూపాయలు relief measures సరిపోతాయని ప్రభుత్వం బయట పడుతుందని అనుకున్నారా అని అడుగుతున్నాను అయితే ఒకటి చెప్పవచ్చు ఇవ్వాళ యిదివార్చి యిప్పుడిప్పుడే పంటలు వచ్చినవి కాబట్టి యిబ్బంది లేకపోవచ్చు రేపు వచ్చేది dead summer మంచినీళ్లు ఉండవు గడ్డి ఉండదు అదే విధముగా అనేక రూపాలలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుంది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కరువు వచ్చేది రేపు ఏప్రిలు, మే జూన్ మంచే రావచ్చును అయితే ఆహారధాన్యాల కరువు దృష్ట్యే 8 లక్షల టన్నులు surplus state అయితే 30 లక్షల deficit అయితే 22 లక్షలు ఎక్కడనుంచి పూడుస్తారు? ప్రజలయొక్క అలజడి స్వరూపం ఏమిటి? సమానంగా పంచడానికి రేషనింగు విధానం లేదు హైదరాబాదు, విశాఖపట్నంలలో తప్ప అందువల్ల ఆహారధాన్యాల కొరత ప్రభుత్వ దృష్టిలో సీరియస్‌గా ఉండే వారు చెప్పే లెక్కలలో వారికే నమ్మకం ఉంటే యితర రాష్ట్రాలకు సప్లయి చేయలేకపోగా యిప్పటికే కేరళకు రెండు లక్షల వరకు పంపించారు మన రాష్ట్రమే పెద్ద ఎత్తున deficit లో పడిందని ప్రభుత్వం చెబుతూ ఇదే serious అంచనా ప్రభుత్వానిది అయితే తప్పనిసరిగా దీనిగురించి యిప్పుడే ఆలోచించడం అవసరం ఇదివరకు కేరళలో చూశాము నిరుటి సంవత్సరం బీహారులో చూశాము ఇప్పుడు బెంగాల్‌లో చూస్తున్నాము అక్కడ ప్రజలను ఎవరూ తప్పులు పట్టుకుని లాభం లేదు మన రాష్ట్రంలో అట్లాంటి తీవ్రమైన ఆహార ఆందోళన రాకుండా ఉండాలంటే కరువు నివారించాలని అనుకుంటే ఆహార ధాన్యాలను పెంచడానికి relief measures గురించి ప్రభుత్వం సమగ్రంగా పూనుకుంటుందో పూనుకోదో తేలిపోవాలి లేకపోతే ప్రతి పక్షాలుకూడా ఈ పరిస్థితులను గురించి వేరే రకంగా ఆందోళన చేయవలసిన అవసరం ఉంటుంది ప్రభుత్వం కరువులేదు ఆహార ధాన్యాల కొరత లేదని నిర్లక్ష్య భావంలో ఉంది ప్రజలుగాని ప్రతిపక్షాలుగాని కాంగ్రెసు పార్టీవారుగాని—కేరళ బందులో కాంగ్రెసు పార్టీ పాల్గొన్నారు అందువల్ల తిండి దగ్గర ప్రజల యిబ్బందుల దగ్గర ప్రజలు వెనుకబడి ఉంటారనుకొనడానికి వీలులేదు Relief measures గురించి ఆయా కలక్టర్ను నుంచి రిపోర్టులు తెప్పించుకొన్న తరువాత ఏ రూపంలో సరిపోతాయని ఆలోచించి దానికి తగు విధముగా amounts పెంచాలని శిస్తు రెమిషను గురించి సమగ్రమైన రూపంలో ఆర్డర్సు జారీ చేయాలని కోరుతున్నాను ఒక జిల్లాలో మూడు బస్తాలు పండితే రెమిషను అన్నారు ఒక జిల్లాలో బస్తా పండితే రెమిషను అన్నారు Average yield ని బట్టి అయితే తప్ప మరొక రకంగా తేలదు Yield అనేది scientific basis లో యిప్పటికీ లేదు అందువల్ల ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న yield ను దృష్టిలో పెట్టుకుని ఏదో ఒక amount యింత quantity పండిన దానికి నాలుగు బస్తాలు పండిన దానికి full remission యివ్వండి ఆరు బస్తాలు పండిన దానికి half remission అని ఏదో రూపంగా పెట్టి రెమిషను

యిచ్చిన చోటగాని యింతవరకు యివ్వని చోటగాని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పునరాలోచన చేసి దానిని తగు విధముగా సవరించాలని కోరుతున్నాను 1960లో ఉన్నిథన్ కమిటీ రిపోర్టు యిచ్చారు డిస్ట్రిక్టు రీఆర్గనైజేషను రేషనల్ బేసిస్‌లో జరగాలని వ్రాశారు మన జిల్లాలు 10 లక్షలకు ఒక జిల్లా 30 లక్షలకు ఒక జిల్లా ఉంది జిల్లాల యొక్క రీఆర్గనైజేషను రేషనల్ బేసిస్‌లో ఉంటే డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను ఎఫెక్టివుగా జరుగుతుంది డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషను గురించి సభ్యులు మాట్లాడిన దానిని దృష్టిలో పెట్టుకుంటే లోప భూయిష్టంగా ఉంది, అవినీతి ఉంది, కాగితాలు కదలడం లేదు లంచాలు యిచ్చుకోవాలి ఈ రకమైన పరిస్థితిని శాశ్వతంగా కొనసాగించదలచారా? గట్టి కలెక్టరు ఉన్నచోట 10 % better కలెక్టర్సు కూడా పెడువారైన తరువాత, అశ్రద్ధ చేసేవారు అయినచోట, అవినీతికి అవకాశాలున్నచోట చెప్పడానికి వీలులేదు ప్రభుత్వం యివ్వాళ శాసన సభమీద గాని సభ్యులమీదగాని ఆధార పడడం లేదు కలక్టర్సు మీద ఆధార పడుతున్నారు రెవెన్యూ బోర్డు లేకపోతే ప్రభుత్వం నడవదు రెవెన్యూ అడ్మినిస్ట్రేషను అసలు నడవదు అటువంటి కలెక్టర్సుకి జిల్లా మీద కంట్రోలు రెవెన్యూ మేటర్సులోగాని యితర అడ్మినిస్ట్రేటివు మేటర్సు మీదగాని కంట్రోలు వహించకపోతే లాభం లేదు ఉదాహరణకు ఖమ్మం జిల్లాలో యిద్దరు R D Os ఉన్నారు కొత్తగూడెం ఆర్ డి ఓ., భద్రాచలం ఆర్ డి ఓ ఏరి కోరి వేశారు బహుశా ఖమ్మం జిల్లా వెనుక బడిన జిల్లా అవడం వల్లనేమో యిద్దరు లంచాలు తినడానికి పూర్తిగా అలవాటు అయితే Anti-corruption Bureau అక్కడికి పోలేదు మంత్రిగారు నిజంగా పట్టు కోగలిగితే అయిదారు నెలలు కష్టపడితే చిక్కుతారు Favouritism ఎట్లా ఉందంటే ఒక లాయరు వస్తేనే ఆయన కేసులు గెలిపిస్తారు భద్రాచలం కొత్తగూడెంలో లాయరును ఏడిపిస్తారు రాత్రి అరు గంటల దాకా క్రొత్త గూడెం R D O చుట్టూ తిరగాలి మొన్న తహసీల్దారు కూడా భద్రాచలం R D O గురించి చెప్పారు భద్రాచలం R D.O గురించి కాంగ్రెసు సభ్యులు కూడా చెబుతారని నా ఉద్దేశ్యం చాలా ప్రమాదకరమైన ఆర్ డి వో లని జిల్లా నుంచి తొందరగా పంపిస్తే కాస్త చదువుకున్న వాళ్ళున్న చోటికి, తెలివి తేటలున్న వారున్న చోటికి పంపిస్తే వాళ్ళు సర్దుకుంటారు

ప్రభుత్వానికి దయవున్నట్లయితే వారిద్దరిని suspend చేసి పూర్తి ఎంక్వయిరీ పెట్టించండి వెనుకబడిన ప్రాంతాలైన కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాలలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని మనవిచేస్తున్నాను రెవెన్యూ డిపార్టుమెంటు ఆఫీసర్లే tribal laws ని అమలు జరుపుకుని చెప్పారు Tribal laws ని అమలు జరుపడానికి ఇదివరకు స్పెషల్ ఆఫీసర్సు వుండేవారు వారిని తీసివేసి రెవెన్యూ అఫీషియల్సుకు ఆ అధికారాలన్నీ అప్పచెప్పారు Tribal laws ని అమలు చేయడము సివిల్ కోర్టులకు అప్పచెప్పండి. రెవెన్యూ అఫీషియల్సు నిష్పక్షపాతముగా వుండి త్వరగా ఈ laws ని అమలు జరుపుతారని అనుకోడానికి వీలులేదు వారివల్ల delay అవుతోంది వారికి అనేక బాధ్యతలున్నవి ఇదివరకు మాదిరి స్పెషల్ ఆఫీసర్లనువేసినా అభ్యంతరము లేదు లేదా కోర్టులకు ఇవ్వండి. లా మినిస్టరుగారితో మాట్లాడి tribal laws ని అమలు జరపడానికి సివిల్ కోర్టులకు అప్పచెప్పాలని, priority ఇచ్చి పూర్తిచేయుమని వారిని కోరుతున్నాను

Corruption కి సంబంధించిన విషయము ఇదివరకు శాసన సభలో వచ్చినది నిజాంసాగర్ ప్రాజక్టుక్రింద sugarcane పండించినప్పటికి paddy అని record చేసి, 4,5 సంవత్సరాల

మంచి కొన్ని లక్షల రూపాయలు ప్రభుత్వానికి కట్టకుండా అపహరించేరనే ఆరోపణ ఉద్యోగస్తులపైన వుంది ఇక్కడ బాధ్యతాయుతముగా అసెంబ్లీలో చెప్పారు పత్రికలలో వచ్చింది కలెక్టరు P A వి enquiry చేయుమని వేశారుట వారు తప్పు చేయలేదని రిపోర్టువచ్చినదట ఇక్కడ అనేక రూపాలలో ఆరోపణలు వచ్చినప్పుడు రుజావు చేయడానికి సిద్ధముగా వున్నప్పుడు బాధ్యతాయుతముగా ఆలోచించి తేల్చవలసిన అవసరము వుంది Final గా విచారించి తెలియచేస్తామని అన్నారు నేటి పరిపాలనా పరిస్థితులలో అవినీతికరమైన ఆరోపణలు వచ్చినప్పుడు సమగ్రముగా విచారణ జరిపించి సరియైన సమయములో దోషులను శిక్షించడానికి పూనుకొంటే తప్ప ప్రభుత్వముపైన ప్రజలకు విశ్వాసము వుండదు రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్‌పైన ప్రజలకు విశ్వాసము ఏర్పడాలి అంటే అవినీతికరముగా ప్రవర్తించే ఉద్యోగస్థులను శిక్షించి న్యాయాన్ని సమకూర్చాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి —అధ్యక్షా, రెవెన్యూ డిమాండ్లపైన వివరాలన్నీ గౌరవ సభ్యులకు వివరముగా అందించడం జరిగింది ప్రథమములో పెద్దలు విశ్వనాథంగారు మాట్లాడుతూ కొన్ని సూచనలు ఇచ్చారు Administrative Reforms Committee విషయము దీనిలో పొందుపరచలేదని దానిలో సూచించిన సూచనలుకూడ చెప్పలేదని చెప్పారు Administrative Reforms Committee విషయము బహుశా నేను చెప్పినా అంత బాగుండదు విశ్వనాథంగారు చెప్పినా అంత బాగుండదు అని నేను అనుకొంటున్నాను చెప్పడానికి హక్కులేదనికాదు కాని మేము ఇద్దరము ఆకమిటీలో వున్నాము ఆ రిపోర్టును unanimous గా సమర్పించాము ఆకమిటీ రిపోర్టుపైన అరగంట చర్చ కావాలని విశ్వనాథంగారు మొదట చెప్పారు కనీసము అరగంటో, గంటో చర్చ ప్రత్యేకముగా ఏర్పాటు చేస్తే, దానిలో గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలపైన ప్రభుత్వము ఆలోచన చేయడానికి అవకాశము వుంటుందని మనవిచేస్తున్నాను ఆ రిపోర్టు ఏకగ్రీవముగా తయారుచేయబడినది కనుక వాటిపైన ప్రత్యేకముగా నా అభిప్రాయము చెప్పవలసిన అవసరము లేదని అనుకొంటాను సాధారణముగా రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధించిన పద్దులు ఒక taxation విషయముగాని resolution విషయముగాని లేక గత సంవత్సరము జరిగిన పద్ధతి ఏదైతే వుందో, డిపార్టుమెంటు ఏవిధంగా నడిచినది అనేది administrative aspect హెచ్చుగా వుంటుంది కనుక administrative report ఆవిధంగా పొందుపరచి వచ్చే సంవత్సరముకూడ లెజిస్లేషన్‌కాని, మార్పులుకాని ఏవిధంగా తీసుకొని రావాలో వాటిని ఆవిధంగా జతపర్చడానికి ప్రయత్నము చేయవలసిన అవసరము వుంటుంది ఆ ప్రయత్నము చేశాము ఈమధ్యనే ప్రశ్నోత్తరాల సమయములో మనవి చేశాను కనుక ఇందులో పొందుపరచలేదు ఆలోపము జరిగిందని మనవిచేస్తున్నాను అది ఏమంటే land revenue codification, land laws codification ఈరెండింటికి సంబంధించినవి వచ్చే సమావేశములో ప్రవేశ పెడతామని మనవి చేశాము Land Revenue codification, Famine code మార్చవలసిన అవసరము వుంది తెలంగాణాలో హైదరాబాదు లాండు రెవెన్యూ ఆక్టు, ఆంధ్ర ప్రాంతములో బోర్డు స్టాండింగు ఆర్డర్సు వేరేవేరే విధంగా వున్నది ఇవిగాక కొన్ని executive instructions వున్నది వాటన్నింటిని సమన్వయము చేయ వలసిన అవసరము వుంది ప్రభుత్వము దానిని గుర్తించి లా కమిషన్‌కు refer చేయడము, లా కమిషను పరిశీలించి సూచనలు ఇవ్వడము, ఆ

సూచనలు బోర్డు ఆఫ్ రెవెన్యూ పరిశీలన చేసిన తరువాత ప్రభుత్వానికి వచ్చినవి ప్రభుత్వము గాడా లా డిపార్టుమెంటుతో ఆలోచించి బిల్లు సిద్ధము చేసినది కనుక వచ్చే సమావేశములో ఈ బిల్లును ప్రవేశపెడితే లాండు రెవెన్యూకు సంబంధించినంత వరకు land laws codification కి సంబంధించినంత వరకు వివరాలు క్రోడికరిస్తె వేరువేరుగా వున్న చట్టాలను సమన్వయము చేయడానికి అవకాశము వుంటుంది దానిపై ప్రభుత్వము త్వరలో చర్య తీసుకొంటుందని మనవి చేస్తున్నాను

అదనపు శిస్తు విషయముపై చాలమంది సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పారు దానిపై ఇప్పుడు ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరములేదు అది సుప్రీమ్‌కోర్టులోవుంది *Sub-judice* కనుక ఎంత తక్కువ చెబితే అంతబాగుంటుంది, అంత మంచిది అని మనవిచేస్తున్నాను

శ్రీ పి రాజగోపాల నాయుడు —దాన్ని గురించి కాదు ఏవిధంగా వసూలు చేస్తున్నారనే విషయము గురించి అడిగాము

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి — సుప్రీమ్‌కోర్టు ఆదేశానుసారము ఉత్తర్వులు కలెక్టర్లకు ఇవ్వడము జరిగింది వారు వేరు వేరు రసీదులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు ఆ జీ ఓ ను బల్లపైన పెట్టడానికి సిద్ధముగా వున్నాను ఒకవేళ ప్రభుత్వానికి వ్యతిరేకముగా తీర్పువస్తే దానిని తప్పించు కోడానికి వీలు లేదుకదా వేరు వెరు రసీదులు ఇవ్వకూడదు అనే అభిప్రాయము ప్రభుత్వానికి ఎందుకు వుండవలసిన అవసరము వుంటుందో గౌరవ సభ్యులు ఆవిధంగా ఆలోచన చేయడానికి ఆస్కారము ఏమిటో ఆలోచనచేస్తే బాగుంటుంది తీర్పువస్తుంది దానిని తప్పక అమలు చేయవలసిన అవసరము వుంటుంది కనుక ఈవిషయముపై వేరే వ్యాఖ్యానము చేయవలసిన అవసరము లేదని మనవి చేస్తున్నాను

పట్టాదారు పుస్తకము విషయము ఇందులో స్పష్టము చేశాను ఇది వరకు వున్న నమూనా సక్రమ ముగా లేదని, ఆచరణ యోగ్యముగాలేదని కొంతమంది గౌరవ సభ్యులు చెప్పడము, తరువాత విలేజి ఆఫీసర్లు సక్రమముగా implement చేయడానికి అవకాశములేదని, లోపాలు వున్నవని వారు చెప్పిన తరువాత ప్రతిపక్ష సభ్యులను, అనుభవమువున్న శాసన సభ్యులను సమావేశపరచిన తరువాత విలేజి ఆఫీసర్లను పిలిపించి జాయింటు పట్టాలు ఏవైతేవున్నవో దానిలో ఏవిధంగా నమోదు చేయడానికి వీలు అవుతుందో స్పష్టము చేసిన తరువాత వాటిని finalise చేయడము జరిగింది Land Revenue pass books ని print చేసి compulsory గా ఇవ్వడానికి అవకాశము వుంటుందని కలెక్టరుకు executive instruction ఇవ్వడము జరిగింది దీనికి legislation అవసరము వుంటుందా అని ఆలోచన చేశాము Legislation అవసరము లేదు Compulsory గా ఇవ్వడానికి అవకాశము వుంటుందని స్పష్టము చేయడము జరిగింది కనుక కలెక్టర్లు దానిపైన చర్య తీసుకొంటారు ఏరైతు ఎంత శిస్తు కట్టవలసి వుంటుందో స్పష్టము అయిన తరువాత, ఎక్కడైన లోపాలు జరిగితే సవరించడానికి అవకాశము వుంటుంది

ఇంతే కాదు జాయింట్ పట్టాలు విభజించటానికి చట్టంలో అవకాశాలు వున్నప్పటికీ రైతులు సక్రమంగా ఉపయోగించుకోలేదు దాని ననుసరించి కంపల్సరిగా విభజిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో అలాంటి చట్టం తీసుకు రావటం, దానికి కావలసిన రూల్స్ ఏర్పాటు చేసుకోవటం జరిగింది అయితే దీనికి కొంతకాలం పడుతుంది ఒక్క సంవత్సరంలో, ఒక్క రోజులో కావాలంటే సాధ్యం కాదు

ట్రైన్డ్‌స్టాఫ్ కావలసివుంది దానికి కావలసిన కేటాయింపు కావలసివుంది ఇప్పుడు మాత్రం టోకెన్ గ్రాంటుగా 100 రూపాయలు పెట్టటం జరిగింది దాని ననుసరించి త్వరలోనే ఆస్కీము ఫైనలైజ్ అవుతుంది అందుకు కావలసిన staff ను ఒక్కసారేవేసి అన్ని జిల్లాలలో ఒక్కుమ్మడిగా ఈకార్యక్రమాన్ని కొనసాగించటానికి 3, 4 సంవత్సరాలు పడుతుంది ఎక్స్‌పెరిమెంట్ గా కొన్ని జిల్లాలు తీసి కొన్నా చాలాకాలం పడుతుంది 75 లక్షల జాయింట్ పట్టాలు వున్నాయి వాటిని విభజించాలంటే సర్వేకావాలి, రాళ్ళు నాటాలి ఇలా ఎన్నోకార్యక్రమాలు వున్నాయి కనుక అంతకంటే తొందరగా చేయటానికి అవకాశంలేదని మనవిచేస్తున్నాను ఈసంవత్సరం దురదృష్టంవల్ల చాలా జిల్లాలలో వర్షాభావం వల్ల కల్గిన పరిస్థితిని ప్రభుత్వం గుర్తించిన తర్వాత కలెక్టర్ల సమావేశం ఏర్పాటుచేసి ఏజిల్లాలో ఎటువంటి పరిస్థితి వున్నదో తెలుసుకొని లాండ్ రెవెన్యూకు రెమిషన్ ఇవ్వటం తక్కావిలోన్సు వాయిదా వేయటం మంచినీటి స్కార్సిటి వున్నచోట బావులు లోతుచేయాలనుకోవటం ఆవిధంగా కూడా నీరు సరఫరాకాలేని ప్రాంతాలను లారీల ద్వారా సరఫరా చేయించాలనుకోవటం, ఫాడర్‌స్కార్సిటి వున్నచోట అవి సప్లయి చేయించటం సబ్సిడి ఇవ్వటం ఇటువంటి నిర్ణయాలు చేసుకొని ప్రతి పద్దుకు డబ్బు కేటాయించటం జరిగింది ఇక్కడ రెండు రోజులుజరిగిన చర్చలోనేగాక అనేకమంది గౌరవ సభ్యులు ఉత్తరాల ద్వారా, టెలిగ్రాముల ద్వారా లాండ్ రెవెన్యూ ఎక్కడ మాఫీ చేశారో అక్కడకూడా వసూలు చేస్తున్నారని తెల్పటం జరిగింది లాండ్ రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ రెమిషన్ రూల్స్ స్పష్టంగా చదువుకొని వుంటే ఈ ఆరోపణలు కూడ రాకుండా వుండేవని మనవి చేస్తున్నాను 64 సంవత్సరానికి పూర్వం dry lands కు రెమిషన్ అనేదిలేదు ఇంటిగ్రేటెడ్ రెమిషన్ రూల్స్ వచ్చాక సీజనల్ రెమిషన్ అని స్పెషల్ రెమిషన్ అని ఈ రెండూ తయారుచేయటం జరిగింది అంతకు పూర్వం అనంతపురం జిల్లాలో కరువు వచ్చినప్పుడు లాండ్ రెవెన్యూకి సంబంధించినంతవరకు వాయిదా వేయటం అలా వరుసగా మూడు సంవత్సరాలు వాయిదావేస్తేనే తరువాత రెమిషన్ ఇవ్వటానికి అవకాశం వుండేది ఈ పరిస్థితులు చూచిన తర్వాత, ఎడిషనల్ ఎసెస్‌మెంట్ యొక్క వచ్చిన తరువాత, రైతుకు ఇవ్వవలసిన రిలీఫ్ తప్పకుండా ఇవ్వాలనే దృష్టిలో ఇంటిగ్రేటెడ్ రెమిషన్ రూల్స్ తయారు చేయటం జరిగింది దాని ననుసరించి నార్మల్ రెమిషన్ రూల్స్ అని సీజనల్ రెమిషన్ రూల్స్ అని, స్పెషల్ రెమిషన్ రూల్స్ అని వుండటంవల్ల ఎవరికి ఎంతవరకు ఇవ్వాలనేది స్పష్టం అవుతుంది వాటిని దీర్ఘంగా ఆలోచించకుండా ఈ ప్రాంతానికి పూర్తిగా రెమిషన్ వచ్చింది ఈప్రాంతానికి రాలేదు అని అపోహ పడటమే కాని వాస్తవంగా అలా జరగటం లేదు నిన్న గౌరవ సభ్యులు మాట్లాడిన తరువాత నేను వెంటనే రెమిషన్ ఇచ్చిన తరువాత కలెక్షన్స్ జరుగు తున్నాయి అలా ఆరోపణలు జరుగుతున్నాయి, వాస్తవం ఏమిటి అని ఉదయమే కలెక్టర్లతో టెలిఫోన్‌లో మాట్లాడాను నార్మల్ రెమిషన్ రూల్స్ సీజనల్ రెమిషన్ రూల్స్ ప్రకారం మెట్టకు రెమిషన్ లేదు II మాగాణిలో 2 అణాలలోపు అయితే నార్మల్ రెమిషన్ ఇవ్వటానికి అవకాశంవుంది అదేవిధంగా 150 K G లోపు వుంటే రెమిషన్ రావటానికి వీలుంటుంది అని మాగాణి భూములకు స్పష్టం చేయబడింది ప్రసాదరావుగారు చెప్పినట్లు ఇదివరకు డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్‌తో సంప్రదించిన తరువాత ప్రతిజిల్లాలో స్టాండర్డ్ ఈల్డ్ ఏమిటి అనేది చూచి ఇనిక్వాలిటి తీసేసి డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్ స్టాండర్డ్ ఈల్డ్ నిర్ణయం చేశారు కనుక దాని ననుసరించి రెమిషన్ ఇవ్వటం జరుగుతున్నది రూల్స్‌లేకుండా పద్ధతి లేకుండా జరగటంలేదు రెండు అణాలలోపు అయితే సీజనల్ రెమిషన్ రూల్స్ ప్రకారం పూర్తిగా రెమిషన్ వస్తుంది. ఎబ్‌నార్మల్

కండిషన్స్ (డాట్ కండిషన్స్‌వుంటే (ట్రాక్ట్ కనుక ఆవిధంగా ఎఫెక్ట్ అయినప్పుడు స్పెషల్ రెమిషన్ రూల్స్‌ను ఏర్పాటు చేయటానికి అవకాశం కల్పించబడింది ఆ స్పెషల్ రూల్స్ ప్రకారం నాలుగు అణాలకు తక్కువ పండినప్పుడు పూర్తిగా రెమిషన్ ఇవ్వటానికి అవకాశం వుంటుంది నాలుగు అణాలనుండి ఆరణాలలోపు పంట పండితే సగం రెమిషన్ ఇవ్వటానికి వీలుంటుందని స్పష్టం చేయబడింది ఉదాహరణకు 10 గ్రామాలు ఒక ట్రాక్ట్‌గా తీసుకొన్నప్పుడు ఆ ఏరియా అంతా ఎఫెక్టు అయినదని మనం అనుకొన్నప్పుడు స్పెషల్ రెమిషన్ రూల్స్ ఎప్లయి చేసినప్పుడు కూడా 99 మందికి రావచ్చు, ఒకరికి రాకపోవచ్చు ఆదేవిధంగా ఒకరికి dry land కు రెమిషన్ వచ్చిందనుకోండి ఒకరు బావిద్వారా సేద్యంచేసి పంటపండిస్తే ఆ ఒక్కవ్యక్తికి రెమిషన్ రావటానికి వీలులేదు ఆ ట్రాక్ట్‌ను పూర్తిగా declare చేసినప్పటికి ఆవ్యక్తికి రావటానికి వీలులేదు పంట పండిన వారికి రెమిషన్ ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశంకాదు అతను బావిద్వారా పండించుకొన్నా, శ్రమపడి పండించి కొన్నా అది వేరే విషయం ఈ ఏరియా అంతా ప్రభుత్వం declare చేసింది కనుక పండించిన వ్యక్తికికూడా రెమిషన్ ఇవ్వాలనే వాదంలో న్యాయంలేదని మనవి చేస్తున్నాను గతవర్షంలో మొత్తం 3 కోట్ల 85 లక్షలు రెమిషన్ ఇవ్వటం జరిగింది అంతేగాక ఈ రెమిషన్ ఎక్కడ ఇచ్చారో ఆరైతులకు తక్కావి ఋణాలు కూడా వాయిదా వేయించాము స్పెషల్ రెమిషన్ రూల్స్ ఎప్లయి చేసి అక్కడ మాత్రం ఆ వ్యక్తులకు సంబంధించిన తక్కావి ఋణాలు వాయిదా వేయటం జరిగింది నార్మల్ రెమిషన్ రూల్స్ ప్రకారం ఇచ్చిన వారికి తక్కావి ఋణాలు వాయిదా వేయటం ఇంతవరకు జరగలేదు ఆ విధంగా చేయటం కూడా న్యాయం కాదని మనం అర్థం చేసుకోవచ్చును గత శాసన సభా సమావేశంలో నల్గొండ జిల్లా మొత్తం కాటకానికి గురి అయింది అక్కడ అందరకు రెమిషన్ ఇచ్చారా లేదా? నల్గొండకు సంబంధించిన దిండి ప్రాజెక్టు క్రింద కూడా పూర్తిగా రెమిషన్ ఇస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు చెప్పటం జరిగింది నల్గొండ జిల్లాలో సాధారణంగా ఈ రెమిషన్ రూల్స్ apply చేశాము ఏ తాలూకాలో సగం పండాయో ఎక్కడ పూర్తిగా రెమిషన్ రూల్స్‌లో గురి అయ్యాయో ఆలోచించటం జరిగింది దిండి ప్రాజెక్టు క్రింద 20 బస్తాలు పండించుకొన్న తర్వాత రెమిషన్ రావటం ఎట్లా న్యాయం అవుతుంది? Dry crop కు సంబంధించి కాని, wet crop కు సంబంధించి కాని ఆ ఇంటిగ్రేటెడ్ రెమిషన్ రూల్స్‌ను ఎప్లయి చేయటం జరిగింది దానికి ప్రత్యామ్నాయంగా ఎవరికి రెమిషన్ వచ్చిందో వారికి వెంటనే తక్కావి ఋణాలు కూడా వాయిదా వేయటం జరుగుతున్నది దానితో పాటు సెస్సులు కూడా వాయిదా వేయటం జరుగుతున్నది దాదాపు కోటి పై చిల్లర సెస్సులు వాయిదా వేయటం జరిగింది అది కూడా ఎవరికి రెమిషన్ వచ్చిందో అటువంటి వారికి వర్తించాలని స్పష్టం చేయటం కూడా జరిగింది అనంతపురం మొత్తం డిక్లేర్ చేశారు అంటే ప్రతి ఒక్కరి వద్దా తక్కావి ఋణాలు చేయకూడదని, లాండ్ రెవెన్యూ వసూలు చేయకూడదని ప్రభుత్వ ఉద్దేశంకాదు

ఎవరైతే నష్టపడ్డారో వాళ్లు తప్పకుండా మూడు సౌకర్యాలను పొందారు మొత్తం రైతులందరికి, అన్ని జిల్లాలలోను యిటువంటి సౌకర్యాలను యివ్వాలి అనటం సరియైనది కాదు అది ప్రభుత్వం ఉద్దేశ్యం కూడా కాదు Relief works కొరకు ప్రత్యేకంగా 2 కోట్ల 65 లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది "ఇది సరిపోతుందా" అని కొంతమంది గౌరవ సభ్యులు అడిగారు ఇదిగాక normal గా 14 కోట్ల చిల్లర expenditure ఉంది దానిని ఖర్చు చేయడానికి expedite చేస్తున్నాము దీనికి సంబంధించి Chief Engineer ను

Director of Agriculture ను, Local Administration Chief Engineerను సమావేశ పరచి ఆ డబ్బును ఖర్చు చేయాలని కోరాము పనులు లేని వాళ్లకు పనులు కల్పించాలని చెప్పాము ఇవిగాక additional relief works ఉన్నాయి జాగ్రత్తగా ఆలోచించి ఖర్చు చేయడం జరుగుతోంది మార్చి ఆఖరులోగా ఈ మొత్తాలను ఖర్చు చేస్తారు బావులు త్రవ్వకానికి, drinking water ను lorryల మీద తెచ్చేందుకు, యింకా యితర్రా కూడ యివ్వడం జరుగుతుంది జిల్లాలలో పరిస్థితులు ఎలా వున్నాయో తెలుసుకునేందుకు రెండవసారి Collectors' Conference కూడ పెట్టాము జిల్లాలలో పరిస్థితులను తెలుసు కున్నాము ప్లానింగు కమీషన్ అద్యయిజరు యార్డిగారు యిక్కడకు వచ్చారు వారికి కొన్ని జిల్లాలు చూపించాము వారు కలెక్టర్లు అందరితోను మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభిప్రాయాలను కూడ తెలుసుకున్నారు అందు చేత కేంద్రం నుంచి కొంతవరకు ఆయిన సహాయం వస్తుందని ఆశించవచ్చు

తరువాత district administration ను strengthen చేయాలని గౌరవ సభ్యులు చెప్పారు కలెక్టర్లకు యిప్పటికే, పనులు ఎక్కువ అయిపోయినాయి అందుచేత Selection Grade Dy Collector ను ఒకర్ని ప్రతి కలెక్టరుకు యిచ్చినట్లయితే, కలెక్టర్లు development కార్యక్రమాలను చూచుకొనుటకు వీలుంటుందని పలువురు సభ్యులు సూచించారు ఆ సూచనల మేరకు అటువంటి పోస్టులను మంజూరు చేశాము ఆ విధంగా district administration ను strengthen చేయాలని ప్రయత్నం చేస్తున్నాము

ఇక land reforms గురించి పలువురు సభ్యులు చెప్పారు సీలింగ్ యాక్టు గురించి యిదివరలో మనవి చేశాను దాని ప్రకారం 58 వేల చిల్లర ఎకరాలకంటే ఎక్కువ లభించదు ఒక ప్రొసీజరు లేకుండా, పంపకం చేయడం అంటూ జరుగదు ప్రొసీజరు ప్రకారం చేస్తున్నాము Land ఎక్కడ ఉందో, దాని స్వభావం ఏమిటో తెలిసికొని declare చేయాలిగాని, తొందరపడితే లాభం లేదు ప్రహ్లాదరావుగారు exemption యిచ్చారని, వారి ఉపన్యాసంలో అన్నారు Exemptions యిచ్చినా చట్టం ప్రకారమే యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను Efficient cultivation ఎక్కడైతే ఉన్నదో అటువంటి చోట్లలో exemptions యివ్వడం జరిగింది Production ను పెంచడానికే ఆ విధంగా exemptions యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను

తెలంగాణాకు సంబంధించినంత వరకు Inam Abolition Bill తెచ్చి పాసు చేసుకొన్నాము ఆంధ్ర ప్రాంతంనుంచి నెల్లూరు, విశాఖపట్టణం జిల్లాలనుంచి కూడ representations వస్తున్నాయి. అక్కడ ఎస్టేట్లలో ఉన్న రైతులకు రక్షణ లేకుండా ఉన్నది Section 3-D ను అమెండు చేయాలని ఆందోళన చేస్తున్నారు దాని గురించి పరిశీలన చేస్తున్నాము Estate Abolition Act చివర దశలో ఉన్నది కాబట్టి, యిప్పుడు వాటిలో మార్పు తీసుకొని రావడం అంత మంచిది కాదు Cultivation చేస్తున్న రైతుకు ప్రొటెక్షన్ యివ్వాలి త్వరలోనే, వచ్చే సెషన్ లోనే అమెండుమెంటు తీసుకొని రావాలని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది దీనికి సంబంధించిన వివరాలు అన్ని తెప్పించుకొన్నాము అలాగే అబాలిషన్ ఆఫ్ ఇంటర్మీడియరీస్ కూడ ఆలోచిస్తున్నాము అది కూడా చివరి దశలో ఉన్నది Compensationsయిచ్చి తీసివేయటం

జరుగుతున్నది ప్రభుత్వం వైపు నుంచి జాప్యం ఏమీ లేదు Courts stay ఇవ్వడం వల్ల ఆలస్యం అవుతున్నది స్టాట్యూటరీ రూల్సు ప్రకారం ఎంక్వయిరి జరగవలసి ఉంటుంది ఆక్షేపణలు తెలుసుకోవడానికి అవకాశం యివ్వవలసి ఉంటుంది ప్రభుత్వం వైపునుంచి మాత్రం జాప్యం జరుగుట లేదని మనవి చేస్తున్నాను విశాఖ పట్టణం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాలలో not taken over estates గ్రామాలలో చెరువుల మరమ్మతులు జరగడం లేదు అంటే పది లక్షల రూపాయలు, అట్టి చెరువు మరమ్మతులకు కేటాయించడం జరిగింది అందులో నాలుగు లక్షల రూపాయలు శ్రీకాకుళం జిల్లాకు, ఇంకొక నాలుగు లక్షల రూపాయలు విశాఖపట్టణం జిల్లాకు, మిగిలిన రెండు లక్షల రూపాయలు, ఆంధ్ర ప్రాంతంలో చెరువుల మరమ్మతులకు యివ్వడం జరిగింది శ్రీకాకుళం జిల్లా కలెక్టరుకు ఖర్చు పెట్టుమని చెప్పాము Clarification అడగడంలో అక్కడ కొంత జాప్యం జరిగింది Clarification పంపించాము అక్కడ వెంటనే, ఆ మొత్తాలను ఖర్చు పెడతారు ఇదివరలో దీని గురించి ముఖ్య మంత్రిగారు వివరంగా చెప్పారు అవసరం పడితే ఈ పది లక్షలే గాక యింకా యిస్తామని హామీ యిచ్చారు వచ్చే సంవత్సరం లోపల ఈ మరమ్మతు కార్యక్రమాలన్ని పూర్తి అవుతాయని మనవి చేస్తున్నాను

మాల్‌గుజారి, ముట్టాదారి రద్దు కావాలని గౌరవ సభ్యులు చెప్పారు ప్రభుత్వం దీని గురించి ఒక రెగ్యులేషన్ తయారు చేయించి, ప్రెసిడెంటు గారి కన్‌సెంటుకు పంపించింది ఏదో clarification కొరకు అది తిరిగి వచ్చింది త్వరలో తిరిగి దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది అని మనవి చేస్తున్నాను దీనివల్ల ఆటవిక మాల్‌గుజారి సిస్టమ్, ముఠాదారి సిస్టమ్ రద్దు గావించబడి, రైతువారి సిస్టమ్ ఏర్పడు తుంది దీనివల్ల రైతులకు నేరుగా ప్రభుత్వంతో సంబంధం ఏర్పడు తుంది

Assignment of lands గురించి చాల మంది గౌరవ సభ్యులు చెప్పారు 35 లక్షల ఎకరాల భూమి పంపిణి కావాలని కొంత మంది చెప్పారు నాకు ఈ లెక్కలు ఎక్కడ నుంచి వచ్చాయో అర్థం కావడం లేదు Forest, బంచరాయి, Communal lands దీనిలో చేర్చారు ఏమో తెలియదు 35 లక్షల ఎకరాలు పంచాలి, అనే దానికి నా దగ్గర సమాధానం లేదు ప్రభుత్వం దగ్గర ఏడు లక్ష ఎకరాలకు మించిలేదు దీనిని పంచడానికి ప్రయత్నాలు చేస్తున్నాము Special staff వేయాలని కొంతమంది కోరారు ఎక్కడ అవసరమైతే అక్కడ Special staff ను వేస్తున్నాము కలెక్టర్ల దగ్గరనుంచి ప్రపోజల్సు తెప్పించాము దాని గురించి పరిశీలన చేస్తున్నాము

మనం ముఖ్యంగా emergency లో demobilised soldiers కు కొంత భూమి కేటాయించవలసి వుంటుంది ఒక సంవత్సరం పైచిలుకు ban పెట్టడం వల్ల కార్యక్రమం కొంత కుంట పడింది ఈ soldiers కు ప్రతి జిల్లా లో యెంత భూమి కేటాయించాలో అంత కేటాయించడం జరిగింది అది గజిట్ నోటిఫికేషన్ జరిగింది మిగత భాగములు కేటాయించడానికి specified staff కావాలని proposals పంపించారు లేనట్లయితే normal staff target fix చేసి తొందరగా చేయడానికి వుత్తర్వులు యివ్వడం జరుగుతుంది Leases of banks విషయంలో యిదివరకు $\frac{2}{3}$, $\frac{1}{3}$ ratio పెట్టడం జరిగింది ఇది వరకు మూడు సంవత్సరములు అయితే యిప్పుడు అయిదు సంవత్సరములకు పెరిగింది

Leases మారిస్తే బాగుంటుందని చెప్పి కొంత మంది సభ్యులు చెప్పారు, అది మాత్రం న్యాయం కాదు రైతులు తన పశువులను మేపుకోడానికి అవకాశం కల్పించడానికి ratio పెట్టడం జరిగింది దాని వేరే వుద్దేశం మాత్రం కాదు రైతులు కూడా ఆ విధంగా ఆందోళన చేస్తూ వచ్చారు కొంత societies lease కు చేసినప్పటికి ఆక్షన్ పెట్టినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది Survey settlement విషయంలో ఇదివరకే మనవి చేశాము తెలంగాణాలో కూడా ఆంధ్ర pattern చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది అక్కడక్కడ కొన్ని అవకతవకలు జరుగుతాయని vague allegations చేయడం జరిగింది ఏ గ్రామంలో జరిగిందో చెపితే బాగుంటుందిగాని, corruption, corruption అని దీనిని ప్రత్యామ్నాయ పదంగా వుపయోగించాలని ఆ విధంగా చేయాలంటే అది న్యాయం కాదు Department Demands వచ్చినా corruption అని చెపితే దాని విలువ తీసివేసిన వాళ్లమవుతాం అలాకాక point చేసి ఎవరు యెక్కడ చేస్తున్నారో చెపితే చూడడం జరుగుతుంది ప్రసాదరావు గారు రెండు ప్రాంతాలలో జరిగిందని చెప్పారు తప్పకుండా మంచిదే జరుగు తుంది

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —సభ్యులు చెప్పింది vague గా లేదు vague గా వుందని చెప్పి మీరు అంటున్నారు Vague గా Question hour లో specific గా చెప్పారు అవసరమనుకుంటే మీ దగ్గర information వుంటే సమాధానం చెప్పండి లేకపోతే లేదని చెప్పండి Vague గా చెప్పారని సభ్యులను అనవసరంగా నిందిస్తారుదేనికి?

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి —సభ్యులు ఎవర్ని నేను నిందించలేదు ప్రసాదరావుగారు చెప్పారు కనుక వారిని ప్రత్యేకంగా అభినందించినాను Corruption అని general గా ఎవరైతే అన్నారో వారినే అన్నాను కాని generalize చేయడం నా వుద్దేశం కాదని మనవి చేస్తున్నాను డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో టాంకు బెడ్స్‌లో కొంత cultivate చేసుకోవాలని సంకల్పించ బడింది దానికి తగిన యేర్పాట్లు జరుగుతున్నాయి Refugee విషయం యింతవరకు మనవిచేశాము East Pakistan refugees, Burma, Ceylon refugees యొక్క rehabilitation కొరకు కేంద్ర ప్రభుత్వం యిచ్చే సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వారేమి చర్యలు తీసుకోవాలో land reclamation కొరకు ఆ విధంగా ప్రయత్నాలు జరుగు తున్నాయి Burma refugees కు loans ఏర్పాటు చేయడం Ceylon నుండి రాబోయే వారికి కూడా యేమి చేయాలో ప్రభుత్వం ఆలోచన చేస్తూనే వుంది

రెవిన్యూబోర్డు విషయం విశ్వనాథంగారు ఇంకా ఇతర సభ్యులు చెప్పారు ముఖ్యంగా ఈవిషయం Administrative Reforms Committee లో అంతర్భాగమే కనుక, వీరిపై ఒక నిర్ణయం తీసుకుంటుంది కనుక నేను ఇప్పుడు దీనిని గురించి చెప్పడం సందర్భం కాదనుకుంటాను Additional assessment విషయంలో Supreme Court వెళ్లడంకూడా legally justified అయినా ధర్మం కాదన్నారు Legal aspect లో ప్రభుత్వాని questions చేయవచ్చును Moral aspect లో ఆవిధంగా ప్రయత్నం చేస్తే ప్రభుత్వం కార్యకలాపాలు ఇబ్బందులు ఎదుర్కొనవలసిన అవసరం వుంటుంది కేవలం రైతులను బాధపెట్టాలని ప్రభుత్వ వుద్దేశంకాదు రైతులపైన పెద్ద భారం వేసి అతను మోయ

గల్గుతారా, లేదాయని ఆలోచించి Additional Assessment Act తీసుకురావడం జరిగింది కాని, రైతులను బాధించి బండలునెత్తి డబ్బు వసూలు చేయాలని ప్రభుత్వ వుద్దేశం కాదేకాదు చట్టం ప్రకారం ప్రభుత్వానికి రైతులనుండి రావలసిన డబ్బును రాబట్టుకుని, రైతులకు ఇంకా అదనంగా సౌకర్యాలు కల్పించుతుందేగాని వేరుకాదు రకరకాలవసూళ్లు చేస్తున్నారని చెప్పారు Land revenue, Takkavi వసూళ్లు కాక మిగలినది అతను ఇష్టముంటే ఇస్తాడు లేక పోతేలేదు బలర్దస్తీగా మాత్రం వసూలుచేయరు Act తీసుకువచ్చినప్పుడు చిన్నరైతులను exempt చేస్తే బాగుంటుంది అన్నారు Act తీసుకువచ్చినప్పుడు ఆవిధంగా చెపితే బాగుండేది ఇప్పుడు Act అయిపోయింది ఇప్పుడు discriminate చేసి కొంతమందిని తీసివేసి కొంతమందికి వుండాలంటే దాని pros and cons విచారించినప్పుడు merits and demerits వుండనే ఉన్నాయి ప్రభుత్వం ఒకసారి సీలింగ్ చేసినదంటే–100 రూ లు లోపు land revenue కట్టేవారు ఫలానా date లోపుగా అప్పు తీసుకున్నవారు అదంతా పూర్తిగా వసూలు చేయనక్కరలేదంటే subsequent గా ఒక G O ను ఇస్తే ఎన్నో జిల్లాలను విభజన చేసుకుని దాని మంచి ఏమైనా లాభం కలుగుతుందా అని ప్రయత్నం చేసిన పరిస్థితులు కొన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చాయి కనుక subdivision, fragmentation అన్నది అరికట్టడానికి ప్రయత్నం చేయవలసినదేకాని దానిని ప్రోత్సహించడానికి చర్య తీసుకున్నట్లయితే economic conditions చెడిపోయి వ్యవసాయ పరిస్థితులు పూర్తిగా మారిపోయే అవకాశముంది దానివిబట్టి ఎవరు ఎంత భూమి సేద్యంచేస్తే అంత భూమికి land revenue కడతారు గాని అంతకంటే ఎక్కువ కట్టరు ఆ విధంగా వుండడానికి అవకాశం లేదు పెద్దలు విశ్వనాథంగారు సెలవిచ్చినట్లు codification అనేది దానిలో చేర్చకపోవడం లోపం జరిగింది నేను ఒప్పుకుంటాను వచ్చే session లో land revenue, Land Codification, Famine Code కూడా సవరించవలసిన అవసరముంది కనుక ఈ మూడింటిని తీసుకురావడానికి ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది Declaration అంటే నాకు అర్థంకాలేదు రైతులకు కావలసినది కేవలం Declaration మాత్రమే కాక వాళ్లకు కావలసిన అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేయవలెనా? అని ఆలోచించి చేయవలసి వుంటుంది Land revenue remission ఇవ్వాలి తక్కావి ఋణాలు వాయిదా వేయాలి సిస్తులు వాయిదా వేయాలి Relief works చేయించాలి మంచినీటి సరఫరా చేయించాలి పనులు లేనివారికి పనులు కల్పించాలి పశువులకు పశుగ్రాసం ఏర్పాటు కావాలి ఇవన్నీ ఏర్పాటుచేసిన తర్వాత ఒక area declare చేసి దానికి ఒక పెద్ద scare create చేసిన దానికంటే మనం ఇంకా హెచ్చుగా పెంచడానికి ప్రయత్నం చేస్తే వ్యాయం జరుగుతుంది గాని లేకుంటే declaration వల్ల వచ్చేది ఏముంది? పోయేది ఏమిటి? దీనితో వచ్చే భేదంకూడా ఏమీలేదు తరువాత, ఇంకొక సభ్యులెవరో చెప్పినారు ఒక portion లో cultivate చేసి, మరొక సర్వే నంబరుగల పోర్షను సగం cultivate చేస్తే దానికికూడా పూర్తిగా శిస్తు తీసుకుంటున్నారు అని వారన్నారు దాని విషయంలో ప్రభుత్వం ఇదివరకే పరిశీలనచేసి ఉత్తరువులు ఇవ్వడం జరిగింది అది రైతు neglect చేసినాడా, లేక అతని అశక్తతవల్ల చేయలేక పోయినాడా అని మార్గం జరుగుతుంది Natural condition నుండి అతను సేద్యం

చేయలేక పోయినాడు అని అనుకున్నప్పుడు cultivate చేసినంతవరకే శిస్తు తీసుకుని మిగతా పోర్షనుకు తీసుకోకూడదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది వెంకన్నగారు కలెక్టర్లపై ఆధారపడకూడదన్నారు మరి ప్రభుత్వం నడిచేది ఎట్లా? అక్కడి పరిస్థితులన్నీ తెలుసుకోవడానికి కలెక్టరు రిపోర్టు తెప్పించుకోవలసి వుంటుంది ఎక్కడైనా కలెక్టరు తప్పుచేస్తే అటువంటివాళ్లను locate చేస్తే బాగుంటుందికాని అసలు కలెక్టర్లమీదే ఆధారపడకూడదు అని అనడం న్యాయంకాదు తరువాత అజ్మాయిషీ చేయాలన్నారు ఎవరు చేయాలి అజ్మాయిషీ? రెండణాల పంట పండిందా? నాలుగణాల పంట పండిందా? అనేది ఎవరు అజ్మాయిషీ చేయాలోకూడా సభ్యులు సూచిస్తే బాగుండేది ఎవరిమీదో ఒకరిమీద మనం ఆధారపడవలసి వుంటుంది దానికికూడ మనం ఒక పద్ధతి పెట్టుకున్నాం ఎంతపంట పండినది village officers note చేయాలి తహశీల్దార్లు surprise inspection కూడా చేయవలసి వుంటుంది తాశీల్దారు చేయడమేకాకుండా దానిపై R D O కూడా 10% of the area అజ్మాయిషీ చేయవలసి వుంటుంది Ajmaishee intensive ajmaishee, over ajmaishee, ఇవన్నికూడాపెట్టి కార్యక్రమం సక్రమంగా చేయాలని ప్రయత్నిస్తున్నాం ఒకవేళ ఎక్కడైనా అన్యాయం జరిగిందనుకుంటే అప్పుడు ప్రత్యేకంగా మనం investigate చేయడానికి అవకాశం కూడావుంది కనుక ఎక్కడైనా అన్యాయం జరిగితే దాన్ని locate చేస్తే తప్పక action తీసుకుంటాం గత సంవత్సరం అనంతపురం జిల్లా, ఉరవకొండలో సక్రమంగా జరగలేదని వెంకన్నగారు వ్రాస్తే ప్రత్యేకంగా కలెక్టరును investigate చేయమన్నాం Board member కూడా అక్కడకు వెళ్లడం జరిగింది కాని మొత్తం ఏరియా అంతా, లక్షలు, కోట్లు ఎకరాలు అన్నికూడా ఒక ఆఫీసరు ఇక్కడినుండి వెళ్లి అజమాయిషీ చేయడానికి వీలౌతుందా అని ఆలోచించాలి నత్తివేడు తాలూకా విషయం బాలకృష్ణయ్యగారు చెప్పినారు దానితోపాటు చిత్తూరు జిల్లాలో ఇతర తాలూకాలలో కూడా ఇటువంటి పరిస్థితులు వున్నవని చెప్పడం జరిగింది వెంటనే కలెక్టరుకు చెప్పినాం సబ్–కలెక్టరు వెళ్లి విచారణ జరిపినాడు కలెక్టరుకూడా స్వయంగా కొన్ని గ్రామాలకువెళ్లి విచారణ జరిపిన తరువాత అక్కడ తహశీల్దారువల్ల జరిగిన లోపాలన్నీ సవరించడం జరిగింది కొన్ని తాలూకాలకు పూర్తి రెమిషను, కొన్ని తాలూకాలకు ½ రెమిషను ఇవ్వడం జరిగింది అదేవిధంగా funds కేటాయింపుకూడా జరిగింది చిత్తూరు తాలూకాలో కొన్ని బోగస్ పట్టాలు ఇచ్చినారని సభ్యులు చెప్పినారు ఎవరెవరికి అటువంటి బోగస్ పట్టాలు ఇచ్చినారోకూడా సభ్యులు చెబితే తప్పక పరిశీలన చేయించడం జరుగుతుంది మోహనరావుగారు మాట్లాడుతూ నేను ఎక్కడో ఒక ఉపన్యాసంలో చేసిన ప్రసంగాన్ని ఇక్కడ తీసుకు వచ్చారు రివిన్యూ మినిస్టరుగా నేను గాకున్నా మరెవరున్నాగాని పన్నులు వేయక తప్పదనీ, ఈనాలుగు సంవత్సరాల నుండి ఏదో ఒక రకమైన పన్ను వేస్తూవేవున్నామనీ ఈపనిని నా స్థానంలో ఎవరున్నావరే చేయవలసి వస్తుందనీ ఈ rock blasting unit వేసి నేను కూడా ఒక మంచి పనిచేసే అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నానని నేను ఆ inauguration meeting లో చెప్పిన దానికి వారు వేరే విధంగా అర్థం తీస్తున్నారు

శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్య —వారు ఒక మంచి పని ఇప్పటికైనా చేసినారుగదా అని వారిని అభినందించినారు.

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి —వారు ఆవిధంగా చెప్పలేదండి

సర్రేకాల్వల విషయం చెప్పినారు దాని విషయంలో నేను ప్రత్యేకంగా చూస్తున్నాను ఎక్సైజు విషయంకూడా కొంత మంది సభ్యులు మాట్లాడినారు దానికి సంబంధించినంతవరకు legislation తొందరగా తీసుకురావాలని ప్రయత్నం జరుగుతూనే వుంది ఆ legislation వచ్చినప్పుడు దానిలో మంచి చెడు చర్చించుకునే అవకాశంవుంది ఇదివరకు $6\frac{1}{4}$% increase ఏదైతే వుందో దాన్ని Co-operative Societies కు తగ్గించి 3% వరకూ చేయడం జరిగింది Co-operative Shops ప్రతి సంవత్సరం 8% increase అవుతూ వుంటే, Co-operative Societies కు సంబంధించి ప్రతి సంవత్సరం 3% increase అవుతోంది గనుక ప్రభుత్వం Co-operative Societies సక్రమంగా పనిచేస్తున్నవా లేక non-co-operative shops సక్రమంగా చేస్తున్నవా అనే విషయం వస్తుంది గనుక ఈవిధంగా చెయడం జరిగింది దామోదరరెడ్డిగారు జమాబందీ జరుగనివ్వకూడదన్నారు జమాబందీ జరగకపోతే ఎట్లా ? మనకు ఎట్లాగూ codification వస్తున్నది గనుక అప్పుడు ఆలోచన చేయవలసి వుంటుంది అప్పుడు వారు ఏమైనా సలహాలు ఇస్తే పరిశీలించే అవకాశం వుంటుంది Village Officers విషయంలో, వారి grievances విషయం ఎట్లా solve చేయాలా అనే విషయం ప్రభుత్వం ఆలోచన చేస్తూనేవుంది భద్రాచలం Village Officers విషయం గౌరవ సభ్యులు ప్రత్యేకంగా మాట్లాడినారు భద్రాచలం Village Officers కు కొంత interim relief ఇవ్వవలసిందని ఉత్తర్వులు ఇచ్చింది భద్రాచలం తాలూకాలో survey and settlement సరిగా జరుగలేదు ఆ తాలూకాలో 64 మంది Village Officers వున్నారు అంత మంది అవసరంలేదని కలెక్టరుకూడా చెబుతున్నారు మళ్ళీ Collector remarks కోసం పంపినాము ఈ survey and settlement అయ్యేవరకు కొంత ఆలస్యం జరుగుతుంది కనుక తాత్కాలికంగా ఎంతవరకూ వారికి సహాయం చేయడానికి వీలవుతుందో, వారి salaries విషయంకూడా ఆలోచించడానికి ఖమ్మం కలెక్టరుకు వ్రాసినాము దానికి సమాధానం రాగానే దానిపై చర్య తీసుకోవడం జరుగుతుంది మిగతా గౌరవ సభ్యులు చాలా మంది చెప్పిన దానికి నేను సమాధానం ఇదివరకే మనవి చేసినాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు —నేను అడిగినదానికి సమాధానం చెప్పలేదు

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి —వారు 2 65 కోట్లు చాలవు అన్నారు దానికి రు 14 కోట్లు నార్మల్ ఖర్చుకూడా వున్నదని చెప్పినాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు —ఆ విషయం అసలు నేను మాట్లాడలేదండి నేను మాట్లాడినది పుస్తకాల విషయం, బట్టల విషయం రెడిమేడ్ గూడ్సు విషయముమ

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి —ఇప్పుడువున్న tax తీసేస్తే అది తప్పకుండా రిలీఫ్ అవుతుంది తీయకుండా వుంటే ప్రభుత్వానికి అదనంగా కొంత డబ్బు వస్తుంది ఈ రెండింటికీ ఆవిధమైన సంబంధం వున్నది గనుక దేనిపైన వుండాలి, దేనిపైన వుండకూడదు అనేది వేరే విషయం కనుక

ప్రభుత్వం దీని విషయములో ఆలోచన చేసింది మళ్ళీ ఆలోచన చేయడానికి అవకాశం వుంది లంకభూమి విషయమై నేను ఇప్పుడు సమాధానం చెప్పలేని స్థితిలో వున్నాను కనుక తరువాత వ్రాసి పంపిస్తాను

వావిలాల గోపాలకృష్ణయ్యగారు వూళ్లవారీ రెమిషను ఇవ్వాలన్నారు దానికి సమాధానం నేను ఇదివరకే మనవి చేసినాను వూళ్లవారీని ఇచ్చినట్లయితే చిక్కువస్తుంది పంటపండని వారికి రెమిషను ఇవ్వాలనేది మన వుద్దేశం వూళ్లవారీ రెమిషను అంటే పండినవారికీ పండనివారికీకూడా ఇవ్వవలసి వస్తుంది అందువల్ల వ్యక్తిగతంగా ఎవరికి పంటలు పోయినాయో వారికి ఇస్తే బాగుంటుంది 50 'B' విషయమైతేనేమి, 67, 'A' విషయమైతేనేమి గౌరవ సభ్యులు చాలామంది చెప్పారు Time కూడా పొడిగించారు దరఖాస్తులు చేసుకొంటున్నారు ఉన్న ఉద్యోగస్తులు చేయలేదని అనుకొన్నప్పుడు cases ఎక్కువ register అయినచో వాటిని గురించి ఆలోచన చేసుకొనవచ్చు బోధన్ విషయంలో ప్రశ్నోత్తరాల సమయంలో ఇదివరకు సమాధానం చెప్పారు అది తేలలేదని చెప్పినప్పుడు వెంటనే నేను వ్రాసి పంపించాను Board Member వెళ్లి complainants కు అవకాశమిచ్చి, దానిని మళ్లా పరిశీలన చేయాలని చెప్పి వ్రాసి పంపించాము దానికి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —నాగార్జునసాగర్ ఆయకట్టు క్రిందవున్న నౌకరి ఇనాం భూములకు అప్పు లివ్వడం లేదు అవి రెవిన్యూ డిపార్టుమెంటు క్రింద లేదంటారు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పామన్నారు అది వెంటనే చెప్పే పరిస్థితిలో లేను మిగతా శాఖలతో ఆలోచించవలసిన విషయం కనుక తర్వాత చెప్పగలనని మనవి చేస్తున్నాను గౌరవసభ్యులు అడిగిన కొన్నింటికి సమాధానం ఇచ్చాను టైము లేదు కనుక మిగతా వాటికి సమాధానం చెప్పలేకపోయినాను మిగతా వాటిని గురించి వివరంగా పరిశీలనచేసి అమలు జరుగడానికి చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను ఉన్నటువంటి cut motions ను withdraw చేసుకొనవలసిందిగా గౌరవ సభ్యులందరిని ప్రార్థిస్తున్నాను

శ్రీ ఎన్ ప్రసాదరావు —తెలంగాణా టెనెన్సీ చట్టంలోని section 47 గురించి చెప్ప లేదు అలాగే చల్లపల్లి రాజాగారు 3, 4 వేల ఎకరాల లంకభూములను స్వాహా చేశారు దాని విషయంలో కూడా ఏమీ చెప్పలేదు

శ్రీ ఎ సర్వేశ్వరరావు —పుస్తకాలపై sales tax వుండదనే అభిప్రాయంలో మంత్రిగారు వున్నారు ఇప్పుడు లేదు తెల్లకాగితాల పుస్తకాలకు మినహాయించారు విద్యార్థులకు కావలసిన Ruled books పైనా, unruled books పైన tax వేస్తున్నారు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —Note books పైవున్నదని వారు చెప్పారు

శ్రీ ఎ సర్వేశ్వరరావు —దానినే తీసివేయమంటున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ప్రసాదరావుగారు అడిగినవాటికి సమాధానం చెప్పకుండా కూర్చున్నారు కారణం ఏమిటి ?

శ్రీ ఎన్ ప్రసాదరావు —నేను చెప్పినవాటికి సమాధానం రాలేదు ప్రభుత్వ విధానాలు అందరికీ తెలుసు Tribal Regulationsను అముపరచమని R D O లకు ఉత్తర్వులు ఇచ్చారు దానిని తీసివేసి Civil Courts కు వప్పచెప్పమని చెప్పారు వారు camp లకు పోతుంటారు, ఇబ్బందులు జరుగుతున్నాయని చెప్పాను దానిని గురించికూడా చెప్పలేదు

శ్రీ కె గోవిందరావు —గ్రామాలలో వున్నటువంటి ఈనాంల గురించి legislation వచ్చే సెషన్‌లో తీసుకు వస్తామనే హామీ ఇవ్వాలని కోరుతున్నాను విశాఖ జిల్లాలో చెముడు అనే యెస్టేటువుంది పూర్వం survey కాలేదు రికార్డ్సు పోయినవి సరైన రికార్డ్సు తయారు చేయించేదానికి చర్యలు తీసుకొంటారా ?

శ్రీ పి రాజగోపాలనాయుడు —Supreme Court directions కు వ్యతిరేకంగా చేశామని మంత్రిగారికి తెలిపినాము దానిని గురించి విచారణ చేయిస్తారా ?

శ్రీ కె రామచంద్రారెడ్డి —కౌలుదారీ బిల్లు గురించి ఏమీ చెప్పలేదు 58 వేల ఎకరాల భూమి సీలింగుకు వున్నదన్నారు దానిని ఏమి చేయపోతున్నారు రైతాంగంపై వేస్తున్న అపరాధాన్ని వేస్తున్నారు దానిని రద్దుచేస్తారా?

శ్రీ డి సీతారామయ్య —అధ్యక్షా, కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వాల Civil Supplies Commissioners కలిసి ఒక విషయాన్ని గురించి చర్చించినట్లు పత్రికలలో వచ్చింది కరువువల్ల బాధపడుతున్న ప్రాంతాలలోని ప్రజలకు ధాన్యం కొంత ఉచితంగా సప్లయి చేయాలని నిర్ణయించినట్లు దానిని గురించిన లోగట్టు సేకరించి తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు తెలిసినది

శ్రీ ఎన్ మోహనరావు —వరంగల్ జిల్లా రెమిషన్ గురించి అడిగాము, సమాధానం చెప్పలేదు దున్నకుండా వున్న భూములకు కూడా వసూలు చేస్తున్నారు దానిని గురించి కూడా అడిగాను దానికికూడా సమాధానం చెప్పలేదు అబ్కారీచట్టం జూన్‌లో తీసుకవస్తామని చెబుతున్నారు దానిని గురించి assurance ఇస్తారా ?

శ్రీ కె బాబూరావు —పోలవరం తాలూకాలో గిరిజనులకు కేటాయించిన భూమిని ఇతరులకు ఇవ్వడానికి ప్రయత్నించినట్లు తెలిసినది దానికి అప్పు ఆర్థిక మంత్రిగారు ఇవ్వడానికి సిద్ధంగా అయినట్లు తెలిసినది భూములకు తిరిగి గిరిజనులకు ఇప్పించేట్లు చేయాలని కోరినాను సమాధానం చెప్పలేదు

శ్రీ జి సి వెంకన్న (ఉరవకొండ) —జిల్లా కలెక్టర్లందరూ బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారని కాదు నావాదన అనంతపూర్‌జిల్లా కలెక్టరు గురించి మాట్లాడినాను మంత్రిగారు విచారణ చేయాలి వెలరోజుల నుండి రాయంపల్లి రామాపురం మొదలగు గ్రామాలలో నీరు లేదు B D O కు సమితి ప్రసిడెంటుకు రిపోర్టు చేశారు ఇంత వరకు బావులు త్రవ్వలేదు క్రిందటి కలెక్టరు గారు తాడిపర్తి గుత్తి తాలూకాలకు 50% రెమిషన్ అని మిగిలిన వాటికి పూర్తి రెమిషన్‌చెప్పి రిపోర్టు పంపించారు అన్ని జరిగిన తరువాత Notes ఇవ్వడం జరిగింది దానిని గురించి విచారణ చేయాలని కోరుతున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — చెప్పిన విషయాలు చెప్పకండి

Sri *D Seetharamiah* —I am not repeating I am only stating what is to be answered కేంద్రప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసి చెప్పినప్పటికీ రాష్ట్రప్రభుత్వం రాయలసీమలో కరువు వస్తే ఏర్పాటు చేయలేదు ఆప్రాంతాలలో కొంతమందికైనా ఉచితంగా ధాన్యం ఇవ్వడంగాని, లేక పూర్వం వలె గంజి కేంద్రాలను ఏర్పాటు చేయడంగాని జరుగుతుందా అని అడుగుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మెదక్ కలెక్టరుపై ఫిర్యాదు చేశారు ఆయనను ఏమిచేశారు? గజిటీర్సును గురించి ఏమి చేశారు? ఏ stage లో వుంది ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — sec 47 ను రిపీల్ చేయాలని ప్రకాదరావుగారు చెప్పారు అదిచేయవలసిన అవసరమున్నదని భావిస్తున్నాను దానివల్ల ఇబ్బంది కలుగుతున్నది రిపీల్ అయినపుడు లెజిస్లేషన్, రెగ్యులరైజేషన్ చేసుకొనడానికి అవకాశం వుంటుంది Integrated Tenancy Act అమలులోకి వచ్చినట్లయిన sec 47 delete చేయబడుతుంది అప్పుడు ఈ ఇబ్బంది తొలగిపోతుంది

గజెటీర్సు విషయం గోపాలకృష్ణయ్యగారు చెప్పారు దానికి ఒప్పుకొనడం జరిగింది కడప డిస్ట్రిక్టు గజెటీర్ రావడంలో కొన్ని కారణాలవల్ల ఆలస్యం జరిగింది నూతనంగా ఎడిటర్‌ను వేయడం జరిగింది ఇప్పుడు కడపజిల్లా గజెటీర్ ప్రచురణలో ఉన్నది అనంతపురం గజెటీర్‌కూడ చివరిలో ఉన్నది దాదాపు పూర్తి అయినది కర్నూలు, అనంతపురం, కరీంనగర్‌లకు సంబంధించి సమాచారం సేకరించబడింది ఇప్పుడు కార్యక్రమం చురుకుగా సాగుతోంది కడపది రిలీజు అవుతుంది ఇది ఫైనల్ అయిన తరువాత కేంద్ర ప్రభుత్వానికి పంపాలి, అక్కడ experts చూస్తారు ఇది వారు చూడటం జరిగింది వారి కామెంట్స్ ప్రకారం ఇప్పుడు సవరించాము; ప్రింటింగ్‌కు పోయింది, తొందరలోనే వస్తుంది

సెక్షన్ 32 d, విషయం ఇదివరకే మనవిచేశాను సాధ్యమైనంత త్వరలో, వచ్చే సెషన్‌లో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ప్రభుత్వం ఇదివరకే జిల్లా కలెక్టర్సుకు ఆదేశం ఇవ్వడం జరిగింది వేరువేరు రసీదులు ఇవ్వాలని ఉత్తర్వులుకూడ ఇవ్వడం జరిగింది రాజగోపాల్ నాయుడుగారు రసీదులు నాకు ఇచ్చారు, సెక్రెటరీకి ఇచ్చాను చూడటం జరుగుతుంది ఎక్కడెక్కడ ఉల్లంఘన జరిగిందో విచారణ జరుగుతుందని మనవి చేస్తున్నాను ఉచితంగా ధాన్యం సరఫరా చేయాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు—అనంతపురంలో ఇవ్వాలని చెప్పారు Relief works కు 2 65 కోట్లు ఎక్కడైతే ఇచ్చామో అక్కడ సబ్సిడైజ్డు రేట్సు ప్రకారం ధాన్యం ఇవ్వవలసి యుంటుందని ఇదివరకే ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది ఆప్రాంతంలో సబ్సిడైజ్డురేట్సు ప్రకారం, బియ్యంగాని, ధాన్యంగాని అమ్మినప్పుడు మార్కెటు రేటుకంటే తక్కువగా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది Affected districts లో ప్రభుత్వం డబ్బు కేటాయింపు చేసింది.

డ్రింకింగ్ వాటరుకు 70 వేలు ఇచ్చారు గాని రెండు గ్రామాలలో—ఉరవకొండ తాలూకాలో—అమలు జరుగుటలేదన్నారు నోట్ చేసుకున్నాను కలెక్టరును కనుక్కొని అక్కడ బావులు లోతు చేయించడానికి ఎందుకు ప్రయత్నం జరగలేదో, తాత్కాలికంగా లారీలద్వారా నీరు ఎందుకు సరఫరా చేయడంలేదో కనుక్కొని ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను

గిరిజనుల గురించి ఇదివరకే రూల్సు స్పష్టంగా ఉన్నవి ఏజన్సీ ఏరియాస్‌లో non-Girijans ఆస్తులు పాస్తులు తీసుకొనుటకు అవకాశం లేదు అది ఉల్లంఘనచేసి తీసుకొన్నట్లయితే టైటిల్ రావడానికి అవకాశంలేదు అటువంటి ఎలియనేషన్సు జరిగినప్పటికీ invalidate చేయబడతాయి మాల్గుజారీ, ముట్టేదారి సిస్టమ్ ఎబాలిష్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రెసిడెంటుగారి అసెంట్ కొరకు పంపడం జరుగుతుంది

శ్రీ కె బాబురావు —గిరిజన భూములు లీజుకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము దానిని గురించి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను—

శ్రీ కె రామచంద్రారెడ్డి —సీలింగ్‌కు పైబడిన 58 వేల ఎకరాల భూమి ఏమిచేయ బోతున్నారు? కౌల్దారీచట్టం గురించి ఏమి చెప్పలేదు 419 జి ఓ అపరాధమిత్తి వసూలుగురించి కూడ ఏమిచెప్పలేదు

*Sri N Ramachandra Reddy* —The surplus land will be disposed of according to the Rules

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —లంకల విషయం ఏమిటి అని అడిగితే చెప్పలేదు దివి తాలూకా చల్లపల్లి ఎస్టేటులో ఉన్నది—ఇవ్వడానికి వీలులేదని ట్రిబునల్ తీర్పు చెప్పింది ఆ లంకలు (3000) ఒకే లేండ్‌లార్డ్ ఎంజాయమెంట్‌లో ఉన్నవి జనరల్ డిబేట్‌లో దానిని raise చేశాము ఎన్నిసార్లు చెప్పాము మంత్రిగారు ఎందుకు సమాధానం చెప్పరు? మౌనం అర్ధాంగీకారమని చెబుతు అవిధంగా అనుకోమంటారా?

*Sri N Ramachandra Reddy* —I take the information, Sir

*Sri Pillalamarri Venkateswarlu* —Why was it not enquired into ?

*Sri N Ramachandra Reddy* .—That has not been brought to my notice How can I imagine ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —మీ రెవిన్యూ ఆఫీసర్లు, కలెక్టరు, రెవిన్యూ సెక్రటరీ ఏమి చేస్తున్నారు ? What are they doing?

*Sri N Ramachandra Reddy* —Anyway I take the information and I will look into the matter

Demand No I—Land Revenue—Rs 87,41,000

*Mr Deputy Speaker* —I shall now put the cut motions to vote The question is

"To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

(The failure of the Government to distribute banjar lands to the landless poor and set up effective machinery for the same)"

The cut motion was declared negatived

*Sri Pillalamarri Venkateswarlu* —Sir, I demand a division by noting down the names

*Sri Tenneti Viswanatham* —I am sorry, the Chair cannot refuse noting the names Otherwise what is the division for ?

*Mr Deputy Speaker* —I think the Speaker has the discretion We shall look into it

*Sri Tenneti Viswanatham* —I can understand the division is at your discretion If they are frivolous you can refuse it What is a division ? When we ask, you have got to note the names

*Mr Deputy Speaker* —Yesterday also I did the same thing

*Sri Tenneti Viswanatham* —When a division is granted, you have got to call the names

*Mr Deputy Speaker* —The practice was not there

Ayes 23, Noes 86

The cut motion was negatived

*Mr Deputy Speaker* —The quesion is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

To disapprove the action of the Government in booking "B" memo, to all Land Lords in Repalli village, Divi taluk in the name of one big landlord, Raja of Challapalli

The cut motion was negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

రెవెన్యూ వసూళ్ల సందర్భమున గ్రామాధికారులు రైతులు చెల్లించాల్సివున్న పన్ను మతాలిబా తఖ్తాలను తయ్యారు గావించి చావిడిపై పెట్టాలేనని వున్నప్పటికీ అలా పెట్టబడుట లేదు తఖ్తాలను చావిడిపై పెట్టుటకు ప్రభుత్వం చర్యలు తీసికొనుటలో విఫలమైనందుకు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenuc by Rs 100

ఏ నెల వేతనం ఆ నెల పటేలుసిందులకు ఇచ్చుటకు ప్రభుత్వం తగుచర్య తీసికొనందువల్ల పటేలుసిందులకు కలుగుచున్న కష్టము ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

రెవిన్యూ ఆఫీసులందు సంవత్సరాలకొలది కేసులు పెండింగులో వుండుటవల్ల రైతాంగానికి కలుగుచున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకుగాను,

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

చాలాకాలమునుండి ఎంతో శ్రమ ప్రయాసలకోర్చి సాగులోకి తెచ్చి పంటలు పండించుచున్న భూమిలేని వ్యవసాయకూలీలపై రెవెన్యూకు 10 నుండి 20 ఇంతల జుల్మాన విధించుచున్న ప్రభుత్వ అపమర్థ దివాలా కోరు విధానమును విమర్శించుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

ఆంధ్రప్రదేశములో వ్యవసాయానికి యోగ్యముగా 30 లక్షల ఎకరాల బంజరు భూమిని, వ్యవసాయ కార్మికులకు, బీదరైతాంగానికి పంపకముగావించి అధికాహారోత్పత్తిని గావించుటకు పూనుకొనుటలో ప్రభుత్వం విఫలమైనందుకు ప్రభుత్వ విధానాన్ని విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs. 100

హైకోర్టు అదనపు భూమిశిస్తు చట్టం చెల్లనేరదని తీర్పు ఇచ్చిన తరువాత సుప్రీంకోర్టు పాత చట్టం ప్రకారం పన్ను వసూళ్లకు వేరే రసీదు, కొత్తచట్టం ప్రకారం పెంచబడిన పన్ను వసూళ్లకు వేరే రసీదులు ఇవ్వబడాలేనని తీర్పు ఇచ్చినప్పటికి గ్రామాధికారులు తత్ విరుద్ధముగా నడుస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికితెచ్చి ఆ విధానాన్ని అరికట్టుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలందు వేరు వేరుగా అమలులోవున్న రెవెన్యూ చట్టాలను క్రోడీకరించి మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తించే విధంగా వేరే చట్టాన్ని ప్రభుత్వం గావించుటకు విఫలమైనందుకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

తెలంగాణాలోని నల్లగొండ జిల్లా, ఖమ్మం జిల్లా ఆంధ్రప్రాంతములోని చిత్తూరు, అనంతపురం లాంటి జిల్లాలందు అనావృష్టివల్ల కరువు పరిస్థితులు ఏర్పడినవని ప్రభుత్వం ప్రకటించికూడా కరువు నివారణ పనులు కరువు బాధితులకు తిండి గింజలు సప్లయి గావించుటకు ప్రభుత్వ ఏలాంటి చర్యలు తీసుకోనందుకు ప్రభుత్వ దివాలాకోరు విధానాన్ని విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

భూముల క్రయవిక్రయాదులను చట్టసమ్మతంగావించుచు ప్రభుత్వం 50 బి సవరణ చట్టం గావించింది ఆ 50 బి క్రింద తహశీల్‌దార్లకు పెట్టుకొన్న వేనకువేల దరఖాస్తులపై ఏలాంటి విచారణ గావింపబడలేదని దరఖాస్తులు పెట్టుకొన్నవారిని పట్టాదారులుగా గుర్తించుటకు ప్రత్యేక స్టాఫ్‌ను నియమించుట ఎంతేని అవసరమని ప్రభుత్వదృష్టికి తెచ్చుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

తెలంగాణాలో అమలులో వున్న రాయత కౌలుదారి చట్టాన్ని మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు వర్తింప చేయుటకు ప్రభుత్వం ఏలాంటి చర్య తీసుకోనందుకు ప్రభుత్వ విధానాన్ని విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

రెవిన్యూ ఆఫీసులందు జరుగుతున్న జాప్యం అములులోవున్న లంచగొండితనాన్ని ఆపుటకు లేక తగ్గించుటకైనా ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోనందుకు విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

భువనగిరి తాలూకాలోని ముల్కలపల్లి భూమిని ఆ గ్రామము ఆ గ్రామ ప్రక్కనేగల భూమిలేని వారికి పేదరైతులకు పంపకము చేసే బదులు నాగార్జునసాగర్ ముంపుకు గురైన వారికి కేటాయించుటకు కలుగుచున్న ఇబ్బందులను, ప్రభుత్వ దృష్టికి తెచ్చి ముల్కలపల్లి తదితర ప్రక్క గ్రామాలవారికి కేటాయించుటకు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

మైసూరు, మద్రాసు రాష్ట్రములందు ఇవ్వబడుచున్న డి ఎ మూల వేతనాలకన్నా తక్కువ ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్ జి ఓ స్ కు ఈప్రభుత్వం ఇస్తున్నందుకు ఎన్ జి ఓ స్ తమ అసంతృప్తిని అనేక రూపాల తెలిసినప్పటికీ ఈ ప్రభుత్వం తమ మొండి వైఖరిని విడవాడనందుకు విమర్శించుటకు గాను, ఎన్ జి ఓ స్ కోరుతున్న న్యాయసమ్మతమగు కోరికలను అంగీకరించలేని ప్రభుత్వాన్ని డిమాండు చేయుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు క్రిందగల భూములందు కేన్ క్రాప్ చేస్తున్నప్పటికి గ్రామ రికార్డులలో ప్యాడి క్రాప్ చేస్తున్నట్టు చూపుచూ కేన్ అసెస్‌మెంటు వసూలు గావించుచు తహశీల్‌లో మాత్రము ప్యాడి క్రాప్ పన్ను మాత్రము కట్టుచున్నట్లు ప్రభుత్వదృష్టికి 1960–65 సంవత్సరములందు 80 లక్షల డబ్బువరకు గ్రామాధికారులు రెవెన్యూ ఆఫీసర్లు కలిసి కొట్టివేసినారని ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ బేషరంగా విచారణ గావించుటకు ప్రభుత్వం జంకుచున్నందుకు ప్రభుత్వ విధానాన్ని బట్టబయలు గావించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నిజామాబాదు జిల్లా, బోధన్ తాలూకాలోని సాలూరు, ఎత్తొండ గ్రామాల ఇరుసాలువాములు ఇవ్వాల్సినదని బోధన్ తహశీల్‌దారు గారికి 17–12–65 తేదీన శ్రీ వేమూరి బాలయ్యగారు దరఖాస్తు పెట్టుకోగా ఇరుసాలు వీకు ఇవ్వబడదని తహశీల్‌దారు నిరాకరించడం ప్రభుత్వదృష్టికి తెచ్చి తగుచర్య గైకొనుటకు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs. 100

బోధన్ తాలూకాలోని వంటకరుదు గ్రామంలోని సర్వే నెం 401, 402, 403, 404లో చెరుకు పంటపండింపబడి చెరుకువన్ను 1960–65 సం అందు గ్రామాధికారులు వసూలుగావించి ప్యాడి పండించినట్లు తహశీల్‌లో పన్నుకట్టి తక్కిన మిగులు మొత్తాన్ని గ్రామాధికారులు రెవెన్యూ అధికారులు ఎలా కొట్టివేస్తున్నారో ప్రభుత్వదృష్టికి తెచ్చుటకుగాను

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure of the Government to releive the villages of Dancherla and Kottala of Gooty Samithi from scarcity of Drinking water

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

The failure of the Government in not providing adequate funds for alleviating the famine conditions in Rayalaseema

The cut motions were negatived

*Mr Deputy Speaker* The questions is

"To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

(Failure of the Government in starting famine works as promised by Government in the chronic famine areas)"

The cut motion was negatived

*Mr Deputy Speaker* —The question is

"To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs. 100

(Failure of the Government to allot specific provision in the plan to eradicate famine from the chronic famine affected areas like Anantapur District, Kurnool, etc )"

The cut motion was declared negatived

*Sri Pillalamarri Venkateswarlu* —Sir, I demand a division

The House then divided thus

Ayes 23 : Noes 86

The cut motion was negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure of the Government in not immediately granting loans to the ryots of the famine affected areas like Kurnool, Anantapur and Chittoor Districts etc

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure of the Government in not stopping collection of land revenue in drought-affected areas of the State

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure of the State Government in not directing the village officers to give land revenue receipts as per directions of the Supreme Court

The motion were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

ఖమ్మం జిల్లా, నూగూరు తాలూకాలోని 1 నూగూరు 2 అల్బాక 3 చర్లం ఎస్టేటులను రద్దుచేయవలసిందిగా రాష్ట్ర ట్రైబల్ అడ్వైయిజరీ కమిటీ అనుమతిపొంది ప్రభుత్వమునుండి కేంద్ర ప్రభుత్వమునకు పంపించి గౌ రాష్ట్రపతిగారి అనుమతికొరకు 6 మాసములైనా ఇంతవరకూ ప్రభుత్వము శ్రద్ధతీసుకొని మరల మరల వ్రాసి ఆ అనుమతిని వెంటనే తెప్పించలేక పోయినందుకు

The cut motion was negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For not taking effective steps to provide pattas to house-sites to landless poor who are in occupation of Government lands in Vijayawada taluk particulars in Vijayawada, Poranki, Kankipadu and Valluru firkas

The cut motion was negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure to supply Pass Books to all the land lords in the fasli year 1375

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure to take action against the Headman of Swayanbhuvaram, Anakapalli taluk, Visakhapatnam District for the Gram charges against him

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For the irrigation proposal of assignment of P W D Irrigation source in S No 159 of Karrivanipalem and S No 54 of Rayavaram to local Land Lords by the Revenue officials

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs. 100.

Failure to appoint survey staff for location and rectification of defects in the villages of Prechemudu estate in Visakhapatnam district

To reduce the allotment of Rs 87,4[illegible] 000 for Land Revenue by Rs 100

Failure to give sufficient loans at an early time to Burmah evacuees

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపూర్ తాలూకాలోని కుమ్మరపురు పాలెంలోని కరణ, మునసబులు అదే గ్రామములోని నిరుపేదలు 40 మంది గత 15 ఏండ్లుగా సాగుచేసుకొంటున్న బంజర్లకు పట్టాలు సాగుదారైన పై 40 మందికి ఇప్పించకుండా ఇతరుల పేర్లలో పట్టాలు సృష్టించి అసలైన సాగుదార్లను తొలగించుటకు ప్రయత్నిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి తెమ్మని అట్టి అన్యాయాన్ని తక్షణం అరికట్టించి సాగుదార్లకు పట్టాలు ఇప్పించుటకు ప్రభుత్వము ను కోరుతూ

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా, కుమ్మరపురుగుపాలెంలోని పోతాబత్తుల ధర్మరాజు అనే ఆసామీ 1944 నుండి ఆర్ ఎస్ నెం 474-12 య 1-75 సెంట్లు బంజరు సాగు చేసుకొంటున్న ఈ నాటికికూడా అతని స్వాధీనములో నేవున్న అతనికి ఈనాటికి పట్టా ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెట్టుటను గర్హించుటకుగాన

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురంలో ఆర్ ఎస్ నెం 612 ఆర్ ఎస్ నెం 616-3ఎ ఆర్ ఎస్ నెం 632-1 ఎ నెంబర్లు గల భూములను హరిజనుల నివేశన స్థలములకు ఇప్పించమని ది 24-7-1965 న, పొలపత్తి మునుయ్య, జంగం సత్యానంగం తదితరులు పెట్టుకొన్న దరఖాస్తు విషయమై 8 మాసములు కావస్తున్నా ప్రభుత్వం ఎట్టిచర్యలూ తీసుకోనందుకు విచారించుచు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరి జిల్లాలోని నర్సాపురం తాలూకా, జగన్నాథపురంలో నిరుపేద హరిజనుడైన పసంతాడ కట్టయ్య, అతని కుమారులు చంద్రయ్య తదితరులు ఆర్ ఎస్ నెం 194-1 లోని 0-21 సెంట్లు—ఇరువై ఒక—సెంటు భూమిని గత 25 సంవత్సరములుగా సాగుచేసుకొంటున్నప్పటికీ దానికి పట్టా ఇవ్వకుండా జాగుచేస్తున్న ప్రభుత్వ అక్రమపద్ధతిని గర్హించుటకు, దానిని ఇతరులకు కట్టబెట్టుటకు గ్రామకరణము చేస్తున్న ప్రయత్నమును నిరసించుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపూర్ తాలూకా, ముత్యాలపల్లి గ్రామరైతులు తమ భూములకు డ్రైనేజీ మరియు ఇరిగేషన్ సదుపాయములు ఏర్పాటు చేయుటకొరకై ప్రభుత్వమునకు పెట్టుకొన్న పిటీషన్

దానిపై శాసన సభ్యులు పి శ్యామసుందరరావు, ది 27–12–1965 తేదీన వ్రాసిన ఉత్తరమునకు జవాబుగా గౌ రెవెన్యూ మంత్రిగారు ఆ సమస్యను తాము పరిశీలిస్తున్నటు ది 14–1–1966 న శాసన సభ్యునికి తెలిపి 3 మాసములు కావస్తున్నా ఇంతవరకు ఎట్టిచర్య తీసుకోనందుకు విచారించుచు

**To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100**

బర్మా కాందిశీకులకు ఇండ్ల స్థలములు చూపుటకు, లోన్సు సాంక్షన్ త్వరితము చేయుటకు బంజర్లు సాగుకై కాందిశీకులకు కేటాయించుటకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయించుటకై,

**To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100**

బర్మా కాందిశీకులకు ఇండ్లస్థలములు చూపించాలని, డబ్బురూపంలో అప్పు లివ్వాలని ప్రభుత్వము చెప్పుటయేగాని, లోను అప్లికేషన్సు సంవత్సరములు నెలలుగా అపీలులలోపడి వుండుటయేగాని త్వరితగతిని లోను సాంక్షన్ కాకుండా జరుగుతున్న ఆలస్యమునకు నిరసించుచూ

**To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100**

పశ్చిమ గోదావరి జిల్లా, పెన్నాడ అగ్రహారములోని ఈనాము రైతులను చట్టవిరుద్ధమైన దౌర్జన్య పద్ధతులద్వారా చిరకాలముగా తమ సాగులోనున్న భూములనుండి తొలగించుటకు అచటి అగ్రహారీకులు చేయుచున్న దౌర్జన్యాలను అరికట్టడంలో ప్రభుత్వం చూపుతున్న ఆలస్యమును నిరసించుచు ఈ సాగు రైతులకు రఫ్ పట్టాలు ఇచ్చుటకు ప్రభుత్వం త్వరితము చేయనందుకు

**To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100**

జిల్లాలలో కలెక్టర్లు, యు డి క్లర్క్సు ప్యానల్ తయారుచేయునప్పుడు సదరు తయారుచేసిన ప్యానల్‌లో ఏమైనా అన్యాయము జరిగినచో అప్పీలు చేసుకొనుటకు వీలుగా ఉద్యోగులకు తెలుపుట అవసరము అట్లు చేయక రహస్యముగా వుంచుచూ అప్పీలు చేయుటకు అవకాశములేకుండా చేయుటను నిరసించుటకు

**To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100**

జిల్లాలలో ఆయా శాఖాధికారులు ఉద్యోగుల పరసనల్ ఫైల్సులోని అడ్వర్సు రిమార్క్సును ఆయా ఉద్యోగులకు ఎప్పటికప్పుడు తెలుపక చేయుటద్వారా తమలోపాలను సరిదిద్దుకొనుటకు ఉద్యోగులకు అవకాశము ఇవ్వవలసినప్పటికి అట్లు చేయకున్నందుకు గర్హించుచు

**To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100**

మద్రాసు, మైసూరు రాష్ట్రముల వుద్యోగులతో సమానంగా మన రాష్ట్రంలోని ఉద్యోగులకు కరువుభత్యం పెంచనందుకు ప్రభుత్వమును నిరసించుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

కేంద్ర ఉద్యోగులు కేరళ, మైసూరు, మద్రాసు రాష్ట్రములలోని ఎన్ జి ఓ ల యొక్క రిటైర్‌మెంటు వయస్సు 58 సం అయినట్లుగనే మనరాష్ట్ర ఎన్ జి ఓ ల వయస్సు 58 సంవత్సరములకు పెంచనందుకు ప్రభుత్వమును గర్హించుటకై

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

సామాన్య ప్రజానీకమునకు అప్పు పరపతి సదుపాయములు లేనందున వడ్డీ వ్యాపారములు నూటికి 4 రూపాయల నుండి 10 రూపాయలవరకు నెలకు—నెలకు నూటికి 4 నుండి 10 రు వడ్డీ—వడ్డీ గుంజుతూ ప్రజల మూలుగు పీల్చేలాటి చర్యలను అరికట్టి తగు తీరిక వడ్డీపై పరపతి అప్పు ఇచ్చు సదుపాయము గలిగించుటకు ప్రభుత్వము పూనుకొననందుకు విచారము తెలుపుతూ

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకా రుస్తుంబాదాలోని ఆర్ ఎస్ నెం 504–3 552–2ఎ, 608–3బి, 129, 88, 550 నెంబర్లుగల భూములు అభ్యంతరము లేనివి, పట్టా ఇవ్వవచ్చునని అధికారులద్వారా తెలియుచున్నప్పటికీ వాటికి పట్టాలు ఇవ్వమని 7–2–1964న, ప్రభుత్వానికి పిటీషను ఇచ్చినా ఇంతవరకు పట్టాలు ఇవ్వకుండా కబురుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వ బాధ్యతారహిత పద్ధతికి చింతిస్తూ

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకాలోని కోపేరు, కణితివాడ గ్రామాల హద్దులలోవున్న బుధారాయుడు చెరువు ఆర్ ఎస్ నెం 416–1 లో టి డేనియల్ అనే హరిజను 1956 నుండి బంజరు 3 ఎకరములు సాగుచేసుకొంటూండగా ప్రక్కనున్నవారికి పట్టాలు ఇచ్చినా డేనియల్‌కు మాత్రము ఇవ్వకపోవడం విచారకరం పూర్వంనుండి సాగుదారులుగా వున్నవారికి పట్టాలు ఇవ్వకుండా యివ్వబడవని శాసనసభలో మంత్రిగారు చెప్పినా ఇంతవరకు డేనియేల్‌కు పట్టా ఇవ్వని ప్రభుత్వ చర్యను గర్హించుచూ

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నల్లగొండ జిల్లాలో కాపు విచారణకొరకు సత్వరమే కరువు పనులకు నిధులు కేటాయించక పోవడము గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

భూ సంస్కరణలు అమలు జరిపి భూస్వాముల మిగులు భూమునన్నీ స్వాధీనపరచుకొని వ్యవసాయ కూలీలకు పంచుటకు పూనుకోకపోవడం గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

కౌలుదారి చట్టం ఇంతవరకూ ప్లాను చేయకుండా ఆడుతూ పాడుతూ భూస్వాములకు రక్షగా కల్పిస్తూ కౌలుదారులను భూములనుండి వెళ్లకొట్టుటకు ప్రయత్నించేవారిపై చర్యతీసుకొనక పోవడం గురించి చర్చించుట గూర్చి

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

వ్యవసాయ కూలీల కనీసవేతన చట్టము రాష్ట్రములో అన్ని ప్రాంతములలో యింతవరకు అమలు జరపకపోవడము గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

గ్రామాధికారులకు గ్రామ నౌకరులు సేతసింది, వీరదీలకు ఇచ్చే వేతనాలు ఏనెల వేతనము ఆనెలకు యీయక 3,4 మాసములు కోర్టు చుట్టూ తిప్పడం గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

దిండి ప్రాజెక్టు క్రింద గల గోన్‌బయన్‌పల్లి గ్రామములోగల ప్రభుత్వ భూములు జేయు రైతులు సహకార సేద్యము చేయుటకు నిర్ణయించుకొన్నప్పటికీ వారికి ఇంతవరకూ సహకార వ్యవసాయము ఏర్పాటుచేయక పోవడం గురించి

To reduce the allotment of Rs 87 41,000 for Land Revenue by Rs 100

రైతుల అభివృద్ధికొరకు ఇవ్వబడే వ్యవసాయ రెవెన్యూ అప్పులపై చెల్లించలేని రైతులపై అపరాధపు వడ్డీ విధించుట రద్దు చేయకపోవడం గురించి చర్చించుటకు గాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నల్లగొండ జిల్లా, దేవరకొండ తాలూకాలోగల గ్రామాధికారులు శిస్తు వసూళ్లకు అధిక చట్టం సంబంధించిన శిస్తుకు వేరువేరు రసీదులు ఇవ్వకపోవడం గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పాతకాలపు కరువు చట్టముపై ఆధారపడి కరవు పరిస్థితులు నిర్ణయించటం విడనాడి కరువు పరిస్థితి నిర్ణయముకొరకు కొత్త పద్ధతులు అవలంబించక పోవడం గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నల్లగొండజిల్లా, దేవరకొండ తాలూకాలోగల గన్‌ఫోయిన్‌పల్లి గ్రామరైతులు చేయుచున్న మాగాణి భూములను ఫారెస్టునుండి కేటాయించి రైతులకు పట్టాలు ఇవ్వకపోవటం గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నల్లగొండ జిల్లా, దేవరకొండ తాలూకాలోగల చెట్లులేని అడవి భూములు రైతులకు, వ్యవసాయ కూలీలకు సేద్యమునకు ఇవ్వకపోవడము గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నల్లగొండ జిల్లా, దేవరకొండ తాలూకాలోగల బంజరు భూముల రైతులు పెట్టుకొన్న 4 వేల దరఖాస్తులను పరిశీలించి పట్టాలు ఇవ్వకపోవడము గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నల్లగొండ జిల్లాలో బంజరు దరఖాస్తులు మరియు 50- బి పట్టా దరఖాస్తులు సత్వరమే పరిశీలించి పరిష్కరించుటకు ప్రత్యేక సిబ్బంది ఏర్పరచకపోవడం గురించి చర్చించుటకుగాను

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For not taking steps to cement concrete the Kankipadu-Kasarapalli highway in view of the intensity of traffic on the road and this being in the Vuyyuru sugar factory zone

The cut motion was negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

తాలూకా నర్సాపురం మెదక్ జిల్లాలోని ఈ క్రింద తెలుపబడిన గ్రామాదులలో బంజరాయి భూమి, భూమిలేని బీద ప్రజలకు యివ్వనందుకుగాను, (1) మహమ్మద్‌నగరం (2) హైదాబాదు (3) అగ్గంపేట, (4) అనంత్త్రవ, (5) చందూరు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

తాలూకా నర్సాపురం, మెదక్ జిల్లాలోని సత్యనారాయణ

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

తాలూకా నర్సాపురం, జిల్లా మెదకులో గ్రామాదులలో బ్రహ్మండ్లపల్లి, గొల్లపల్లి, మెదకులో పటేల్ పట్వారీగారు ఈతచెట్లు గ్రామ రైతుల భూముల్లో వున్నట్లుగా సృష్టించి అపహరించడం జరిగింది

ఈ తహశీల్‌దారు, నర్సాపురంగారు, ఉద్యోగంనుండి తొలగించితే డిప్యూటీ కలెక్టర్ మెదక్‌గారు ఉద్యోగం పైన యథాతథంగ వుండేందుకు ఆశలు ఇచ్చినందుకుగాను

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

అదనపు శిస్తు చట్టం రద్దుచేసి గత మూడు నెలల కాలంనుండి వసూళ్లుచేసిన మొత్తం అదనపు శిస్తు రైతాంగానికి వాపసు ఇచ్చుట గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నల్లగొండజిల్లాలోగల దిండి ప్రాజెక్టుక్రింద కాల్వల గురించి తీసుకొన్న భూములకు రైతులకు నష్టపరిహారం 20 సంవత్సరాల తర్వాతకూడా ఇవ్వకపోవడం గురించి చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

పశ్చిమ గోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా తుందుర్రు, మడుగుకు సంబంధించిన భూములు మొదట వర్ష ఋతువులో మొలలోతు నీళ్లలో మునిగిపోయి వుంటాయి రెండవ పంట సమయంలో ఆ భూములను ఊడ్చి నాటులువేసి వరి పండిస్తారు అయితే అవి మెరక లిస్టులో ప్రభుత్వ రికార్డులో ఉన్నందున పెనాల్టీలు విధిస్తున్నారు కాబట్టి చుట్టుపట్లవున్న పల్లపు సాగు భూములన్నిటికంటే పల్లంగావున్న పై మడుగు భూములను పల్లపు భూముల లిస్టులో చేర్చకుండా కాలయాపన చేస్తూ సాగుకు నీరు పెట్టుకొన్నందుకు పెనాల్టీలు విధించే ప్రభుత్వ పాలసీని నిరసించుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

అనేక సంవత్సరములుగా పేదల సాగులోవుంటూ సేద్యం చేసుకొంటున్న సాగుకు లాయకన్యైన బంజర్లకు తప్పకుండా పట్టాలు ఇవ్వబడతాయని మంత్రివర్యులు శాసనసభలో హామీ ఇచ్చినా పశ్చిమ గోదావరిలో ఎక్కడకూడా అట్టి భూములకు పట్టాలు ఇవ్వకుండా వారిని తొలగించుటకు కూడా ప్రయత్నాలు చేస్తున్నా ప్రభుత్వ అన్యాయపద్ధతికి నిరశిస్తూ

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For not alloting requisite number of subsidy wells to ryots

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

To condemn the policy of the Government in not taking severe action against the Tahsildar, Chenoor, District Adilabad and other Taluk offices in Nizamabad District for their gross misbehaviour with the Village Officers by assault

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For not abolishing conditional pattas to landless poor and granting full power pattas

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

To record protest against the failure of the Government to decide the question of remunerations to the Village Officers of Bhadrachalam taluk of Khammam District inspite of repeated representations from all the concerned

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For collecting Land Revenue from the peasents belonging to famine stricken areas in the State without reducing the declared remission from the Kisth to be paid generally

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

(For not complying with the direction of the Supreme Court in collecting the Land Revenue by not giving the receipts as required and making illegal attachment of the properties of the peasants

The cut motion was declared negatived

*Sri P Rajagopala Naidu* —Sir, I demand a division

The House then divided thus

Ayes 22 Noes 87

The Cut motion was negatived

*Sri Pillalamarri Venkateswarlu* — For the reasons already stated from this side, I want the names to be noted

*Mr Deputy Speaker* —Please look at the time Division is already over The names need not be noted now

*Sri Pillalamarri Venkateswarlu* —Excuse me, Sir

*Mr Deputy Speaker* —I think it is not necessary

*Sri P Rajagopala Naidu* —You are using discretion always against us

*Mr Deputy Speaker* —According to Rule 222 of the Andhra Pradesh Legislative Assembly Rules, (*i*) 'On the conclusion of the debate on the motion, the Speaker shall put the question to the vote of the Assembly and shall decide it by voices If the opinion of the Speaker as to the decision of the Assembly is challenged, he shall take the votes of the Assembly by division

(2) The Speaker shall determine the method of taking votes by division

(3) The result of a division shall be announced by the Speaker and shall not be challenged

(4) If in the Speaker's opinion, a division is unnecessarily or frivolously claimed, he may call upon the members who challenged the division to rise in their place, and may, after counting them, declare the result of the division "

*Sri Tenneti Viswanatham* —Let us refer to May's Parliamentary Practice

*Mr Deputy Speaker* —According to sub-rule (5) of Rule 22, 'If in the Speaker's opinion, a division is unnecessarily or frivolously claimed, he may call upon the members who challenged the division to rise in their places, and may, after counting them, declare the result of the division"

*Sri Tenneti Viswanatham* —I conceded it long ago When division is granted, you must note down the names

Sri *K Brahmananda Reddy* — If the Hon Speaker feels that the demand is frivolous, there is no division then

Sri *Tenneti Viswanatham* —He is within his rights

*Sri K Brahmananda Reddy* —That is what he says

*Sri V V Krishnamraju* —It is already late, Sir This is not the proper time to refer to rules and regulations

*Sri Tenneti Viswanatham* —I very respectfully submit that there is a method of taking division Division means calling the names or going nto lobbies It does not mean that we shall simply count the numbers

*Mr Deputy Speaker* —For ten years this was the practice followed

*Sri Tenneti Viswanatham* —If there was that practice, that was wrong

[*Mr Deputy Speaker again announced the result that the Motion was negatived*]

*Sri Tenneti Viswanatham* —We are submitting, tomorrow this will not form a precedent If the names are not called, we do not participate or we do not sit in the House at all

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

To register protest against the attitude of the Revenue Department in making Narayankhed taluk as a dumping ground of inefficient and corrupt officials

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

To bring to notice of the Government the high complaint among the officials of the Survey Officials who are conducting the survey in Telengana in general and Narayankhed taluk in particular

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

The defects in localisation of ayacut under T B P and to urge deletion of black cotton soil from the said ayacut

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

The harassment of ryots by the collection "Drives" launched upon by the revenue authorities in Kurnool District.

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

To postpone the collection of betterment levy under T B Project and K C Canal

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For the failure to provide statutory safeguards to the Village Officers with regard to their services after the abolition of hereditary system

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure to grant revenue remissions in the drought-affected areas in Rayalaseema districts

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

Failure to postpone the loan collections from the ryots in the drought-affected areas in Rayalaseema district

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

The participation of Government officials (District Collector, Kurnool) in the political party meetings of the Congress

The Cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

1 బంజరు భూములకు పట్టాలు ఇవ్వడంలో జరుగు జాప్యం గురించి చర్చించుటకు
2 జి ఓ నెం 2795–65 ది 14–9–1965 లో శివాయిజమా సాగుదార్లను తొలగించి పైవికులకు ఇవ్వాలనే చేసిన జి ఓ ను గురించి చర్చించుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

బంజరు భూములకు పట్టాలివ్వటంలో, విజయవాడ తాలూకా, కోడూరు, కొలూరు, కుంటముక్కల, చెవుటూరు, నోలుకోడు, పాతనాగులూరు, క్రొత్త నాగులూరు, చీమలపాడు, పుట్రూరు గ్రామాలలో జరుగు జాప్యంను గురించి చర్చించుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

అగ్ని బాధితులకు సహాయం చేయుటకు లోగడలాగ రూ 50 లు కాక 20 రూ లు ఇవ్వటంను గురించి

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

యువూరు తాలూకాలో కొండూరు, రేపూడి, ముప్పాళ్ళ, మాధవరం, రెడ్డిగూడెం, గ్రామాలు లోని బంజరు భూములకు పట్టాలివ్వటంలో జరుగు జాప్యం గురించి

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నందిగామ తాలూకా జయంతి గ్రామంలో జమీందారు రైతుల నుండి నీటి తీరువా వసూలు చేసుకునే హక్కును ఇచ్చి రైతులకు నిరసన తెప్పుతూ వచ్చింపటము గురించి

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

రైతులు శిస్తు చెల్లించుటకు పాస్ బుక్‌లను ఇంట్రడ్యూస్ చేయుట జాప్యం చేయుటను గురించి

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

రైతులకు ఇచ్చిన శిస్తు రివిజను విషయం స్పష్టంగా తెలుపకుండా గ్రామాలలో అందరి దగ్గర శిస్తు వసూళ్లకు పూనుకొనుటను గురించి చెవుటూరు (విజయవాడ తాలూకా) గ్రామ మునసబుపై రైతాంగం పెట్టిన పిటీషనులు విచారించి తగిన చర్యలు తీసుకోవటంలో జరుగు జాప్యము గురించి

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

లంక భూములను పేద హరిజనులకు, వెనుకబడిన కులాలకు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు ఇవ్వక మూడవ వంతు ఫీల్డు లేబరు కంట్రాక్టు సొసైటీల నుండి తీసుకుని పాటలను పెట్టుటను గురించి

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For not appointing rectification parties to rectify the settlement accounts in the previously unsurveyed villages in the Estate of Chemudu etc, in Visakhapatnam District, despite repeated representations

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For hesitating to take action against the headman of Swayambhuvaram, Anakapalli, Visakhapatnam District even though serious charges of misappropriation, missing Government properties, furnishing false cases against the public etc, have been proved to be correct

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For not giving remission to dry lands in Visakhapatnam district which are affected by drought

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For collecting since 1372 falsi, land revenue for about 10,000 acres under the right and left canals under Nagavalli Project, Srikakulam District at the rate prescribed for double-crop wet lands while supplying water only to the first crop rate instead of the single-crop wet rate and thereby causing a serious loss

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For not introducing Tenancy Bill in the Legislative Assembly and for not giving adequate protection to tenants in the State

The cut motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, అనంతపురం గ్రామంలోని సుమారు 400 ఎకరముల గ్రామ సముదాయం భూమిని పెద్ద భూస్వాములకు పట్టాకు ఇవ్వమని ఉత్తర్వు ఇచ్చిన ప్రభుత్వ విధానమును విమర్శించుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

To express disagreement for the failure of the Government to rectify the defects occurred during the survey and settlement operations

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

For the failure of the Government to bring comprehensive piece of legislation pertaining to the land reforms in the State so as to enable the tiller of the land to get the benefit of it

The motions were negatived

*Mr Deputy Speaker* —The question is

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నైజాం నవాబు భూదానం పేరుతో 13 వందల ఎకరాల భూమిని దానం చేయగ ఆ భూమిని ప్రభుత్వం పంపకం గావించే బదులు దానిపై ప్రభుత్వం కబ్జా పెట్టుకున్నందుకు విమర్శించుటకు గాను—

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నైజాం నవాబు, అతని కుటుంబ సభ్యుల పేరుతో హైదరాబాదు పట్టణానికి నాలుగు వైపుల వున్న 30 వేల ఎకరాలనైనా ప్రభుత్వం స్వాధీనపరచుకొని భూమిలేని రైతాంగానికి పంపకము గావించనందుకు విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

నైజాం నవాబుకు గల రెండెడ్ ప్రాపర్టీపై ప్రభుత్వం టెక్స్, నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ టాక్స్ విధించుటలో ప్రభుత్వం విఫలమైనందుకు చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

తెలంగాణాలోని మూడవ భాగములో జాగీరు సంస్థాం క్రింద వుండెను జాగీరు, పాయెగా ప్రాంతాలందు నేటివరకు సెటిల్‌మెంట్‌గాని గ్రామాలు గలవు ఆ గ్రామాల సెటిల్‌మెంట్ గావించుటకు ప్రభుత్వం తగు చర్య తీసుకోనందుకు విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

భువనగిరి తాలూకాలోని దూది వెంకటాపురం గ్రామాధికారియగు గూడగోపాల్‌రెడ్డి ఆ గ్రామములో గల ప్రభుత్వ భవనాన్ని స్వాధీనపరచుకొని 5 సంవత్సరాలు గడచినా ప్రభుత్వం గూడ గోపాల్‌రెడ్డిని గ్రామాధికారి ముద్దుపదవులనుండి తొలగించనందుకు విచారాన్ని తెలియ చేయుటకు

To reduce the allotment of Rs 87,41,000 for Land Revenue by Rs 100

